Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

సంపుటి : 01 సంచిక : 84 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ మంగళవారం 25-3-2025 పేజీలు : 12 వెల : 2/-

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 9398191920.

## తెలంగాణ బీజేపీ
# కొత్త దళపతి ఎవరు?

తెలంగాణకు కాబోయే అధ్యక్షుడు ఎవరు? కొంతకాలంగా సమాధానం దొరకని ప్రశ్న ఇది. ఈ ప్రశ్నకు త్వరలోనే సమాధానం ఇస్తామంటోంది కేంద్ర నాయకత్వం. ఇంతకీ కమలం పార్టీకి రాబోయే దళపతి ఎవరు? రేసులో ఉన్న ఫైనల్ అభ్యర్థులు ఎవరు? ఈ ఆసక్తికర వివరాలను తెలుసుకోండి..

%వశ్రీుఅస్త్రుఉ దీభ్రీ%: తెలంగాణ బీజేపీ కొత్త దళపతి ఎవరు? అధిష్టానం దగ్గర ఫైనల్ లిస్ట్.. రేసులో ఉన్నది వీరే..!

%ఇదిగో అదిగో అంటూ కొన్ని నెలలుగా ఊరిస్తున్నారే తప్ప.. ఇంతవరకు కమలం పార్టీకి కొత్త అధ్యక్షుడు వచ్చింది లేదు. అయితే త్వరలోనే కొత్త బాస్ వస్తారంటూ పార్టీ సంకేతాలు ఇస్తోంది. అనేక లిస్టులు, సమీకరణాల పరిశీలన తర్వాత ఫైనల్ లిస్ట్ అధిష్టానం దగ్గరకు చేరింది. ఆ లిస్ట్‌లో ఉన్న వారిలో ఒకరు ఈ నెల చివరిలోగా అధ్యక్షుడిగా రాబోతున్నారు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో అధికారం చేపట్టడమే ఆ పార్టీ లక్ష్యం. దీని కోసం గ్రామ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేసుకుంటోంది. ఇప్పటికే సంస్థాగతంగా పార్టీ పదవులను భర్తీ చేస్తోంది. రాష్ట్రాన్ని బీజేపీ 38 జిల్లాలుగా విభజించుకున్న బీజేపీ.. 36 జిల్లాలకు కొత్త అధ్యక్షులను ఎన్నుకుంది. జిల్లా అధ్యక్షుల ఎంపిక దాదాపు పూర్తవడంతో స్టేట్ ప్రెసిడెంట్‌గా ఎవరిని నిలబెట్టేందుకు ఢిల్లీ పెద్దలు కసరత్తు చేస్తున్నారు.



### రేసులో ఎంపీలు ఈటల రాజేందర్, డీకే అరుణ.. పరిశీలనలో రాంచందర్‌రావు పేరు
### ఉగాది నాటికి రానున్న కొత్త అధ్యక్షుడు

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి రేసులో ఎంపీలు ఈటల రాజేందర్, డీకే అరుణతో పాటు మాజీ ఎమ్మెల్సీ రాంచందర్‌రావు పేరు షార్ట్ లిస్ట్ అయినట్టు తెలుస్తోంది. గతంలో అధ్యక్షుడిగా పనిచేసిన బండి సంజయ్ పేరు కూడా గట్టిగానే వినిపిస్తోంది. తాను అధ్యక్ష రేసులో లేనని గతంలో బండి సంజయ్ స్వయంగా చెప్పారు. కానీ అధిష్టానం పరిశీలనలో ఆయన పేరు కూడా ఉన్నట్టు పార్టీ వర్గాలు చర్చించుకుంటున్నాయి. వీళ్లలో ఎవరిని నియమిస్తే కమల వికాసం సాధ్యమవుతుందని.. హైకమాండ్ తీవ్ర సమాలోచనలు చేస్తోంది. రాష్ట్ర అధ్యక్షుడు ఎంపిక నేపథ్యంలో అభిప్రాయాల సేకరణ అధిష్టానం చేస్తోంది. రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నికల పరిశీలకురాలుగా ఉన్న శోభా కరంద్లాజే ఇప్పటికే రాష్ట్ర నేతల నుంచి అభిప్రాయాన్ని తీసుకున్నారు. పార్టీ నేతల అభిప్రాయాలు, సమీకరణాలను బేరీజు వేసుకుని కమలం పార్టీకి కొత్త బాస్‌ను నియమించనున్నారు ఢిల్లీ పెద్దలు. మరోవైపు మరికొంత మంది ఆశావహులు తమ వంతు ప్రయత్నాలు చేస్తున్నారు. కొత్తగా ఎన్నికైన బీజేపీ ప్రజాప్రతినిధులు మర్యాదపూర్వకంగా అమిత్ షా, నడ్డాను కలిసిన వారిలో ఎంపీలతో పాటు పలువురు ఎమ్మెల్సీలు కూడా ఉన్నారు. వాళ్లలో కొంత మంది అధిష్టానం దృష్టిని ఆకర్షించే పనిలో ఉన్నారు. సంఘ్ పరివార్ మద్దతుతో మరికొంతమంది నేతలు తమ పేర్లను పరిశీలించాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నారు. తెలుగు కొత్త సంవత్సర నాటికి.. అంటే ఉగాది నాటికి కొత్త అధ్యక్షుడి రాక ఉంటుందని.. నూతనోత్సాహంతో కమలం తెలంగాణలో వికసిస్తుందని కేడర్ కోటి ఆశలతో ఎదురుచూస్తోంది. అయితే ఆశావహులు మాత్రం చివరి నిమిషంలో సైతం జోరుగా ప్రయత్నాలు చేస్తున్నారు. మరి ఎవరిని అదృష్టం వరిస్తుందో చూడాలి మరి. తెలంగాణ బీజేపీ కొత్త తెలంగాణకు కాబోయే అధ్యక్షుడు ఎవరు? కొంతకాలంగా సమాధానం దొరకని ప్రశ్న ఇది. ఈ ప్రశ్నకు త్వరలోనే సమాధానం ఇస్తామంటోంది తెలంగాణ భారతీయ జనతా పార్టీకి కొత్త అధ్యక్షుడి ఎంపికపై అధిష్టానం కసరత్తు చేస్తోంది. అయితే ఎలాంటివారిని అధ్యక్షుడిగా ఎంపిక చేయాలన్న విషయంపై జాతీయ నాయకత్వానికి కీలక సూచనలు చేశారు బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్. అధ్యక్షుడి ఎంపిక బాధ్యతను రాష్ట్ర కమిటీకి అప్పగించవద్దని గోషా మహల్ ఎమ్మెల్యే అన్నారు. అలా చేస్తే అధ్యక్షుడు రబ్బర్ స్టాంప్‌గానే ఉంటారన్నారు. అందుకే కేంద్ర కమిటీనే ప్రెసిడెంట్‌ను ఎంపికచేయాలని రాజాసింగ్ కోరారు. కొత్త అధ్యక్షుడు సీక్రెట్ మీటింగ్లు పెట్టొద్దన్నారు. ధర్మం కోసం పనిచేసేవారికి ప్రాధాన్యతనివ్వాలన్నారు. బీజేపీ అధ్యక్ష పదవిపై కేంద్రమంత్రి బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. తాను అధ్యక్ష పదవి రేసులో లేనన్నారు. ప్రెసిడెంట్ పదవి వస్తుందని తాను సోషల్ మీడియాలో ప్రచారం చేసుకోనన్నారు. పార్టీ అధ్యక్షుడి ఎంపిక విషయంలో కేంద్రం ఎలా వ్యవహరిస్తుందో.. కార్యకర్తలు ఎలా ఉండాలో బండి సంజయ్ చెప్పారు. ఇదిలావుంటే, అధ్యక్షుడి ఎంపిక విషయంలో అధిష్టానం నిర్ణయమే ఫైనల్ అని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. గ్రూపులకు తావు లేకుండా అందరినీ కలుపుకుని పోయే నేత కోసం అధిష్టానం వడపోస్తుందని సమాచారం. ప్రస్తుతం బీజేపీ అధ్యక్ష పదవి రేసులో ఈటల రాజేందర్, డీకే అరుణ, రాంచందర్ రావు పేర్లు బలంగా వినిపిస్తున్నాయి. తాను రేసులో లేనని బండి సంజయ్ ప్రకటించడంతో మల్కాజిగిరి నేతల్లో ఒకరికి లైన్ క్లియర్ అయినట్టేనన్న ప్రచారం జరుగుతోంది. అయితే హైకమాండ్ లెక్కలు వేరే ఉంటాయంటున్నారు బీజేపీ నేతలు. రేసులో లేని నేతలకు సైతం పదవి దక్కే అవకాశం ఉందంటున్నారు.

## బెట్టింగ్ యాప్‌ల ఓనర్లకు ఉచ్చు




హైదరాబాద్/: బెట్టింగ్ యాప్స్ కేసులో ట్విస్ట్ చోటు చేసుకుంది. ఈ కేసు విచారణలో పోలీసులు రూటు మార్చినట్లు సమాచారం అందుతోంది. తాజాగా బెట్టింగ్ యాప్ నిర్వాహకులు, బెట్టింగ్ యాప్ కంపెనీలపై దృష్టి సారించినట్లు తెలుస్తోంది. వారిని ప్రధాన నిందితులుగా చేర్చేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా యజమానులను టార్గెట్ చేసి చర్యలు చేపట్టిన పోలీసులు మొత్తం 19 మంది యాప్ ఓనర్ల పైన కేసులు నమోదు చేశారు. జంగిల్ రమ్మీ డాట్ కాం, ఎ 23, యోలో 247 ఫెయిర్ ప్లే, జీత్ విన్, వి బుక్, తాజ్ 77, ధని బుక్ 365, వి వి బుక్, మామ 247, ఎస్ 365 జై 365, తెలుగు 365, జెట్ ఎక్స్, పరి మ్యాచ్, తాజ్ 777 బుక్, ఆంధ్ర 365 యజమానుల పైన కేసులను నమోదు అయ్యాయి. ఇక ఇల్లీగల్ బెట్టింగుకు నిర్వాహకులే బాధ్యులని ప్రాథమిక ఆధారాలను పోలీసులు సేకరించారు. ఈ కేసులో వారిని కూడా నిందితులుగా చేర్చి మియాపూర్ కో ర్టు లో మెమో దాఖలు చేశారు. ఈ కేసులో యాప్‌ల యజమానుల ను కూడా విచారించాలని పోలీసులు భావిస్తున్నారు. బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ చేసిన వాళ్ళ స్టేట్మెంట్ రికార్డు చేస్తున్న పోలీసులుఈ బెట్టింగ్ యాప్ ప్రమోషన్స్ చేసిన వారిని చార్జిషీట్లో సాక్షులుగా చే ర్చే అవకాశం ఉందని తెలుస్తోంది. ఏదేమైనా ఈ బెట్టింగ్ యాప్స్ కేసులో ఇప్పుడు యాప్‌ల యజమానుల మెడకు గట్టిగానే ఉచ్చు బిగుస్తోంది. ఇకపై బెట్టిగ్ యాప్ కంపెనీలపైనే చర్యలుంటాయట. లింక్ డౌన్‌లోడ్ చేసుకోండి, ఆడండి.. లక్షలు గెలుచుకోం డి అం టూ బెట్టింగ్ యాప్‌లు ప్రమోట్ చేసిన, విప రీతంగా ప్రచా రం క ల్పించి సెలబ్రిటీలు మాత్రం ఈ కేసుల్లో కేవలం సాక్షులేనట. బె ట్టింగ్ యాప్ కేసులో వాటిని ప్రమోట్ చేసిన ప్రముఖులం తా ఇక పై సాక్షులుగా మారబోతున్నారట. అలా సాక్షులుగా మారితే అలా వచ్చి, ఇలా సాక్ష్యం చెప్పి వెళ్లిపోతారంతే. ఇక సీన్ అంతా బెట్టింగ్ యాప్ కంపెనీలపై నడుస్తుంది. చర్యలన్నీ వారిపైనే ఉండబోతున్నాయట. ఇప్పటికే, ఈ బెట్టింగ్ యాప్స్‌ని ప్రమోషన్ చేసినటువంటి కేసులో మొత్తం 11 మంది పైన మొదట కేసులు నమోదు చేసిన పంజాగుట్ట పోలీసులు వారికి నోటీసులు ఇచ్చి వారిని విచారిస్తున్నారు. బెట్టింగ్ యాప్స్ కేసులో పోలీసుల విచారణ ఆ తర్వాత మియాపూర్ పోలీస్

మిగతా 2లో

## రాహుల్ గాంధీ ద్వంద్వ పౌరసత్వంపై నిర్ణయానికి కేంద్రానికి 4 వారాల గడువు



కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ద్వంద్వ పౌరసత్వం పై నిర్ణయం తీసుకోడానికి అలహాబాద్ హైకోర్టు లక్నో బెంచ్ కేంద్ర హెూం మంత్రిత్వశాఖకు నాలుగు వారాలు అంటే ఏప్రిల్ 21 వరకూ గడువు ఇచ్చింది. రాహుల్ గాంధీ ప్రస్తుతం కాంగ్రెస్ ఎంపీ, లోక్ సభలో ప్రతిపక్ష నాయకుడు. 2004 నుంచి రాహుల్ గాంధీ ఎంపీగా ఉన్నారు. ఆయన పౌరసత్వం పై చాలా ఏళ్లుగా ప్రశ్న తలెత్తుతూనే ఉంది. ప్రస్తుతకేసు కర్ణాటకకు చెందిన శిశిర్ అనే ప్రైవేటు వ్యక్తి

మిగతా 2లో

## పార్లమెంటు సభ్యుల జీతభత్యాల పెంపు



పార్లమెంటు సభ్యుల(ఎంపీల) జీతభత్యాలను కేంద్రం పెంచింది. 2023 ఏప్రిల్ 1 ద్రవ్యోల్బణ సూచీ ఆధారంగా ఎంపీల జీతాన్ని 24 శాతం పెంచుతూ పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సోమవారం ప్రకటన జారీ చేసింది. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఈ మేరకు ప్రకటనను విడుదలచేసింది. దీంతో ఒక్కో ఎంపీ వేతనం నెలకు రూ. లక్ష నుంచి రూ. 1.24 లక్షలకు పెరుగనున్నది. ఇక రోజువారీ భత్యాన్ని రూ. 2000 నుంచి రూ. 2500కు పెంచినట్లు నోటిఫికేషన్ పేర్కొంది. కాగా ఎంపీలకు ప్రస్తుతం నెలకు ఇస్తున్న రూ.25వేల పింఛనును రూ.31వేలకు పెంచుతున్నట్లు కూడా వెల్లడించింది. 1961 ఆదాయపు పన్ను చట్టంలో పేర్కొన్న వ్యయ ద్రవ్యోల్బణ సూచిక ఆధారంగా పార్లమెంటు సభ్యుల జీతభత్యాలు, పింఛను చట్టం కింద మంజూరు చేయబడిన అధికారాలను ఉపయోగించి ఈ జీతభత్యాల పెంపు ప్రకటన చేశారు.

## మహేశ్వరరెడ్డి వర్సెస్ పొన్నం



మీ మేనిఫెస్టో లో మూసి ప్రక్షాళన ఉంది, దానికి నిధులు ఎందుకు కేటాయించలేదు? అంటూ బిజెఎల్‌పి నేత మహేశ్వరరెడ్డి మంత్రి పొన్నం ప్రభాకర్ కౌంటర్ ఇచ్చారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా సోమవారం బడ్జెట్ పద్దులపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ మూసికి సంబంధించి నిధులు ఇస్తారా లేదా హైదరాబాద్

మిగతా 2లో



### దేశంలో ర్యాగింగ్ మరణాల సంఖ్య 2020-2024లో 51

### అసెంబ్లీ సమావేశాలు ఇష్టారీతిన నిర్వహిస్తున్నారు:జగదీష్‌రెడ్డి





2లో

### జస్టిస్ వర్మ మాకొద్దు

### వారికి గుడ్ న్యూస్ చెప్పిన టీటీడీ.. పాలకమండలి భేటీలో కీలక నిర్ణయాలు



# రాహుల్ గాంధీ ద్వంద్వ పౌరసత్వంపై నిర్ణయానికి కేంద్రానికి 4 వారాల గడువు

దాఖలు చేసిన పిటిషన్ ఆధారంగా ఉంది. ఈ విషయంలో సీబీఐతో విచారణ జరిపించాలని ఆయన కోరారు.రాహుల్ గాంధీ పౌరసత్వ స్థితిపై తనకు కొత్త సమాచారం ఉందని పిటిషనర్ కోర్టుకు తెలిపారు. రాహుల్ గాంధీ పేరు తమ పౌరసత్వ రికార్డులలో ఉందని బ్రిటీష్ ప్రభుత్వం నుంచి తమకు ప్రత్యక్ష సమాచారం ఉందని, తన వాదనకు మద్దతుగా తనవద్ద రహస్య ఈ- మెయిల్స్ కూడా ఉన్నాయని శశిర్ కోర్టుకు తెలిపారు.

ప్రస్తుతం ఉన్న భారతీయ చట్టాల ప్రకారం ద్వంద్వ పౌరసత్వానికి అవకాశం లేదని, ఏ పౌరు డైనా మరో దేశం పౌరసత్వం తీసుకుంటే, మనదేశం పౌరసత్వం కోల్పోతారని, అందుకు సంబంధించిన అన్నిడాక్యుమెంట్లు తాను కోర్టుకు సమర్పించినట్లు పిటిషనర్ తెలిపారు. ఈ కేసు గత ఏడాది నవంబర్ లో జస్టిస్ రాజన్ రాయ్, జస్టిస్ ఓం ప్రకాశ్ శుక్లా తో కూడిన ధర్మాసనం ముందుకు విచారణకు వచ్చినప్పుడు హెూం మంత్రిత్వశాఖ తరుపున డిప్యూటీ సొలిసిటర్ జనరల్ ఎస్ బి పాండే హాజరయ్యారు. ఈ పిటిషన్ పై తీసుకున్న చర్యలపై వివరణ దాఖలు చేయాలని కోర్టు కోరింది. ఇప్పటివరకూ వివరణ దాఖలు కాలేదు. హెూం మంత్రిత్వశాఖ స్పందనకు మూడు వారాల గడువు ఇచ్చారు. గత నెల ఢిల్లీహైకోర్టులో ఇదే విధమైన కేసువిచారణకు వచ్చింది. 2019లో బీజేపీ మాజీ ఎంపీ సుబ్రమణ్యస్వామి ఈ కేసుదాఖలు చేశారు. కేంద్ర ప్రభుత్వం తగిన ఆదేశాలు జారీ చేయాలని కోర్టు ఆదేశించింది. రాహుల్ గాంధీ భారతీయుడు కాదని వచ్చిన ఏచర్చనైనా కాంగ్రెస్ తోసిపుచ్చుతూ వచ్చింది.రాహుల్ గాంధీ భారతీయుడే, ఇక్కడే పుట్టి పెరిగాడు అని ఆయన సోదరి ప్రియాంకగాంధీ వద్రా ప్రకటించారు. కాగా, రాహుల్ గాంధీ తన పేరు ప్రతిష్టతను దెబ్బతీసేందుకు ఈ ఆరోపణలు చేస్తున్నారని వ్యాఖ్యానించారు.

# మహేశ్వరరెడ్డి వర్సెస్ పొన్నం

నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న కిషన్ రెడ్డి చెప్పాలన్నారు. మీరు మేనిఫెస్టోలో పెట్టిన మూసికి నిధులు ఇస్తారా లేదా..?, మూసి అభివృద్ధి తెలంగాణలో అంతర్భాగం కాదా? అని ప్రశ్నించారు. అనేక రాష్ట్రాల్లో కాలువల అభివృద్ధికి నిధులు ఇస్తున్నారని, గాంధీని వ్యతిరేకించే మీరు గాంధీ స్మృతివనంకి నిధులు ఇస్తారా లేదా%‌%? తెలంగాణ ప్రజలకు చెప్పాలన్నారు.హైదరాబాద్‌కి సంబంధించినఅంశాల్లో మీరు మేనిఫెస్టో లో పెట్టారని వెల్లడించారు. గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను ముందుకు తీసుకుపోతున్నమని తెలిపారు. మూసి నిర్వాసితులను బలవంతంగా ఎక్కడ తొలగించడం లేదు, వారికి పునరావాసం కల్పిస్తూ అన్ని రకాల సహకారం ఇస్తున్నామని వెల్లడించారు. హైదారాబాద్ అభివృద్ధికి కేంద్రం సహకరిస్తామని మేనిఫెస్టోలో చెప్పారు మరి నిధులు ఎందుకు కేటాయించడం లేదు? అని ప్రశ్నించారు. ఏం లేకుండానే ప్రభుత్వం మీద బట్ట కాల్చి మీద వేస్తున్నారని చెప్పుకొచ్చారు. మూసి పునరాభివృద్ధికి మీరు నిధులు కేటాయిస్తారా లేదా ..? మీరు మేనిఫెస్టో లో పెట్టిన విధంగా నిధులు ఎందుకు కేటాయించడం లేదని సూటిగా ప్రశ్నించారు. సిఎం ఈసా మూసి ఎక్కడైతే ప్రారంభమైందో అక్కడ బాపు ఘాట్ దగ్గర గాంధీ స్మృతి వనం కట్టి దేశంలోనే బాపు ఘాట్ అభివృద్ధి చేసుకోవాలని సిఎం ఆలోచన అని అన్నారు. అలా చేయడం వల్ల అక్కడ అభివృద్ధి చేసుకోవచ్చని తెలిపారు. ఒక నగరంలో రెండు ప్రాంతాలను కలుపుతూ నదులు పోయే ప్రాంతాల్లో అభివృద్ధి చెందుతుందని వెల్లడించారు. అంతర్జాతీయ స్థాయిలో బ్రాండ్ ఇమేజ్ పెరుగుతుందన్నారు. ఏదో దుర్బుద్ధి ఉందని ప్రభుత్వంను బదనం చేయడం తగదని బిజెఎల్పీ మహేశ్వరరెడ్డిపై మంత్రి పొన్నం మండిపడ్డారు.

# దేశంలో ర్యాగింగ్ మరణాల సంఖ్య 2020-2024లో 51

దేశవ్యాప్తంగా 2020-2024లో 51 ర్యాగింగ్ మరణాలు సంభవించాయని, ఇదే కాలంలో జరిగిన కోచింగ్ హబ్ కోటా ఆత్మహత్యలకు సమానమని ఓ నూతన నివేదిక వెల్లడించింది. సొసైటీ ఎగనెస్ట్ వాయలెన్స్ ఇన్ ఎడ్యుకేషన్(సేవ్) తన 'స్టేట్ ఆఫ్ ర్యాగింగ్ ఇన్ ఇండియా 2020-2024' నివేదికలో ఈ విషయాన్ని పేర్కొంది. ఫిర్యాదుల ప్రకారం మెడికల్ కాలేజ్‌లే 'హాట్‌స్పాట్స్' అని ఆ నివేదిక పేర్కొంది. వాస్తవానికి మొత్తం విద్యార్థుల్లో మెడికల్ విద్యార్థుల సంఖ్య 1.1శాతమే అయినప్పటికీ మెడికల్ కాలేజ్‌ల నుంచే 38.6 శాతం ఫిర్యాదులు అందాయి. 2020-2024లో సీరియస్ ఫిర్యాదులు 35.4 శాతం కాగా, 45.1 శాతం ర్యాగింగ్ మరణాలవి ఉన్నాయి. ఈ కాలంలో ర్యాగింగ్ కారణంగా 51 మంది చనిపోయారని,ఇది కోటాలో రిపోర్టయిన 57 విద్యార్థుల ఆత్మహత్యలకు దరిదాపని నివేదిక పేర్కొంది. మూడేళ్లలో అందిన ర్యాగింగ్ ఫిర్యాదులు 3156. ర్యాగింగ్‌కు గురైన వారిలో కొద్ది మందే ఫిర్యాదు చేయడానికి ధైర్యం చేసి ముందుకొచ్చారన్నది మరో వాస్తవం. చాలా మంది నిజానికి ఎలాంటి ఫిర్యాదులు చేయకుండానే గుంబనంగా కుమిలిపోతున్నారన్నది మరో వాస్తవం. ర్యాగింగ్‌ను ఆపాలంటే ప్రతి కాలేజ్‌లో నిబద్ధత కలిగిన సెక్యూరిటీ గార్డ్‌లతో యాంటీ ర్యాగింగ్ స్వాడ్‌లను ఏర్పాటు చేయాలి. హాస్టళ్లలో సిసిటివి నిఘా పెట్టి భద్రతా సిబ్బంది, యాంటీ ర్యాగింగ్ కమిటీలు, తల్లిదండ్రులు మానిటర్ చేసేలా చూడాలి. అంతేకాక ఫ్రెషర్స్‌కు సపరేట్ హాస్టల్స్ సదుపాయాన్ని కల్పించాలి, ఒకవేళ ర్యాగింగ్ జరిగితే 24 గంటల్లో దానికి సంబంధించిన పోలీస్ ఫిర్యాదు దాఖలు కావాలి అని నివేదిక పేర్కొంది

# అసెంబ్లీ సమావేశాలు ఇష్టారీతిన నిర్వహిస్తున్నారు:జగదీష్‌రెడ్డి

శాసనసభ సమావేశాలను ఇష్టారీతిన నిర్వహిస్తున్నారని బిఆర్ఎస్ ఎంఎల్ఎ జగదీష్‌రెడ్డి ఆరోపించారు. పద్ధతి ప్రకారం అసెంబ్లీ నడవటం లేదని అన్నారు. ఈనెల 27 వరకు బడ్జెట్ సమావేశాలకు హాజరుకాకుండా స్పీకర్ ఆయనపై వేటు పడిన సంగతి తెలిసిందే. అయినా సోమవారం జగదీష్ రెడ్డి అసెంబ్లీకి వచ్చారు. అయితే సభ లోపలికి వెళ్లకుండా చీఫ్ మార్షల్ అడ్డుకోగా, తన సస్పెన్షన్‌పై ఇంతవరకు ఎలాంటి బులెటిన్ ఇవ్వలేదని, అలాంటప్పుడు సస్పెండ్ చేశారనడానికి ఆధారాలు ఏమున్నాయని జగదీష్‌రెడ్డి ప్రశ్నించారు. అనంతరం ఆయన మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. ఇప్పటివరకు తన సస్పెండ్‌పై బులెటిన్ ఇవ్వలేదని,బులెటిన్ ఇస్తే తాను రాను అని.. లేదంటే సభాపతిని కలుస్తానని పేర్కొన్నారు. తనను అసెంబ్లీకి రావొద్దు అనడానికి ఎలాంటి పరిమితి ఉంది అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తనను ఏ కారణంతో సస్పెండ్ చేశారో ఇప్పటివరకు ఎలాంటి బులెటిన్ విడుదల చేయలేదని చెప్పారు. సస్పెండ్ చేశారో లేదో కనీసం ఆధారాలు లేవు అని చెప్పారు. తాను కోర్టుకు వెళ్తానన్న భయంతో బులెటిన్ ఇవ్వట్లేదు అని పేర్కొన్నారు. ఎలాంటి రాజ్యాంగ విలువలు, నిబంధనలు పాటించకుండా సమావేశాలను నిర్వహిస్తున్నారని ఆరోపించారు. మంత్రులు జవాబివ్వలేక ప్రశ్నోత్తరాలు రద్దు చేస్తున్నారని దుయ్యబట్టారు. నల్లగొండ జిల్లా మంత్రులు దావత్‌లకు కూడా ప్రభుత్వ హెలికాప్టర్లలో వెళ్తున్నారని విమర్శించారు. ఒక గంట ప్రయాణానికి కూడా హెలికాప్టర్‌లో వెళ్తున్నారని అన్నారు. ప్రజల సమస్యలపై శాసనసభలో లేవనెత్తిన ప్రశ్నలకు జవాబు లేదని ఆరోపించారు. పవర్ ప్లాంట్‌లో రాత్రి 10.15 గంటలకు ప్రమాదం జరిగితే.. తానే ముందు చేరుకున్నానని చెప్పారు. తాము చనిపోయిన కుటుంబాలకు ఆర్థిక సాయం చేయడంతోపాటు వారికి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కూడా కల్పించామని పేర్కొన్నారు. ఈ ప్రభుత్వ దుర్మార్గపు చర్యల వలన చనిపోయిన వారి కుటుంబాలు ఎంతో ఇబ్బందులు పడుతున్నాయని జగదీష్‌రెడ్డి మండిపడ్డారు. జగదీష్‌రెడ్డితో కలిసి స్పీకర్‌తో బిఆర్ఎస్ ఎంఎల్ఎల భేటీ తన సస్పెన్షన్‌కు సంబంధించి అధికారిక బులెటిన్ ఇవ్వాలని స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌కు ఎంఎల్ఎ జగదీష్‌రెడ్డి వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు బిఆర్ఎస్ ఎంఎల్ఎలు కెటిఆర్, హరీష్‌రావు, ఇతర సభ్యులుతో కలిసి సోమవారం ఆయన స్పీకర్‌ను కలిశారు. ఇంకా అధికారిక బులెటిన్‌ను విడుదల చేయకపోవడంపై జగదీష్ అసంతృప్తి వ్యక్తం చేశారు. తనను అన్యాయంగా ఏక పక్షంగా సభ నుంచి సస్పెండ్ చేశారని వినతిపత్రంలో పేర్కొన్నారు. వారం రోజులుగా బులెటిన్ గురించి అడుగుతున్నా సరైన స్పందన రావడం లేదని స్పీకర్ దృష్టికి తీసుకెళ్లారు. తన సస్పెన్షన్‌పై బులెటిన్ విడుదల చేయడంతో పాటు అసెంబ్లీ వెబ్‌సైట్‌లో పెట్టాలని జగదీష్‌రెడ్డి వినతి పత్రంలో కోరారు.

# వారికి గుడ్ న్యూస్ చెప్పిన టీటీడీ.. పాలకమండలి భేటీలో కీలక నిర్ణయాలు

ంఈ ఆర్థిక సంవత్సరానికి 5 వేల 58 కోట్ల రూపాయల వార్షిక బడ్జెట్‌కు ఆమోదం తెలిపింది..టీటీడీ పాలకమండలి. ఇటీవల తిరుమల పర్యటనలో సీఎం చంద్రబాబు సూచించిన పలు కీలక నిర్ణయాలకు కూడా ఆమోద ముద్ర వేసింది. పూర్తి వివరాలు తెలుసుకుందాం పదండి...%ముఖ్యమంత్రి ఆదేశాలతో.. తిరుపతిలో ముంతాజ్ హెూటల్‌కు కేటాయింపులు రద్దు చేసింది టీటీడీ బోర్డు. టీటీడీ ఆస్తులు పరిరక్షించేందుకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయడంతో పాటు..భూములపై న్యాయపరమైన వివాదాలపై పరిష్కారం కోసం ప్రత్యేక చర్యలు తీసుకోనున్నారు. టీటీడీలో విధులు నిర్వహిస్తున్న హిందూయేతర ఉద్యోగుల తొలగింపుపై తీర్మానం చేశారు. భూములు కేటాయించినా కూడా పనులు ప్రారంభించకపోవడంతో సైన్స్‌సిటీకి కేటాయించిన ల్యాండ్స్‌ను తిరిగి వెనక్కి తీసుకోవాలని నిర్ణయం తీసుకున్నారు.

టీటీడీ నిర్ణయాలు వివరంగా దిగువన తెలుసుకుందాం%

-% గత ప్రభుత్వ హయాంలో ముంతాజ్ హెూటల్స్‌కు ఇచ్చిన భూ కేటాయింపులను రద్దు చేస్తున్నట్లు సిఎం గారు ప్రకటించారు.

భవిష్యత్తులో తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి) పరిధిలోని శ్రీవారి ఏడు కొండలకు ఆనుకుని ఉన్న ప్రాంతాల్లో ఎలాంటి వ్యాపార కార్యకలాపాలు చేపట్టకుండా నిర్దిష్టమైన కార్యాచరణ అమలు.

ఇప్పటికే ఏడు కొండల ఆనుకుని వున్న భూముల్లో వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తున్న ప్రభుత్వ విభాగాలకు చెందిన భూములను టిటిడి స్వాధీనం చేసుకుని, వాటికి ప్రత్యామ్నాయంగా చూపడానికి, ఈ అంశంపై తదుపరి చర్యల కొరకు ప్రభుత్వానికి నివేదన.

ముందుముందు శ్రీవారి ఏడు కొండలకు ఆనుకుని వున్న భూములలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు మాత్రమే జరిగేలా ధార్మిక చట్టాల్లో సవరణలు.

శ్రీవారికి దేశ వ్యాప్తంగా ఉన్న ఆస్తులను పరిరక్షించడం, వాటిని సద్వినియోగపరచడం ప్రధాన లక్ష్యంగా విస్తృత చర్యలు. న్యాయస్థానాల్లో వివాదాల్లో ఉన్న స్వామివారి ఆస్తుల వివాదాలను వేగంగా విచారణ ప్రక్రియ పూర్తి అయ్యి సద్వినియోగంలోకి తీసుకువచ్చేందుకు కృషి చేయడం జరుగుతుంది. శ్రీవారి పవిత్ర భూమిలో ఒక్క అంగుళం కూడా అనధికార ఆక్రమణలు ఉండకుండా చర్యలు తీసుకుంటాం. టిటిడిలో విధులు నిర్వహించే ఉద్యోగులు అందరూ హిందూ ధర్మానుసారం మాత్రమే ఉండేలా చర్యలు చేపడుతున్నాం. ప్రస్తుతం విధుల్లో ఉన్న ఇతర మతస్థులను వారి హెూదాకు తగినట్లుగా, వారి మనోభావాలకు భంగం కలగకుండా వివిధ ప్రత్యామ్నాయ పద్ధతుల ద్వారా వారిని బదిలీ లేదా విఆర్ఎస్ ఇచ్చేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుంది.

దేశంలోని అన్ని రాష్ట్రాల రాజధానుల్లో టిటిడి ఆలయాలు నిర్మించేందుకు ధృఢ సంకల్పంతో కార్యాచరణ అమలు. ఇందుకోసం అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఆయా రాజధానుల్లో శ్రీవారి ఆలయాల నిర్మాణం కోసం భూమి కేటాయించాలని కోరుతూ లేఖలు

భూమి కేటాయింపులు అనుసరించి వేగంగా అన్ని రాష్ట్రాల రాజధానులలో శ్రీవారి ఆలయాల నిర్మాణాలు మొదలు

రాష్ట్రంలోని చిన్న చిన్న పట్టణాలు, గ్రామాలు, దళిత వాడల్లో ఆర్థిక స్థోమత లేక నిర్మాణంలో ఆగిపోయిన దేవాలయాలను, శిధిలావస్థకు చేరిన దేవాలయాలను పునరుద్ధరించాలని నిర్ణయించాము. కొత్త దేవాలయాల నిర్మాణ ప్రతిపాదనలకు కూడా ఆర్థిక సహకారం అందిస్తాం. ఈ కార్యక్రమాల కోసం శ్రీవాణి ట్రస్టు నుంచి ఆర్థిక సాయం అందించి, రాష్ట్రంలో దేవాలయాల పునరుద్ధరణ, నిర్మాణ కార్యక్రమాలను వేగంగా పూర్తి చేయిస్తాము. ఈ ప్రక్రియకు టిటిడి అధిక ప్రాధాన్యత ఇస్తూ.. నిరంతరాయంగా, ఎక్కడా రాజీపడకుండా దేవాలయాల అభివృద్ధి కార్యక్రమాల ద్వారా రాష్ట్రం ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లేలా చర్యలు చేపట్టడం జరుగుతుంది.

ఇటీవల అమరావతిలో శ్రీవారి కళ్యాణ మహెూత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది. అదేవిధంగా రాష్ట్రంలో అన్ని దేవాలయాల్లో శ్రీవారి కళ్యాణాలు వైభవంగా నిర్వహించేందుకు చర్యలు

వృద్ధులు, దివ్యాంగులకు ఆఫ్‌లైన్‌లో దర్శన టికెట్లు కేటాయింపు కోసం ప్రయోగాత్మకంగా గత విధానాన్ని అమలు చేయాలని టీటీడీ బోర్డు నిర్ణయం తీసుకుంది

# బెట్టింగ్ యాప్‌ల ఓనర్లకు ఉచ్చు

స్టేషన్లో కూడా విజయ్ దేవరకొండ, మంచు లక్ష్మి, ప్రణీత, నేహా శర్మతో సహా మొత్తం 25 మంది పైన పోలీసులు కేసు నమోదు చేశారు. 'ఇదే సమయంలో కొందరు నందమూరి బాలకృష్ణ ,ప్రభాస్ ,గోపీచంద్ తదితరులపైన కూడా బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్స్ చేసినట్టు ఫిర్యాదులు చేశారు. ఇక ఈ కేసులో ఇప్పటికే నోటీసులు ఇచ్చి సెలబ్రిటీలను పంజాగుట్ట పోలీసులు విచారణ చేస్తున్నారు. తాజాగా సోమవారం యాంకర్ శ్యామల విచారణకు హాజరయ్యారు. మీడియాతో మాట్లాడుతూ బెట్టింగ్ మోసానికి పాల్పడిన వారిని పట్టుకునేందుకు పూర్తిగా సహకరిస్తామన్నారు. ఈ మాటల వెనుక పరమార్థం కూడా అదేనట. అయితే ఇలా బెట్టింగ్ కేసులో సెలబ్రిటీలను సాక్షులుగా మార్చడంపై పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ కేసుపై కెఏపాల్ తన స్టైల్‌లో రియాక్ట య్యారు. 72 గంటల్లోపు ఆ సెలబ్రిటీలను అరెస్ట్ చేయకపోతే సుప్రీం కోర్టుకు సైతం వెళ్తానంటున్నారు. బెట్టింగ్ యాప్‌లు ప్రమోట్ చేసి, 980 మంది ప్రాణాలు తీసి, ఇప్పుడు క్షమించండి అంటే కుదరదు. బెట్టింగ్ ప్రమోషన్‌లో సంపాదించిన కోట్ల రూపాయలు ప్రజలకు పంచాలని డిమాం డ్ చేస్తున్నారు. ఇలా మొత్తానికి సెలబ్రిటీల మెడకు చుట్టుకుందనుకున్న బెట్టింగ్ ప్రమోషన్ కేసులో ఏం జరిగిందో ఏమోకానీ ఫోకస్ ఇప్పుడు సంస్థలపైకి మళ్లింది.

# జస్టిస్ వర్మ మాకొద్దు

**సుప్రీం కొలీజియం సిఫారసును**
**తీవ్రంగా వ్యతిరేకించిన అలహాబాద్**
**హైకోర్టు బార్ అసోసియేషన్**
**ఆయన గత తీర్పులపై సమీక్ష**
**జరపడంతో పాటు అభిశంసన**
**ప్రక్రియ చేపట్టాలని విజ్ఞప్తి**
**వర్మ బదిలీని వ్యతిరేకిస్తూ నేటి**
**నుంచి లాయర్ల నిరవధిక దీక్ష**
**యశ్వంత్‌ను విధులకు దూరం**
**పెట్టిన ఢిల్లీ హైకోర్టు**

ప్రయాగ్‌రాజ్ /లక్నో : జస్టిస్ వర్మ ఇంట్లో అగ్నిప్రమాదంలో నోట్ల కట్టలు తగులపడ్డాయన్న ఆ రోపణల నేపథ్యంలో ఢిల్లీ హైకోర్టు జడ్జి య శ్వంత్ వర్మను అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చే యాలన్న సుప్రీంకోర్టు నిర్ణయాన్ని అలహాబాద్ హైకోర్టు బార్ అసోసియేషన్ తీవ్రంగా వ్యతిరేకించింది.మార్చి14న వర్మ అధికార నివాసం లో జరిగిన అగ్ని ప్రమాదంలో భారీ ఎత్తున నగ దు పట్టుబడినట్లు ఆరోపణలు ఉన్నాయి. అలహాబాద్ హైకోర్టు బార్ అసోసియేషన్ ప్రయాగ్ రాజ్‌లో సోమవారం నాడు జరిగిన సమావేశం లో జస్టిస్ వర్మ బదిలీ నిర్ణయాన్ని ఖండించారు. తక్షణం చర్యలు చేపట్టాలని అసోసియేషన్ అ ధ్యక్షుడు అనిల్ తివారీ డిమాండ్ చేశారు. జస్టిస్ వర్మ బదిలీని ఎట్టిపరిస్థితుల్లోనూ అంగీకరించే ది లేదని ఆయన స్పష్టంచేశారు.

జస్టిస్ వర్మపై వచ్చిన ఆరోపణలపై దర్యాప్తు సంస్థలతో విచారణకు అనుమతించాలని సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తిని కోరారు. వర్మ ను అభిశంసించే ప్రక్రియ కూడా చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశా రు. ఆయనపై కేసునమోదు చేసి సిబిఐ, ఇడితో విచారణ జరిపించాలని సిజెఐని కోరుతూ బార్ అసోసియేషన్ తీర్మానించింది. ఢిల్లీ నుంచి అలహాబాద్ హైకోర్టుకు ఆయనను బదిలీ చేయడాన్ని నిరసిస్తూ నేటి నుంచి లాయర్లు నిరవధిక దీక్షలకు పూనుకుంటున్నట్లు తివారీ వెల్లడించారు.

ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ అధికారిక నివాసంలో భారీ ఎత్తున నోట్ల కట్టలు బయటపడడం సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో జస్టిస్ వర్మ వ్యవహారంలో సుప్రీం కోర్టు కొలీజియం సోమవారం కీలక నిర్ణయం తీసుకుంది. ఆయనను అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేయాలని సిఫారసు చేసింది. దీనిపై కేంద్రం ఆమోదం లభించాక తుది ప్రకటన వెలువడ నుంది. అయితే ఈ నిర్ణయంపై కొలీజియం లోని కొందరు సభ్యుల నుంచి వ్యతిరేకత ఎదురైంది. ఇదిలా ఉంటే అంతకు ముందు సోమవారం అంతకు ముందు జస్టిస్ వర్మను న్యాయపరమైన విధులకు దూరంగా ఉంచుతూ ఢిల్లీ హైకోర్టు రిజిస్ట్రీ నిర్ణయం తీసుకుంది. తదుపరి ఉత్తర్వులు అది అమలులో ఉంటుందని తెలియజేసింది.

కానీ ఇంతలోనే కొలిజియం ఈ నిర్ణయం తీసుకుంది. అలహాబాద్ హైకోర్టుకు జస్టిస్ యశ్వంత్ వర్మను బదిలీ చేస్తూ కేంద్రానికి సిఫారసు చేయడం కోర్టు వెబ్‌సైట్‌లో బహిర్గతమైంది. " మార్చి 20,24 తేదీల్లో సుప్రీం కోర్టు కొలిజియం సమావేశాల్లో అలహాబాద్ హైకోర్టుకు జస్టిస్ వర్మను బదిలీ చేస్తూ నిర్ణయించడమైంది " అని తీర్మానంలో పేర్కొంది. జస్టిస్ యశ్వంత్ వర్మ ఇంట్లో అగ్ని ప్రమాదం సందర్భంగా పోలీసులు తీసిన వీడియోలో కాలిన నోట్ల కట్టలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఆ వీడియోను పోలీస్ కమిషనర్ ఢిల్లీహైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దేవేంద్ర కుమార్ ఉపాధ్యాయకు సమర్పించగా, ఆయన దానిని తన నివేదికలో పొందుపరిచి సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నాకు అందించారు.

# ఏపీ, తెలంగాణల్లో స్కూళ్లకు వేసవి సెలవులు ఎన్ని రోజులంటే.?




పరీక్షల కాలం ముగిసింది. సెలవుల కాలం వచ్చేసింది. ఏపీ, తెలంగాణలోని స్కూల్ విద్యార్థులకు గుడ్ న్యూస్.. ఈ ఏడాది సమ్మర్ హాలీడేస్ భారీగానే ఉండనున్నాయి. అయితే ఇంటర్ విద్యార్థులకు మాత్రం హాలిడేస్ కాస్త కుదించారు. మరి ఆ స్టోరీ ఏంటో చూసేద్దాం..%పరీక్షల కాలం ముగిసింది.. ఇక వేసవి సెలవులు వచ్చేస్తున్నాయ్. మొదట ఇంటర్.. ఆ తర్వాత టెన్త్ పరీక్షలు పూర్తి చేసిన విద్యార్థులకు సూపర్ గుడ్ న్యూస్. ఈ ఏడాది వేసవి సెలవులు భారీగానే ఉండనున్నాయి. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ఏప్రిల్ 24న చివరి పనిదినం కాగా.. మరో మూడు రోజులు అనగా ఏప్రిల్ 27న ఫలితాలు ప్రకటించి.. స్కూల్స్‌కి వేసవి సెలవులు ఇవ్వనున్నట్టు తెలుస్తోంది. ఏపీలోని పాఠశాలలకు ఏప్రిల్ 27 నుంచి జూన్ 11 వరకు వేసవి సెలవులు కాగా.. తిరిగి జూన్ 12న స్కూల్స్ రీ-ఓపెన్ కానున్నాయి. అటు తెలంగాణలోనూ పాఠశాలలకు భారీగానే వేసవి సెలవులు ఉండనున్నాయి. ఏప్రిల్ 27 నుంచి జూన్ 11 వరకు సెలవులు ఉండనున్నాయి. తిరిగి స్కూల్స్ జూన్ 12న తెరుచుకోనున్నాయి. గత సంవత్సరంలోనూ జూన్ నెలలో వడగాల్పులు విపరీతంగా ఉండటం వల్ల.. ఈ సెలవుల తేదీలు మారే అవకాశం లేకపోలేదు. అయితే వేసవి సెలవులపై ఒకట్రెండు రోజుల్లో తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు అధికారిక ప్రకటన చేసే అవకాశం ఉంది.

అటు ఏపీలో ఇంటర్ విద్యలో కీలక మార్పులు అమలు చేయనున్న కూటమి సర్కార్. దానికి అనుగుణంగా అకాడమిక్ క్యాలెండర్ సిద్ధం చేసినట్టు సమాచారం. ఏటా జూన్ 1న ప్రారంభమయ్యే ఇంటర్ విద్యా సంవత్సరం ఈ ఏడాది ఏప్రిల్ 1న మొదలుకానుందని తెలుస్తోంది. ఏప్రిల్ 7 నుంచి అడ్మిషన్లు స్టార్ట్ చేసి ఏప్రిల్ 24 నుంచి క్లాసులు నిర్వహిస్తారట. ఆపై మే నెలాఖరు వరకు సెలవులుండగా.. జూన్ 2న తిరిగి కాలేజీలు ప్రారంభం అవుతాయి. మొత్తం 235 రోజులు తరగతులు జరగనున్నాయి. అలాగే వేసవి సెలవులు కాకుండా మొత్తం 79 హాలిడేస్ ఉంటాయని సమాచారం.

సత్యమేవ జయతే



## నూతన వస్త్రాదరణ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



సత్యమేవ జయతే బినారాయణఖేడ్ కంగ్టి మండల కేంద్రానికి చెందిన ఉమాకాంత్ కుమారుని నూతన వస్త్రధారణ కార్యక్రమానికి హాజరై చిన్నారిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన గౌరవ నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు వారి కూతురు శ్రేయ రెడ్డి మాజీ ఎంపీపీ వెంకట్ రెడ్డి మాజీ సర్పంచ్ కృష్ణా ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ మండల యువత అధ్యక్షులు కాలే రాజు తదితరులు ఉన్నారు

## బీరప్ప కళ్యాణంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



సత్యమేవ జయతే బినారాయణఖేడ్ సిర్గాపూర్ మండలం గారిడేగవ్ గ్రామంలో ఘనంగా నిర్వహిస్తున్న బీరప్ప స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి హాజరు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించిన గౌరవ నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు వారి కూతురు శ్రేయ రెడ్డి మాజీ ఎంపీపీ మహిపాల్ రెడ్డి మాజీ సర్పంచ్లు బాలాజీ రావు కేరోబా రావు పండరి గోండ, కురుమ సంఘం నాయకులు తదితరులు ఉన్నారు

## గ్రామీణ మహిళలకు మాగ్గం వర్క్ లో ఉచిత శిక్షణ .....




ఏప్రిల్ -03-2025నుండి ప్రారంభం
స్టేట్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ కేంద్రం సంగారెడ్డి లో నెలరోజుల పాటు మగ్గం వర్క్ లో ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు (ఎస్బిఆర్ఎస్ఇటిఐ) డైరెక్టర్ వంగా రాజేంద్ర ప్రసాద్ ఒక ప్రకటనలో తెలియజేసారు...

కావలసిన ధ్రువపత్రాలు:
1.రేషన్ కార్డ్ జిరాక్స్
2.ఆధార్ కార్డ్ జిరాక్స్
3 నాలుగు ఫోటోలు

పూర్తి వివరాలకు 9704446956,9490129839 నెంబర్ కి సంప్రదించగలరు.(ఈ సందేశాన్ని మీ వాట్సాప్ గ్రూప్స్ లో షేర్ చేయగలరు...మీరు షేర్ చేయడం వల్ల కనీసం ఒక్కరికైనా ఉపయోగపడవచ్చు)

## చలి వేంద్రం కేంద్రాన్ని ప్రారంభించిన డీవై రామన్న



సత్యమేవ జయతే - జోగులాంబ గద్వాల జోగులాంబ గద్వాల : కర్నూల్ పట్టణం షరీఫ్ నగర్ లో శ్రీను ఆధ్వర్యంలో చలివేంద్రం కేంద్రాన్ని ప్రారంభించిన జోగులాంబ గద్వాల జిల్లా నాయకులు డీవై రామన్న చలివేంద్రం అనేది ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఏర్పాటు చేయబడిన మంచినీటి కేంద్రం అలాగే రోజు రోజుకు మండుతున్న ఎండల తీవ్రత దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అత్యవసరమైతే తప్ప బయటికి రావాలని సూచించారు ఈ కార్యక్రమం లో పల్లె రాజు అశోక్ రఫి వినోద్ శ్రీను నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

### అక్రిడేషన్ కార్డుల గడువు మరో మూడు నెలల పొడగింపు.. ఇది నాలుగోసారి




సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువును మరో మూడు నెలల పాటు పొడిగించారు. ఈ మేరకు ఐ అండ్ పీఆర్ కమిషనర్ హరీశ్ ఉత్తర్వులు జారీ చేశారు. మార్చి 30వ తేదీతో ముగియనున్న అక్రిడేషన్ కార్డుల కాల పరిమితిని జూన్ 30వ తేదీ వరకు పొడిగించారు. అక్రిడేషన్ కార్డుల గడువును పొడిగించడం ఇది నాలుగోసారి.

## ప్రగతి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత కంటి ఆపరేషన్ శిబిరానికి విశేష స్పందన

### - ప్రగతి సేవా సమితి ప్రోగ్రాం ఆఫీసర్ గద్దల రామ్మూర్తి

సత్యమేవ జయతే - వరంగల్ వరంగల్ : ప్రగతి సేవా సమితి ఆధ్వర్యంలో, శంకర కంటి ఆసుపత్రి సహకారంతో నిర్వహించిన ఉచిత కంటి ఆపరేషన్ శిబిరానికి విశేష స్పందన లభించిందని ప్రగతి సేవా సమితి ప్రోగ్రాం ఆఫీసర్ గద్దల రామ్మూర్తి తెలిపారు. ఆదివారం మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండల కేంద్రంలోని స్థానిక మండల ప్రాథమిక పాఠశాల అవరణలో శంకర కంటి ఆసుపత్రి, జిల్లా అందత్వ నివారణ సంస్థ, ప్రగతి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి ఆపరేషన్ శిబిరం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ప్రగతి సేవా సమితి ప్రోగ్రాం ఆఫీసర్ గద్దల రామ్మూర్తి,మహబూబాబాద్ జిల్లా కో ఆర్డినేటర్ ఐనాల పరశు



రాములు, తొర్రూరు క్లస్టర్ కో ఆర్డినేటర్ చెడుపాక వెంకన్న, శంకర కంటి ఆసుపత్రి క్యాంప్ ఇంచార్జీ శివ రంగా లు పాల్గొని ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి క్యాంప్ ను ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రగతి సేవా సమితి వ్యవస్థాపకులు గద్దల జాన్ ఆదేశానుసారం ఉమ్మడి వరంగల్ జిల్లాలో నెలకు నాలుగు ఉచిత కంటి ఆపరేషన్ శిబిరాలు నిర్వహిస్తున్నామని , వీటితోపాటు కుటుంబాల సర్వే ద్వార వివిధ రకాల రోగులను గుర్తించి మెడికల్ క్యాంపులు నిర్వహిస్తూ, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాల కోసం వృత్తి నైపుణ్య శిక్షణనిస్తూ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. శిబిరంలో 110 మందిని పరీక్షించగా 35 మంది ఆపరేషన్ కు ఎంపిక జరిగిందినదని వారిని హైద్రాబాద్ శంకర కంటి ఆసుపత్రి కి ఆపరేషన్ కోసం పంపామని తెలిపారు. ఈకార్యక్రమంలో శంకర కంటి ఆసుపత్రి వైద్యులు శ్రీవర్ష, ప్రగతి సేవా సమితి నర్సింహులపేట మండల కో ఆర్డినేటర్ దుద్దేల సుష్మిత, దంతాలపల్లి మండల ఇంచార్జీ నెమ్మతి వెంకన్న, సిబ్బంది నెమ్మతి ఉమేష్,సోమశేఖర్, శ్యామల, శంకర కంటి ఆసుపత్రి సిబ్బంది జెరూష్, అంకితరెడ్డి, హరిప్రిత్ కౌర్, మన్ప్రిత్ కౌర్, మండల నలుమూలల నుండి కంటి రోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఏప్రిల్ 14న ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డా.విశారదన్ మహారాజ్ 1 లక్ష కిలోమీటర్ల మా భూమి రథయాత్ర కరపత్రాల ఆవిష్కరణ

సత్యమేవ జయతే - రంగారెడ్డి రంగారెడ్డి : సోమవారం రోజు(24-03-2025) రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్లు పట్టణ కేంద్రంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం దగ్గర ధర్మ సమాజ్ పార్టీ రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ రమేష్ మహరాజ్ ఆధ్వర్యంలో 1లక్ష కిలోమీటర్ల మాభూమి రథయాత్ర కరపత్రం వివిధ మండలాల నాయకులతో కలిసి ఆవిష్కరించారు.రమేష్ మహారాజ్ మాట్లాడుతూ బీసీ,ఎస్సి,ఎస్టీ రాజ్యాధికార జ్ఎసి %ట% ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ లో బీసీ,ఎస్సి,ఎస్టీ రాజ్యస్థాపనకై %ట% ప్రజా సమస్యల పరిష్కారానికై ,ప్రభుత్వం పై ప్రజాస్వామ్య యుద్ధానికై డా.విశారదన్ మహారాజ్ 1 లక్ష కిలోమీటర్ల మా భూమి రథయాత్ర ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి రోజున ఆదిలాబాద్ లో ప్రారంభం కానున్నట్లు తెలిపారు.ఈ యాత్ర ఆదిలాబాద్ నుండి హైదరాబాద్ వరకు 3 సంవత్సరాల 3 నెలలు కొనసాగుతుంది.రాజ్యం, సంపద,అధికారం,భూమి అట్టడుగు అణగారిన వర్గాల ప్రజలకు సాధించేంత వరకు పోరాటం డా.విశారదన్ మహారాజ్ గారి నేతృత్వంలో కొనసాగిస్తాం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో కల్వకుర్తి నియోజకవర్గంలోని



ఆమనగల్లు మండల నాయకులు యాదగిరి,శ్రీశైలం మాడుగుల మండల నాయకులు హరి,జయేందర్ తలకొండపల్లి నాయకులు మహేష్ ,శ్రీను వెంకటయ్య యాదవ్,రమేష్ నాయక్, ప్రకాష్ లు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రూప్-1 పేపర్లు రీవాల్యుయేషన్ జరిపించాలంటూ హైకోర్టులో పిటిషన్

సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : తెలంగాణ గ్రూప్-1 ఫలితాలపై అభ్యర్థులు అనుమానాలు వ్యక్తం చేస్తూనే ఉన్నారు. పారదర్శకంగా పేపర్లను దిద్దించలేదని.. తెలుగు మీడియం అభ్యర్థులకు తీవ్ర అన్యాయం జరిగిందని బాధిత అభ్యర్థులు ఆరోపిస్తున్నారు. అనుభవం లేని అధ్యాపకులచే పేపర్లను దిద్దించి.. అన్యాయం చేశారని టీజీపీఎస్సీపై మండిపడుతున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో గ్రూప్-1 పరీక్ష పేపర్లను రీవాల్యుయేషన్ జరిపించాలని గ్రూప్-1 అభ్యర్థులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. గ్రూప్-1 మూల్యాంకనం లోపభూయిష్టంగా జరిగిందని పిటిషనర్లు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. గ్రూప్-1 పరీక్షలకు సంబంధించి 18 రకాల సబ్జెక్టులుంటే.. 12 రకాల సబ్జెక్ట్ నిపుణులతోనే పేపర్లను దిద్దించారని పేర్కొన్నారు. మూడు భాషల్లో పరీక్షలు జరిగినా తగిన నిపుణులతో పేపర్లను దిద్దించలేదన్నారు. ఒకే మీడియంలో నిపుణులైన వారితో తెలుగు, ఇంగ్లీష్ మీడియం పేపర్లను మూల్యాంకనం చేయించారు. దీంతో తెలుగు మీడియం అభ్యర్థులకు తీవ్ర అన్యాయం జరిగిందని పిటిషనర్లు పేర్కొన్నారు.

పిటిషనర్ల వాదనలు విన్న ధర్మాసనం.. టీజీపీఎస్సీకి నోటీసులు జారీ




చేసింది. నాలుగు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని టీజీపీఎస్సీని ఆదేశించింది కోర్టు. పిటిషన్‌పై తదుపరి విచారణను కోర్టు నాలుగు వారాలకు వాయిదా వేసింది. గ్రూప్-1 జీఆర్ఎల్‌ను టీజీపీఎస్సీ ఇటీవల విడుదల చేసిన సంగతి తెలిసిందే.

## పరిశ్రమల కార్మికులపై రాజకీయం వద్దు.

### - ప్రజావాణిలో వినతి పత్రాన్ని అందజేత.

సత్యమేవ జయతే/హత్నూర: పరిశ్రమల కార్మికులపై రాజకీయం వద్దని మాజీ ఉప సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కాసాల విట్టల్ అన్నారు. సోమవారం సంగారెడ్డి జిల్లా కార్యాలయం ప్రజావాణిలో వినతి పత్రాలు అందజేసి మాట్లాడారు. బోర్పట్ల గ్రామ పంచాయతీ శివారి ఎపిటోరియా (అరబిందో) యూనిట్ 1 పరిశ్రమలో గ్రామస్తులతోపాటు చుట్టుపక్కల గ్రామస్తులు పనులు చేసుకుంటూ జీవనోపాధి పొందుతుందన్నారు. అలాంటి కార్మికులపై కొందరు వ్యక్తులు రాజకీయ స్వలాభం కోసం కార్మికుల పొట్ట కొడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పరిశ్రమ యాజమాన్యం కబ్జాలు అక్రమ కట్టడాలు నిర్మాణాలు చేపడితే గ్రామ పంచాయతీ తీర్మానాలు పరిశీలించి చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరిశ్రమతో నష్టాలు లాభాలు ఉన్నాయని గ్రామపంచాయతీకి పన్నులు చెల్లిస్తున్నారని అంతేకాకుండా సి ఎస్ ఆర్ ఫండ్స్ తో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారని గుర్తు చేశారు. సంబంధిత అధికారులు పూర్తిస్థాయిలో పరిశీలించి గ్రామస్తులు అభిప్రాయం మేరకు చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేయడం జరిగిందని ఆయన తెలిపారు.



## ఆశా వర్కర్లను తక్షణమే విడుదల చేయాలి.. హరీశ్‌రావు డిమాండ్

సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : రాష్ట్ర వ్యాప్తంగా ఆశా వర్కర్ల అరెస్టులను బీఆర్ఎస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నాం.. అరెస్టు చేసిన వారిని తక్షణం విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం వేతనాలు పెంచాలని డిమాండ్ చేయడమే వారు చేసిన నేరమా? వందల సంఖ్యలో పోలీసులను మోహరించి, బలవంతంగా వాహనాల్లో ఎక్కించి పోలీసు స్టేషన్లకు తరలించడం దుర్మార్గం అని మండిపడ్డారు. ఆశా సోదరీమణుల పట్ల ఈ ప్రభుత్వానికి ఎందుకింత నిర్బంధం, ఎందుకింత నిరంకుశత్వం? ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు దక్కుతున్న గౌరవం ఇదేనా? హామీల పేరు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ మోసాన్ని 15 నెలల్లోనే అన్ని వర్గాల ప్రజలు గుర్తించారు. కాంగ్రెస్ చేసిన నయ వంచన పై ఎక్కడిక్కడ నిలదీస్తున్నారు. నిలదీత నుంచి తప్పించుకునేందుకు కాంగ్రెస్



ప్రభుత్వం నిర్బందాన్ని ప్రయోగిస్తూ, తప్పించుకుంటున్నది. గొంతెత్తిన వారిని అక్రమంగా అరెస్టులు చేస్తూ, అప్రజాస్వామిక పాలన కొనసాగిస్తున్నది అని హరీశ్‌రావు తెలిపారు.

అధికారంలోకి వచ్చి 15 నెలలు గడిచింది, రెండు పూర్తి స్థాయి బడ్జెట్లను ప్రవేశపెట్టింది. ఇంకా ఎన్నాళ్లు హామీలు అమలు చేయకుండా సాకులు చెబుతారు రేవంత్ రెడ్డి గారూ.. ఎన్నికల హామీ ప్రకారం, ఆశా వర్కర్ల వేతనాలను వెంటనే పెంచాలని డిమాండ్ చేస్తున్నాం. ఇచ్చిన హామీ నెరవేర్చే దాకా ఆశా వర్కర్ల పోరాటానికి బీఆర్ఎస్ అండగా ఉంటుందని స్పష్టం చేస్తున్నాం అని హరీశ్‌రావు తెలిపారు.

# ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డిపై సస్పెన్షన్

## ఎత్తేయండి.. స్పీకర్‌కు బీఆర్ఎస్ ఎమ్మెల్యే విజ్ఞప్తి



సత్యమేవ జయతే - హైదరాబాద్

హైదరాబాద్ : సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డిపై ఉన్న సస్పెన్షన్ ఎత్తివేయాలని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కలిసి విజ్ఞప్తి చేశారు. స్పీకర్‌ను కలిసిన వారిలో జగదీశ్ రెడ్డి, హరీశ్‌రావు, కేటీఆర్, గంగుల కమలాకర్, పాడి కౌశిక్ రెడ్డి, కల్వకుంట్ల డాక్టర్ సంజయ్, పల్లా రాజేశ్వర్ రెడ్డి, సుధీర్ రెడ్డి, కేపీ వివేకానంద, అనిల్ జాదవ్, చింతా ప్రభాకర్, మాణిక్ రావు ఉన్నారు.శాసనసభ నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డిని సస్పెండ్ చేస్తున్నట్టు స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ మార్చి 13న అసెంబ్లీలో ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ సెషన్ పూర్తయ్యే వరకు సభ నుంచి జగదీశ్‌రెడ్డిని సస్పెండ్ చేస్తున్నట్టు పేర్కొన్నారు. దీంతో ఈ బడ్జెట్ సమావేశాలు పూర్తయ్యే వరకు జగదీశ్‌రెడ్డి సభకు హాజరయ్యే అవకాశం లేదు. జగదీశ్‌రెడ్డి సస్పెన్షన్ తీర్మానాన్ని శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు సభలో ప్రవేశపెట్టగా, జగదీశ్‌రెడ్డిని సస్పెండ్ చేస్తున్నట్టు స్పీకర్ ప్రకటించారు.

**- జగదీశ్ రెడ్డి సస్పెన్షన్‌కు కారణమిదే..!**

అధికారపక్షం నుంచి మంత్రి ఏం మాట్లాడారో రాష్ట్రమంతా చూస్తున్నదని, మంత్రి మాట్లాడిన మాటలకు గవర్నర్ ప్రసంగానికి ఏమైనా సంబంధం ఉన్నదా? అంటూ సభలో జగదీశ్‌రెడ్డి ప్రశ్నించారు. దీనిపై సభలో తేల్చాలని సభలో ఉండమంటే ఉంటా.. పోమ్మంటే పోతా అంటూ వ్యాఖ్యానించారు. మంత్రి శ్రీధర్‌బాబు కల్పించుకొని సభా సంప్రదాయాలను గౌరవించాలని, స్పీకర్‌ను బెదిరించడం సబబుకాదని, సూచనలు చేస్తే స్వీకరిస్తామన్నారు. ఈ క్రమంలో స్పీకర్ కల్పించుకొని జగదీశ్‌రెడ్డిని ఉద్దేశించి సహనంతో ఉండాలని, సభను తప్పుదోవ పట్టించడం సరికాదని సూచించారు. దీనిపై జగదీశ్‌రెడ్డి మాట్లాడుతూ తాను విరుద్ధంగా ఏం మాట్లాడానో చెప్పాలని డిమాండ్ చేశారు. స్పీకర్‌ను ప్రశ్నించడం సభా సంప్రదాయాలకు విరుద్ధమని బదులిచ్చారు. 'జగదీశ్‌రెడ్డి స్పందిస్తూ అసలే విరుద్ధం కాదు. ఈ సభ మనందరిది. ఈ సభలో అందరికీ సమానమైన హక్కులున్నాయి. మా అందరి తరఫున పెద్ద మనిషిగా స్పీకర్‌గా మీరు కూర్చున్నారు. ఈ సభ మీ సొంతం కాదు' అంటూ వ్యాఖ్యానించారు.జగదీశ్‌రెడ్డి తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోలని, స్పీకర్‌కు క్షమాపణ చెప్పాలని మంత్రి శ్రీధర్‌బాబు డిమాండ్ చేశారు.

హరీశ్‌రావు మాట్లాడుతూ మంత్రి వ్యాఖ్యలపై అభ్యంతరం వ్యక్తంచేశారు. జగదీశ్‌రెడ్డి ఏం తప్పు మాట్లాడారని ప్రశ్నించారు. 'సభలో సభ్యులకు సమాన అవకాశాలుంటాయి. శాసనసభ అంటే కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వానికి సంబంధించినది కాదు. ప్రతిపక్ష సభ్యులకు సమాన హక్కు ఉంటుందని జగదీశ్‌రెడ్డి అన్నా రు' అని హరీశ్ స్పష్టంచేశారు. దీంతో అధికారపక్ష సభ్యులు నినాదాలు చేశారు. జగదీశ్‌రెడ్డికి అవకాశం ఇచ్చినా అధికార పక్షం సభ్యులు అడ్డుతగిలారు. అయినా వెనక్కి తగ్గని జగదీశ్‌రెడ్డి 'సభా సంప్రదాయాలు తేలాలె. స్పీకర్ అధికారాలు తేలాలె. సభ్యుల హక్కులు తేలాలె' అంటూ మాట్లాడారు. ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ కలుగజేసుకొని జగదీశ్‌రెడ్డి క్షమాణలు చెప్పాలని, ఆయనను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. సభ్యుల నినాదాలతో సభలో గందరగోళం నెలకొన్నది. దీంతో స్పీకర్ సభను 15 నిమిషాల పాటు వాయిదావేశారు. అనంతరం ప్రారంభమైన సభలో కాంగ్రెస్ సభ్యుల డిమాండ్లతో జగదీశ్‌రెడ్డిని సస్పెండ్ చేస్తూ స్పీకర్ ప్రకటించారు.

# దుండగుల చేతిలో బందీ అవుతున్న అందమైన బాల్యం..

## చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం



సత్యమేవ జయతే - కరీంనగర్

కరీంనగర్ : అమ్మచేతి గోరు ముద్దులు తింటూ.. అందరితో కలిసిమెలిసి కేరింతలు కొడుతూ బడిబాట పట్టాల్సిన పిల్లల బాల్యం దుండగుల చేతిల్లో పడి వెట్టిచాకిరికి గురవుతున్నది. పలక, బలం పట్టాల్సిన చిన్నారి చేతులు రోడ్లపై భిక్షాటన కోసం యాచిస్తున్నాయి. ఎండకు ఎండి, వానకు తడిచి అందమైన బాల్యం ఛిద్రమైపోతున్నది. పిల్లల హక్కులను కాపాడాల్సిన యంత్రాంగం చోద్యం చూస్తుండటంతో నగరంలో భిక్షాటన యధేచ్ఛగా కొనసాగుతున్నది. దుండగుల కర్కశ హస్తాల నంచి బాలలకు విముక్తి కలిగించాలని నగర ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

పసిపిల్లలతో కొనసాగిస్తున్న భిక్షాటనను అరికట్టేందుకు ప్రభుత్వం చేపట్టిన స్పెషల్ డ్రైవ్ ప్రభావం నగరంలో (కరీంనగర్) ఏ మాత్రం కనిపించటం లేదు. ఏటా రెండు సార్లు అధికార యంత్రాంగం రెస్క్యూ బృందాలతో తనిఖీలు చేపడుతున్నా కొద్దిరోజులు నిలుస్తున్నాయి. అనంతరం యధావిధిగా కొనసాగుతు న్నాయి. ఫిర్యాదులు చేస్తే గాలింపు చేపట్టి అదుపులోకి తీసుకుని చిన్నారులను సంరక్షణ కేంద్రాలకు తరలిస్తున్నారే తప్ప, యాచనకు ప్రోత్సహిస్తున్న మాఫియా ఆటకట్టించలేక పోతున్నారు. దీంతో ఇతర ప్రాంతాల నుంచి పిల్లలను తెచ్చి బస్ స్టాండులు, కూడళ్లు, జనావాసాలు ఉండే ప్రాంతాల్లో యాచన చేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారు.

- ఈజీ మనీకి అలవాటు పడి..

ఈజీ మనీకి అలవాటు పడ్డ ఇతర రాష్ట్రాలకు చెందిన కొంతమంది ముఠాలుగా ఏర్పడి ఆయా ప్రాంతాల నుంచి చిన్న పిల్లలతో సహా నగరానికి వచ్చారు. మురికి వాడలు, నగర శివార్లలో నివా సమేర్పరుచుకుని చిన్నారులతో భిక్షాటన చేయిస్తున్నారు. పలక, బలపం పట్టి పాఠశాలకు వెళ్లాల్సిన వయసులో నగర కూడళ్లు, జనం అధికంగా ఉండే ప్రాంతాలు, ముఖ్య కూడళ్లు, మార్కెట్లు, రద్దీ అధికంగా ఉండే పలుచోట్ల చిన్నారులతో మాస్కులు, ఇయర్ బడ్స్, హాండ్ కర్చీఫ్లు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు అమ్మిస్తున్నారు. మరికొందరితో వాహ నాలను శుభ్రం చేయిస్తున్నారు. వందల సంఖ్యలో మహిళలు చంటి పిల్లలనెత్తుకుని భిక్షాటన చేస్తూ, పసిపిల్లల బాల్యాన్ని క్యాష్ చేసుకుంటున్నారు.

- బాల్యాన్ని చిదిమేస్తూ..

ఎండనకా, వాననకా.. దుమ్ము, ధూళిలో తిప్పుతూ చిన్నారులను చిరుప్రాయంలోనే చిదిమేస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తనిఖీలు చేపట్టి చిన్నారులను చేరదీశారు. వారికి ఉచితంగా కార్పొరేట్ స్థాయిలో రెసిడెన్షియల్ విద్యను కూడా అందించారు. దీంతో గత 8 ఏళ్ల కాలంలో బెగ్గింగ్ వ్యవస్థ సమూలంగా తుడిచి పెట్టకపోయిందని అధికార వర్గాలే ప్రకటించాయి. అయితే గత ఏడాదికాలంగా కాంగ్రెస్ ప్రభుత్వం బెగ్గింగ్ వ్యవస్థ పై ఉక్కు పాదం మోపకుండా, పట్టింపు లేనట్లుగా వ్యవహరిస్తుండటంతో, బెగ్గింగ్ మాఫియా పెట్రేగిపోతుందనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

చిన్నారులతో భిక్షాటన చేయిస్తూ వారి జీవితాలను అంధకారంలోకి నెట్టివేస్తున్నా అధికార యంత్రాంగం చోద్యం చేస్తుందనే విమర్శలు పెరుగుతున్నాయి. పలు స్వచ్ఛంద సంస్థలు కూడా బెగ్గింగ్ మాఫియా ఆగడాలపై ఫిర్యాదులు చేసినా, చర్యలుండటం లేదని ఆయా సంస్థల నిర్వాహకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి యాచక మాఫియా పై కఠినంగా వ్యవహరించాలని కోరుతున్నారు.

- కౌన్సెలింగ్ చేస్తున్నాం..

కాగా, ఇదే విషయంతపై జిల్లా సంక్షేమాధికారి కె.సబిత, మాట్లాడుతూ చిన్నారులతో భిక్షాటన చేయించడం నేరమన్నారు. కొంతమంది ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి పిల్లల ప్రాథమిక హక్కులను హరిస్తూ ఎండ, వానలో తిప్పుతున్నారు. చిరుప్రాయంలోనే వారి ఆరోగ్యాన్ని నాశనం చేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో ముందుగా భిక్షాటన చేసే వారిని గుర్తించి కౌన్సెలింగ్ చేస్తున్నాం. వినకపోతే కేసులు నమోదు చేస్తున్నాము. కొద్దిరోజులుగా నగరంలో బెగ్గింగ్ బెడద తగ్గిందని తెలిపారు.

# రెస్క్యూ ఆపరేషన్ డెడ్‌బాడీల కోసం కాదు..

## ఆనవాళ్ల కోసమే.. టన్నెల్ కూలిన ఏడు నిమిషాల్లోనే అందరూ

**మృతదేహాలు బురదలో కుళ్లిపోయి ఉంటాయని భావిస్తున్న నిపుణులు**

**- సొరంగం కూలిన ఏడు నిమిషాల్లోనే అందరూ మరణించినట్టు అంచనా**

**- ప్రమాదం జరిగి నెలరోజులు దాటినా ఇంకా దొరకని ఏడుగురి ఆచూకీ**

**- ఎస్ఎల్‌బీసీ ఘటన, సహాయ చర్యలపై నేడు సీఎం సమీక్షా సమావేశం**



సత్యమేవ జయతే - నాగర్‌కర్నూల్

నాగర్‌కర్నూల్ : నాగర్‌కర్నూల్ జిల్లా దోమలపెంట సమీపంలో ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదం జరిగిన ఏడు నిమిషాల్లోనే అందులో చిక్కుకున్న ఎనిమిది మంది చనిపోయినట్టు అధికారులు ప్రభుత్వానికి నివేదించేందుకు సిద్ధమైనట్టు తెలిసింది. ప్రమాదం జరిగి నెల రోజులు గడిచినందున మృతదేహాలు కూడా లభించడం కష్టమేనన్న అభిప్రాయానికి వచ్చినట్టు సమాచారం. ఇకపై కూలీల అనవాళ్లు గుర్తించటానికి మాత్రమే సహాయ చర్యలు కొనసాగిస్తామని అధికారులు ముఖ్యమంత్రికి తేల్చి చెప్పేందుకు నివేదిక రూపొందించినట్టు తెలిసింది.

- నేడు సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష..

ఘటనలో చిక్కుకున్న వారి కోసం ర్యాట్‌హోల్ మైనర్స్, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, సింగరేణి, ఆర్మీ సహా కేంద్ర, రాష్ట్ర ఏజెన్సీలతో సహాయ చర్యలు కొనసాగుతున్నాయి. కేరళ నుంచి వచ్చిన క్యాడవార్ డాగ్స్ సాయంతో అనుమానిత ప్రాంతాలను గుర్తించి తవ్వకాలు జరుపగా టీబీఎం(టన్నెల్ బోర్ మెషిన్) ఆపరేటర్ గురుప్రీత్ సింగ్ మృతదేహం లభించింది. మిగిలిన ఏడుగురి కోసం సహాయ చర్యలు కొనసాగుతున్నా ఎలాంటి ఫలితం లేదు. ఈ నేపథ్యంలో రెస్క్యూ పురోగతిపై సీఎం రేవంత్‌రెడ్డి సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించనున్నారు. సమావేశంలో నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తోపాటు నాగర్‌కర్నూల్ కలెక్టర్, ఎస్పీ, ఎస్-ఎల్‌బీసీ అధికారులు పాల్గొననున్నారు.

- ఏడు నిమిషాల్లోనే అందరూ మృతి!

సొరంగం కూలిన ఏడు నిమిషాల్లోనే ఎనిమిది మంది మృతిచెందినట్టు అధికారులు అంచనాకు వచ్చినట్టు తెలిసింది. నెల రోజులుగా మృతదేహాలు బురదలో కూరుకుపోయినందున ఇప్పటికే కుళ్లిపోయి ఉంటాయని భావిస్తున్నారు. ఇదే విషయం నేడు అధికారులు సీఎం రేవంత్‌రెడ్డికి వివరించే అవకాశం ఉన్నట్టు తెలిసింది. మృతదేహాలను గుర్తించి వెలికితీయటానికి మరింత సమయం పట్టనున్నదని, ఇకపై మృతదేహాల కోసం కాకుండా, చనిపోయిన వారి ఆనవాళ్లు గుర్తించేందుకే తమ చర్యలు కొనసాగుతాయని అధికారులు ముఖ్యమంత్రికి వివరించే అవకాశం ఉన్నది.

- ఇకనైనా అధికారిక ప్రకటన వచ్చేనా?

బాధిత కుటుంబాలు తమవారి కోసం నెల రోజులుగా టన్నెల్ వద్దే పడిగాపులు కాస్తున్నాయి. మరోవైపు ఈ ఘటన అరుదైనది కావడంతో దేశమంతా సొరంగం వైపే చూస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇప్పటివరకు ప్రమాదంలో చిక్కుకున్న వారి ఆచూకీపై ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. ప్రస్తుతం మృతదేహాలను కూడా ఇవ్వలేమని అధికారులు నివేదించే ఆలోచనతో ఉన్న నేపథ్యంలో ప్రభుత్వం అధికారిక ప్రకటన చేస్తుందా? లేక మృతదేహాల ఆనవాళ్లు దొరికే వరకు సస్పెన్షన్ కొనసాగిస్తుందా? వేచి చూడాల్సిందే.

# కాచిగూడలో కొకైన్ కలకలం..

## మహారాష్ట్ర వాసి అరెస్ట్



సత్యమేవ జయతే - కాచిగూడ

కాచిగూడ : గుట్టుచప్పుడు కాకుండా కొకైన్ అమ్ముతున్న వ్యక్తిని కాచిగూడ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఇన్‌స్పెక్టర్ టీ జోత్స్న, డిఐ సురేష్ బాబు తెలిపిన వివరాల ప్రకారం మహారాష్ట్ర రాజధాని ముంబైకి చెందిన గాడ్విన్ ఐఫెనహి(34) నగరంలోని వివిధ కేసుల్లో పాత నేరస్తుడు. కొంత కాలంగా కాచిగూడ రైల్వే స్టేషన్ పార్శిల్ కార్యాలయం సమీపంలో ఇద్దరు స్నేహితులతో కలిసి గాడ్విన్ దొంగచాటుగా కొకైన్ అమ్ముతూ డబ్బు సంపాదిస్తున్నాడు. విశ్వసనీయ సమాచారం మేరకు సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు కొకైన్‌ను విక్రయిస్తున్న గాడ్విన్‌ను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అనంతరం కాచిగూడ పోలీసులకు అప్పగించారు. అతని నుంచి రూ. 42 వేల విలువ చేసే 7 గ్రాముల కొకైన్‌ను స్వాధీనం చేసుకున్నారు. మరో ఇద్దరు పరారీలో ఉన్నారు. సోమవారం గాడ్విన్ అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు డిఎస్ఐ సురేష్ కుమార్ తెలిపారు.

# రోజూ రన్నింగ్ లేదా వాకింగ్ చేస్తున్నారా..?

## అయితే ఈ ఆహారాలను తినండి..!



సత్యమేవ జయతే - ఆరోగ్య చిట్కాలు

ఆరోగ్యంగా ఉండాలంటే వేళకు నిద్రించడం మాత్రమే కాదు, సరైన ఆహారాన్ని కూడా తీసుకోవాలి. రోజూ వ్యాయామం కూడా చేయాలి. ఈ క్రమంలోనే డబ్బులు ఖర్చు పెట్టి ఖరీదైన జిమ్‌లకు వెళ్లడం ఇష్టం లేని వారు తమకు ఉన్న స్థలంలో లేదా పార్కులు, రహదారులపై ఉదయం, సాయంత్రం వేళల్లో వాకింగ్, రన్నింగ్, జాగింగ్ వంటివి చేస్తుంటారు. వాకింగ్, రన్నింగ్ తదితర వ్యాయామాలకు ఎలాంటి ఖర్చు చేయాల్సిన పనిలేదు. ఎవరైనా సరే ఈ వ్యాయామాలను సులభంగా చేయవచ్చు. వీటి వల్ల శరీరం ఫిట్‌గా ఉండడమే కాదు, వ్యాధులు రాకుండా చూసుకోవచ్చు. అయితే ఈ వ్యాయామాలు చేసేవారు కచ్చితంగా సనైన ఆహారాన్ని తీసుకోవాలి. అప్పుడే శక్తి లభించి ఉత్సాహంగా మరింత ఎక్కువ వ్యాయామం చేస్తారు.

- బాదంపప్పు..

వ్యాయామాలు చేసేవారు సరైన ఆహారం తినకపోతే శక్తి లభించదు. దీంతో వ్యాయామంపై ఆసక్తి తగ్గిపోతుంది. కనుక రన్నింగ్ లేదా వాకింగ్ వంటి వ్యాయామాలు చేసేవారు తమ ఆహారం విషయంలోనూ మార్పులు చేసుకోవాల్సి ఉంటుంది. పలు రకాల ఆహారాలను తింటే శక్తి లభించి ఆయా వ్యాయామాలను మరింత ఉత్సాహంగా చేస్తారు. అలాగే కండరాలకు పోషణ కూడా లభిస్తుంది. రన్నింగ్, వాకింగ్ చేసేవారు తినదగిన ఆహారాల్లో బాదంపప్పు మొదటి స్థానంలో ఉంటుందని చెప్పవచ్చు. బాదంపప్పును రోజూ గుప్పెడు మోతాదులో నీటిలో నానబెట్టి వాటిని పొట్టు తీసి తినాలి. ఈ పప్పును రాత్రి నానబెట్టి మరుసటి రోజు ఉదయం తింటే మంచిది. వ్యాయామం చేశాక తింటే కోల్పోయిన శక్తి మళ్లీ వస్తుంది. అలాగే కండరాలు ప్రశాంతంగా మారుతాయి. కండరాల నొప్పులు తగ్గుతాయి. మరుసటి రోజు మరింత ఉత్సాహంగా వ్యాయామం చేస్తారు.

- నారింజ పండ్లు..

బాదంపప్పుల్లో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ ఇ అధికంగా ఉంటాయి. ఇవి కీళ్ల నొప్పులు రాకుండా చూస్తాయి. కండరాలను ఆరోగ్యంగా ఉంచుతాయి. దీంతో ఎంత వాకింగ్ లేదా రన్నింగ్ చేసినా నొప్పులు అనేవి ఉండవు. బాదంపప్పులో ఉండే ప్రోటీన్లు కండరాలు నిర్మాణం అయ్యేలా చేస్తాయి. దీంతో కండరాల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే బాదంలో ఉండే ఫైబర్ బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. జంక్ ఫుడ్ తినకుండా చూస్తుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీని వల్ల జంక్ ఫుడ్ జోలికి వెళ్లరు. ఇలా ఆయా వ్యాయామాలు చేసేవారు బాదంపప్పును తింటే ఎంతో మేలు జరుగుతుంది. అలాగే నారింజ పండ్లను కూడా ఆహారంలో భాగం చేసుకోవాలి. రోజూ ఈ పండ్లను తింటున్నా లేదా వీటి జ్యూస్‌ను తాగుతున్నా కూడా ఫలితం ఉంటుంది. నారింజ పండ్లలో ఉండే విటమిన్ సి కండరాలకు శక్తిని అందిస్తుంది. దీంతో ఉత్సాహంగా ఉంటారు. చురుగ్గా పనిచేస్తారు. నీరసం, అలసట అనేవి రావు.

- చిలగడదుంపలు..

వ్యాయామం చేసేవారు చిలగడదుంపలను కూడా తింటుండాలి. వీటిల్లో పొటాషియం, మెగ్నిషియం అధికంగా ఉంటాయి. ఇవి కండరాలను దృఢంగా, ఆరోగ్యంగా ఉంచుతాయి. కండరాల నొప్పులు తగ్గేందుకు సహాయం చేస్తాయి. కాబట్టి వ్యాయామం చేసేవారు ఈ దుంపలను కూడా కచ్చితంగా తింటుండాలి. అలాగే వారంలో కనీసం 2 సార్లు చేపలను తినాలి. రోజూ వ్యాయామం చేసేవారు తరచూ చేపలను తింటే ప్రోటీన్లను పొందవచ్చు. ఇవి కండరాల నిర్మాణానికి సహాయం చేస్తాయి. కండరాల నొప్పులను తగ్గిస్తాయి. చేపల్లో ఉండే ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు గుండె సంబంధిత సమస్యలు రాకుండా చూస్తాయి. కనుక వ్యాయామాలు చేసేవారు కచ్చితంగా ఈ ఆహారాలను తింటుండాలి. దీంతో నీరసం, అలసట రావు. నొప్పులు ఉండకుండా జాగ్రత్త పడవచ్చు. (నోట్ : ఇంటర్నెట్‌లో మరియు పుస్తకాల ఆధారంగా సేకరించిన సమాచారం ఆధారంగా ఈ వివరాలు మీకు అందించటం జరిగింది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. తదుపరి జరిగే ఎలాంటి పరిణామాలకు 'సత్యమేవ జయతే' బాధ్యత వహించదు.)

# ప్రజావాణిలో ఫిర్యాదుల వెల్లువ



సత్యమేవ జయతే - శేర్లింగంపల్లి

శేర్లింగంపల్లి : శేర్లింగంపల్లి జోన్వ్యాప్తంగా సోమవారం ప్రజావాణి కార్యక్రమం కొనసాగింది. జోనల్ కార్యాలయం తోపాటు షేర్లింగంపల్లి ,చందానగర్ ,యూసుఫ్గూడా ,పటాన్చెరువు సర్కిల్లో అధికారులు ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. కాగా మొత్తం 25 వినతులు అధికారులకు అందాయి .ఇందులో జోనల్ కార్యాలయంలో 15, శేర్లింగంపల్లి సర్కిల్ కార్యాలయంలో 4, యూసఫ్ గూడ సర్కిల్ కార్యాలయంలో 2 ,చందానగర్ సర్కిల్ కార్యాలయంలో 4 చొప్పున వినతులు వచ్చాయి. ఇందులో పట్టణ ప్రణాళిక, పన్ను విభాగం, ఇంజనీరింగ్ కు సంబంధించి సమస్యలను ప్రజలు వినతిపత్రం రూపంలో అందించారు. ఈ సందర్భంగా కమిషనర్ జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన వినతులపై అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు .అత్యంత ప్రాధాన్యతగా భావించి క్షేత్రస్థాయి పరిశీలనలు యుద్ధ ప్రాతిపదికన చేపట్టి తీసుకున్న చర్యలను తిరిగి ప్రజలకు నివేదించాలని జోనల్ కమిషనర్ సూచించారు. ఆయా జోనల్ విభాగాల అధికారులు కూడ ప్రజావాణిలో పాల్గొనారు.

## గాజులరామారం సర్కిల్ పరిధిలో పుట్టగొడుగుల్లా వెలుస్తున్న అక్రమ నిర్మాణాలు.. పట్టించుకోని టౌన్ ప్లానింగ్ అధికారులు



సత్యమేవ జయతే - కుత్బుల్లాపూర్ నియోజకవర్గం
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారాం 25వ సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. కొందరు జి ౦2 అంతస్తుల వరకు మాత్రమే అనుమతులు తీసుకొని ఐదారు అంతస్తులు నిర్మిస్తుండగా, మరికొందరు ఏకంగా మునిసిపాలిటీ నుంచి గాని, హెచ్ఎండీఏ నుంచి గాని ఎటువంటి అనుమతులు పొందకుండానే బహుళ అంతస్తులు నిర్మాణాలు చేపడుతున్నారు. వీటికి సర్కిల్ కు చెందిన కొందరు టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది సహకరిస్తుండటంతోనే అనుమతులు లేని నిర్మాణాలు విచ్చలవిడిగా వెలుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఫలితంగా ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండిపడుతోంది.
అవినీతికి పాల్పడుతున్నారని గ్రేటర్ పరిధిలోని వివిధ సర్కిళ్లలో పనిచేస్తున్న 27 మంది న్యాక్ ఇంజనీర్లను సోమవారం నాడు జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి విధుల్లో నుంచి తొలగించారు. అందులో ముగ్గురు న్యాక్ ఇంజనీర్లు ఒక్క గాజులరామారం సర్కిల్ పరిధిలోనే ఉండటం చూస్తుంటే పట్టణ ప్రణాళిక విభాగంలో ఎంతమేర అవినీతి వేళ్లూనుకుపోయిందో అర్థం చేసుకోవచ్చు. కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలోని మరో ఇద్దరినీ జీహెచ్ఎంసీ కమిషనర్ విధుల్లోంచి విధుల్లోంచి తొలగించడం సంచలనం సృష్టించింది. అయితే అక్రమ నిర్మాణదారులతో కొందరు సిబ్బంది, అధికారులు మిలాఖత్ అవుతూ వారిచ్చే అమ్యామ్యాలకు ఆశపడి ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి . స్థానికులు ఫిర్యాదు చేసినప్పటికీ ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లకుండా బుట్ట దాఖలు చేస్తున్నట్లు తెలుస్తుంది. అదే సమయంలో నిర్మాణదారులు కోర్టుకు వెళ్లి స్టేటస్కోలు, నాట్ టు ఎంటర్ ప్రేయర్ ఆర్డర్లు తెచ్చుకోవాలని సలహాలు ఇస్తూ తమ పదం కదుపుకుంటున్నట్లు విమర్శలున్నాయి.
ఇక మరికొందరికి నిర్మాణం బయటవైపు త్వరగా పనులు పూర్తి చేసుకొని రంగులు వేసుకోవాలని అధికారులు సిబ్బంది సలహాలు ఇస్తున్నట్లు పలువురు పేర్కొంటున్నారు. ఇలా లక్షలాది రూపాయల ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతుండటంతోనే న్యాక్ సిబ్బందిని జీహెచ్ఎంసీ కమిషనర్ విధుల్లోంచి తొలగించినట్లు సమాచారం. అవినీతికి పాల్పడుతున్న అనే ఆరోపణతో న్యాక్ సిబ్బందిని తొలగించినట్లే అక్రమార్కులకు కొమ్ముకాస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారుల పైన చర్యలు తీసుకుంటే బాగుంటుందని సర్వత్ర అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. తద్వారా జీహెచ్ఎంసీకి ఆదాయం కూడా చేకూరుతుందని పలువురు మరోవైపు జీహెచ్ఎంసీ నుంచి ఎటువంటి అనుమతులు ( జీరో పర్మిషన్స్) తీసుకోకుండానే చేపట్టిన నిర్మాణాలతో పాటు, రెసిడెన్షియల్ అనుమతులు తీసుకుని కమర్షియల్ బిల్డింగులను నిర్మిస్తున్న నిర్మాణదారుల నుంచి, అదే సమయంలో జి౦2 అనుమతులతో ఐదారు అంతస్తులు నిర్మిస్తున్న నిర్మాణదారుల పైన కఠిన చర్యలు తీసుకుంటే బాగుంటుందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఆ దిశగా జీహెచ్ఎంసీ కమిషనర్ దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు.

## మెదక్ ఎంపీ జన్మదినోత్సవ వేడుకల్లో పాల్గొన్న బిజెపి మాజీ మండలాధ్యక్షుడు పలుగు గోవర్ధన్ రెడ్డి



సత్యమేవ జయతే - గుమ్మడిదలమెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని గుమ్మడిదల బిజెపి మాజీ మండల అధ్యక్షులు పలుగు గోవర్ధన్ రెడ్డి
సోమవారం తమ పార్టీ నాయకులతో కలిసి జన్మదినోత్సవ వేడుకల్లో పాల్గొని ఆయనకు శాలువాతో సత్కరించి జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు తన వెంట అంజిరెడ్డి తదితరులు ఉన్నారు

## నూతన గృహప్రవేశం మహోత్సవ కార్యక్రమంలో పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి



సత్యమేవ జయతే బినాగల్ గిద్దనాగల్ గిద్ద మండల%ం% గ్రామ ఆప్తులు విజయ్ కుమార్ నూతన గృహప్రవేశ ఆహ్వాన కార్యక్రమంలో పాల్గొన్న పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి మరియు వారి వెంట శ్రీకాంత్ పిఎసిఎస్ చైర్మన్ బసవరాజ్ పాటిల్ గోవిందరావు శ్రీనివాస్ రెడ్డి

# ఎంఎంటీఎస్ రైలులో యువతిపై అత్యాచారయత్నం..

సత్యమేవ జయతే - హైదరాబాద్
హైదరాబాద్ : రాష్ట్రంలో నానాటికి మహిళలపై అఘాయిత్యాలు పెరిగిపోతున్నారు. ప్రతిరోజూ ఏదో ఒకమూలన లైంగికదాడి ఘటలు లేదా హత్యలు వెలుగులోకి వస్తూనే ఉన్నాయి. తాజాగా హైదరాబాద్ పరిధిలో మరో దారుణం చేసుకుంది. ఎంఎంటీఎస్ రైలు బోగీలో ఒంటరిగా ఉన్న యువతిపై ఓ యువకుడు లైంగికదాడికి యత్నించాడు. అతన్ని ప్రతిఘటించిన బాధితురాలు కదులుతున్న రైలులో నుంచి కిందికి దూకేసింది.
ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లాకు చెందిన యువతి (23) మేడ్చల్‌లోని ఓ ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తున్నది. ఈ క్రమంలో సికింద్రాబాద్ నుంచి మేడ్చల్ వెళ్తున్న ఎంఎంటీఎస్ రైలులో మేడ్చల్‌కు బయలుదేరింది. మహిళల కోచ్‌లో ఆమె ఎక్కింది. ఆ బోగీలో ఉన్న మరో ఇద్దరు మహిళలు అల్వాల్ స్టేషన్ దిగిపోయారు. దీంతో బోగీలో ఆమె ఒక్కతే అయిపోయింది. గుర్తించిన ఓ యువకుడు (25) ఆమెపై అఘాయిత్యానికి ప్రయత్నించారు. దీంతో అతని నుంచి తప్పించుకునే క్రమంలో బాధితురాలు కొంపల్లి సమీపంలో రైలు నుంచి బయటకు దూకింది. దీంతో ఆమెకు తీవ్రంగా గాయాలయ్యాయి. స్థానికుల సమాచారంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు.. యువతిని గాంధీ దవాఖానకు తరలించారు. కేసు నమోచేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. దుండగుడి కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయి.



# నోట్లకట్టల వీడియోలను డిలీట్ చేయండి!.. జస్టిస్ యశ్వంత్ వర్మ కేసులో పోలీసులకు రహస్య ఆదేశాలు!

### సాక్ష్యాలు నాశనం చేసే కుట్రగా అనుమానాలు

సత్యమేవ జయతే - న్యూఢిల్లీ
న్యూఢిల్లీ : ఢిల్లీ హైకోర్టు జడ్జి జస్టిస్ యశ్వంత్ వర్మ కేసులో కీలక విషయం వెలుగులోకి వచ్చింది. ఈ నెల 14న జస్టిస్ వర్మ ఇంట్లో అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. మంటలను ఆర్పుతున్న సందర్భంగా పెద్దయెత్తున నోట్ల కట్టలు బయటపడటం సంచలనం సృష్టిస్తున్నది. విశ్వసనీయ సమాచారం ప్రకారం ఆ రోజు అగ్నిప్రమాదంలో జడ్జి ఇంట్లో నోట్ల కట్టలు కాలుతున్న దృశ్యాలను అక్కడ ఉన్న పోలీసులు ఫోన్లలో వీడియో తీశారు. అయితే ఆ వీడియోలను వెంటనే మొబైల్స్ నుంచి తొలగించాలంటూ పోలీస్ ఉన్నతాధికారుల నుంచి సిబ్బందికి ఆదేశాలు వచ్చాయి. ఎంతో ముఖ్యమైన సాక్ష్యంగా పనికివచ్చే వీడియో సాక్ష్యాన్ని డిలీట్ చేయాలంటూ ఆదేశాలు రావడం ఏమిటని పోలీస్ శాఖలో చర్చలు ప్రారంభమయ్యాయి. 'ఆ ఘటనకు సంబంధించిన వీడియోలు మీ ఫోన్‌లో ఉంచుకోవద్దు. వెంటనే డిలీట్ చేయండి. వాటి కాపీలు కూడా తీయవద్దు, ఉంచవద్దు. ఎవరికీ షేర్ చేయవద్దు.' అంటూ తమకు ఆదేశాలు వచ్చినట్టు పోలీస్ శాఖలోని ఒక దిగువ ర్యాంక్ ఉద్యోగి తెలిపారు. కాగా, వర్మ ఇంటికి సమీపంలోని చెత్త కుప్పలో కాలిన 500 రూపాయల నోట్లు లభ్యం కావడం సంచలనంగా వ ా రి ం ది .
౽ ఆ ఆరోపణలు నిజం కాదు
తన ఇంట్లో పెద్దయెత్తున కాలిన నోట్లు లభ్యమయ్యాయని వస్తున్న ఆరోపణలను జస్టిస్ వర్మ కొట్టివేశారు. ఈ మేరకు కేసు విచారణ జరిపిన ఢిల్లీ హైకోర్టు చీఫ్ జస్టిస్ దేవేంద్ర కుమార్‌కు లేఖ రాస్తూ తన ఇంట్లో అగ్నిప్రమాదం తర్వాత తన ఇంటి ప్రాంగణం నుంచి



కానీ, స్టోర్ రూమ్‌లో నుంచి కాని ఎలాంటి కాలిన నోట్లను అధికారులు స్వాధీనం చేసుకోలేదని చెప్పారు.
- నోట్ల కట్టలు నిజమే..
జస్టిస్ వర్మపై ఆరోపణలపై విచారణ జరిపిన ఢిల్లీ హైకోర్టు చీఫ్ జస్టిస్ దేవేంద్ర కుమార్ ఉపాధ్యాయ ఘటనకు సంబంధించిన ఫొటోలు, వీడియోలతో సీజేఐకు నివేదిక పంపారు. జస్టిస్ వర్మ ఇంట్లో నాలుగైదు గోతాంలలో పాక్షికంగా కాలిన నోట్లు లభ్యమైనట్టు తన నివేదికలో పేర్కొన్నారు. లభించిన ప్రాథమిక ఆధారాల మేరకు దీనిపై లోతైన విచారణ జరపాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. కాగా, జస్టిస్ దేవేంద్రకుమార్ నివేదికను సుప్రీం కోర్టు శనివారం సాయంత్రం తన వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసింది. దీనిపై విచారణకు ముగ్గురు జడ్జీలతో ఇప్పటికే కమిటీని ఏర్పాటు చేసింది.

# అక్రమ అరెస్టులు సరికావు. బి సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు.

### బి నర్సాపూర్ పోలీస్ స్టేషన్లో కామారెడ్డి, బోధన్, నిజామాబాద్, మెదక్ ఆశలు.

సత్యమేవ జయతే న్యూస్/ నర్సాపూర్ ఆశ వర్కర్స్ కు బడ్జెట్ లో ఫిక్స్డ్ వేతనం రూ 18,000/ కేటాయించాలని రాష్ట్ర కమిటి పిలుపు మేరకు ఛలో కమిషనరేట్ వెళ్తుండగా అక్రమంగా అరెస్టులు చేయడం ప్రభుత్వానికి తాగదని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు మండిపడారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇప్పుడు జరుగుతున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో ఆశ వర్కర్లకు ఫిక్సుడు వేతనం రూపాయలు రూపాయలు 18,000 / బడ్జెట్ సమావేశాల్లో ప్రకటించే వరకు ఇక్కడి నుంచి కదిలేదే లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు .ఆశ వర్కర్లకు ఇన్సూరెన్స్ 50 లక్షలు వర్తింపచేయాలని, అదనపు పనులకు అదనపు వేతనం ఇవ్వాలని ,పారితోషకం లేని పనులను ఆశ వర్కర్లతో చేయించరాదని ఆశ వర్కర్లపై అధికారుల వేధింపులు ఆపాలని, పిఎఫ్ - ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని ,పండగ సెలవులు, వారాంతపు సెలవుల కు సర్కులర్లు ఇవ్వాలని , ఆశలకు ప పనిభారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు. ఆయనతో పాటు నర్సాపూర్ పోలీస్ స్టేషన్ లో వివిధ జిల్లాల ఆశలు అరెస్టు అయ్యారు.



## ప్రభుత్వ ఆసుపత్రిలో వసతులు కరువు నిండు గర్భిణీలు అవస్థల పాలు పట్టించుకునే నాధుడు లేడు

జోగులాంబ గద్వాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ విభాగం అంటేనేంట్ వర్డ్ కనీస వసతులు కరెంటు లైటింగ్ బాత్రూం ఫ్యాన్లు లేక



ఉక్కపోతతో గర్భిణీ స్త్రీలు తీవ్ర ఇబ్బందుల పాలు అవుతూన్నారు ఫ్యాన్లు లేని కారణంగా ఉక్కపోత తాళలేక గర్భిణీ స్త్రీలకు తమ ఇంటి దగ్గర నుంచి ఫ్యాన్లు తెచ్చుకునే పరిస్థితి చాలా ఇబ్బంది గురవుతున్నారు మరుగుదొడ్లు కూడా లేక పక్క వార్డు రాత్రిపూట పోవడానికి ఇబ్బంది పడుతున్నారు ప్రభుత్వ పెద్దలు గుర్తించి తక్షణమే ఆ వార్డులో ఫ్యాన్లు రిపేర్ చేయించాలని మరుగుదొడ్లు కూడా క్లీన్ చేపించాలని కృష్ణ డిమాండ్ చేశారు

# బీసీ రిజర్వేషన్ అమలయ్యేనా?.. సర్కారు తీరుతో తప్పని న్యాయపరమైన చిక్కులు!

**కాంగ్రెస్ ఇష్టారాజ్యం.. నిబంధనలకు పాతర**

**- సర్వే మొదలు కమిషన్ల వరకు అనేక తప్పులు**

**- గణాంకాలపై స్పష్టత కరువు..**

**నివేదికలన్నీ గోప్యం**

**- అనేక లోపాలతో హడావుడిగా అసెంబ్లీలో బిల్లు**

**- బీసీ కమిషన్ నివేదిక లేకుండానే తెరపైకి చట్టం**

**- బీసీ మేధావుల్లో, కులసంఘాల నేతల్లో తీవ్ర చర్చ**

సత్యమేవ జయతే - హైదరాబాద్

హైదరాబాద్ : బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరించిన వైఖరి చూస్తుంటే, కాశెగడ్డి కావడి గుర్తుకొస్తున్నది. కావడి ద్వారా బరువు మోస్తున్న తండ్రిని చిన్నపిల్లలు, కాశెగడ్డితో తయారుచేసిన కావడితో నీళ్లు మోస్తున్నట్టుగా నటిస్తారు. ఆ కావడితో, పిల్లలు చేసే పనితో ఎలాంటి ప్రయోజనం ఉండబోదు. తండ్రి భారం ఏమాత్రం దిగిపోదు. కాంగ్రెస్ సర్కారు తీరు కూడా అలాగే ఉన్నదని బీసీ మేధావులు ఎద్దేవా చేస్తున్నారు. బీసీలకు 42% రిజర్వేషన్లను అమలు చేయాలనే చిత్తశుద్ధి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్నట్టు కనిపించడం లేదని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఇంటింటి సర్వే మొదలు కమిషన్ల నియామకం, నివేదికలు, ప్రస్తుతం చట్టం రూపకల్పన తీరును చూస్తే ఇలాంటి అభిప్రాయమే కలుగుతున్నదని చెప్తున్నారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అడుగడుగునా పాతరేసిందని, అనేక న్యాయపరమైన సవాళ్లు ఎదరవడమే కాకుండా, తుదకు చట్టమే చెల్లుబాటు కాని దుస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.

ఆదినుంచీ ఇష్టానుసారం

బీసీ రిజర్వేషన్ల స్థిరీకరణ, ఇంటింటి సర్వేపై రేవంత్ సర్కారు ఆదినుంచీ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నది. పేరుకు ఇంటింటి సర్వే అని చెప్పినా రాష్ట్రవ్యాప్తంగా జనాభాగణననే నిర్వహించింది. గణాంకాల సేకరణ చట్టం-2008 ప్రకారం సర్వే నిర్వహించాలంటే కొన్ని నిబంధనలను పాటించాల్సి ఉంటుంది. రిజిస్ట్రార్ ఆఫ్ ఎంక్వయిరీస్ చట్టం-1952 ప్రకారం స్వయం ప్రతిపత్తి కలిగిన కమిషన్‌ను, గణాంకాల సేకరణకు నోడల్ డిపార్ట్‌మెంట్‌ను, నోడల్ ఆఫీసర్‌ను, కమిషన్‌కు సెక్రటరీని నియమించాల్సి ఉంటుంది. నేషనల్ ప్లానింగ్ అండ్ ఇంప్లిమెంటేషన్ డిపార్ట్‌మెంట్, స్టాటిస్టిక్స్ డిపార్ట్‌మెంట్, ఎన్ఎస్ఎస్ఓ తదితర విభాగాల నుంచి రాష్ట్రానికి చెందిన తాజా ఇండ్ల జాబితాను, బ్లాక్‌ల వారీగా రూపొందించిన హౌసింగ్ మ్యాపులను కూడా తీసుకోవాల్సి ఉంటుంది. సర్వే ప్రశ్నావళి రూపకల్పనకు ప్రత్యేకంగా నిపుణుల కమిటీని ఏర్పాటుచేయాల్సి ఉంటుంది. సేకరించిన డాటాను అందుబాటులో ఉన్న ప్రామాణికమైన ఓటర్ జాబితా, ఆధార్ జాబితా, రేషన్‌కార్డులు తదితర వాటితో విశ్లేషించాలి. ప్రజల సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ అవకాశాలకు సంబంధించిన స్థితిగతులపై తులనాత్మక అధ్యాయనం చేయాలి.

తుదకు అన్నింటినీ క్రోడీకరించి, విశ్లేషించి తుది నివేదికను రూపొందించాలి. దీనికి క్యాబినెట్ ఆమోదం పొందాల్సి ఉంటుంది. అప్పుడు మాత్రమే కేంద్ర ప్రభుత్వ ఆమోదంతో ఆ గణాంకాలను ప్రామాణికంగా పరిగణనలోకి తీసుకునే అవకాశముంటుందని న్యాయకోవిదులు, నిపుణులు, బీసీ మేధావులు చెప్తున్నారు. కానీ, రాష్ట్ర ప్రభుత్వం సర్వే బాధ్యతలను ప్రత్యేక కమిషన్‌కు కాకుండా, ప్లానింగ్ డిపార్ట్‌మెంట్‌కు అప్పగించింది. ఈ మేరకు జీవో-18ని విడుదల చేసిన ప్రభుత్వం అందులో స్పష్టమైన వివరాలు పేర్కొనలేదు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర ఇంటింటి సర్వే (సామాజిక, విద్య, ఆర్థిక, ఉపాధి, రాజకీయ, కులాల వారీగా) అని మాత్రమే పేర్కొన్నది. ఎందుకోసం చేస్తున్నారో పేర్కొనలేదు. క్యాబినెట్, ఆపై అసెంబ్లీలో చేసిన తీర్మానాలను మాత్రమే రెఫరెన్స్‌గా ఇచ్చింది. కానీ, సమగ్ర ఇంటింటి సర్వే కోసం బీసీ సంక్షేమ శాఖ మార్చి నెలలో జారీచేసిన జీవో-26ను ఎక్కడా రెఫర్ చేయలేదు.



బీసీ కమిషన్‌కు టీవోఆర్‌లను నిర్దేశిస్తూ జీవోలు విడుదల చేసింది. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు విరుద్ధంగా, బీసీ కమిషన్‌కే బీసీ రాజకీయ రిజర్వేషన్ల స్థిరీకరణ బాధ్యతలను అప్పగించింది. ఆ తరువాత హైకోర్టు స్పష్టమైన ఆదేశాలిచ్చి, అక్షింతలు వేశాకే, నిబంధనల మేరకు డెడికేటెడ్ కమిషన్‌ను ప్రభుత్వం ఏర్పాటుచేసింది. ఇదంతా ప్రభుత్వం చిత్తశుద్ధి లేమికి నిదర్శనమని బీసీ మేధావులు ఆరోపిస్తున్నారు.

- తప్పుల తడకగా సర్వే

కచ్చితమైన లెక్కలు తీయాలంటే తులనాత్మక అధ్యాయనం చేయాలి. అప్పటికే అందుబాటులో ఉన్న గణాంకాలు, కుటుంబాల సమాచారాన్ని క్షేత్రస్థాయిలో క్రాస్‌చెక్ చేసుకుంటూ, వాస్తవమేనని నిర్ధారించుకుంటూ, అదే సమయంలో కొత్త కుటుంబసభ్యుల వివరాలను నమోదు చేస్తుంటారు. సమగ్ర సమాచారాన్ని సేకరిస్తారు. అప్పుడే ఆ డాటాకు కచ్చితత్వంతోపాటు ప్రామాణికత ఉంటుంది. కానీ, రాష్ట్ర ప్రభుత్వం ఇంటింటి సర్వేను అందుకు విరుద్ధంగా నిర్వహించింది. ఎన్యూమరేటర్లకు జనాభా సమాచారాన్ని, సర్వే చేపట్టాల్సిన ఇండ్ల వివరాలను అందజేయలేదు. సర్వే పత్రాలను మాత్రమే ఇచ్చింది. ఎన్యూమరేటర్లే ఇంటింటికీ వెళ్లి ఆయా కుటుంబసభ్యులు చెప్పిన కులం, వృత్తి, ఆస్తులు, ఆదాయ వివరాలను నమోదు చేసుకున్నారు. ఆ వివరాలు సరైనవా? కాదా? అనేది క్షేత్రస్థాయిలోనే కాదు పైస్థాయిలోనూ తెలుసుకున్న దాఖలాల్లేవు. పూర్తిగా గృహ యజమానులు ఇచ్చే సమాచారం మీదనే ఆధారపడి వివరాలు సేకరించారు. ఆ తరువాత ప్రభుత్వం సర్వే నివేదికను ప్రకటించింది.

రాష్ట్రంలో మొత్తం జనాభా 3.7 కోట్ల మంది కాగా, వారిలో 16 లక్షల మంది (3.1%) సర్వేలో పాల్గొనలేదని, మిగతా 3.54 కోట్ల మంది వివరాలను సేకరించినట్టు నివేదించింది. అందులో బీసీలు 46.25%, ముస్లిం బీసీలు 10.08%, ఓసీలు 15.79%, ఎస్టీలు 10.45% ఉన్నట్టు నిర్ధారించింది. కానీ పట్టణ జనాభా, గ్రామీణ జనాభా, వృద్ధులు, యువకులు, విద్యార్థులు, దివ్యాంగులు.. ఇలా క్యాటగిరీల వారీగా వివరాలను స్థూలంగానైనా ప్రకటించలేదు. జిల్లాల వారీగా కూడా గణాంకాలను వెల్లడించలేదు. కేవలం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గణాంకాలే వెల్లడించి, అసెంబ్లీలో తీర్మానం చేసింది. సర్వే గణాంకాలన్నీ అసంబద్ధంగా ఉన్నాయని, సాధికారత లేకుండా పోయిందని బీసీ మేధావులు, సామాజికవేత్తలు ఆరోపించారు. విమర్శలు రావడంతో ప్రభుత్వం రీసర్వే నిర్వహించి, మరో 21 వేల కుటుంబాల వివరాలు సేకరించింది. ఇప్పటికీ కులాలు, ఉపకులాల వారీగా జనాభా లెక్కలను ప్రకటించలేదు. కేవలం స్థూలంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ, మైనార్టీ వర్గాల గణాంకాలనే బయటపెట్టింది.

- డెడికేటెడ్ కమిషన్ నివేదిక గోప్యం

స్థానిక సంస్థల్లో ఎస్సీ, ఎస్టీలకు మాత్రమే రాజ్యాంగపరమైన రిజర్వేషన్లు ఉన్నాయి. బీసీలకు లేవు. ఆర్టికల్స్ 243-డీ(6), 243-టీ(6) ప్రకారం మాత్రమే ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు తమ ఇష్టానుసారం బీసీ రిజర్వేషన్లు కలిస్తూ వస్తున్నాయి. దీనిని పలువురు సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. ఆ పిటిషన్‌ను విచారించిన ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం 2010లో కీలకమైన తీర్పు ఇచ్చింది. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల స్థిరీకరణకు ఆర్టికల్-340 ద్వారా డెడికేటెడ్ కమిషన్‌ను ఏర్పాటుచేయాలని, ఆ కమిషన్ మాత్రమే ఆయా వర్గాల రాజకీయ వెనుకబాటుతనాన్ని గ్రామస్థాయిలో, శాస్త్రీయపద్ధతిలో స్వతంత్రంగా అధ్యయనం చేయాలని, ఆపై మొత్తం రిజర్వేషన్లు 50% మించకుండా ఓబీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తూ సిఫారసులు చేయాలని నిర్దేశించింది. డెడికేటెడ్ కమిషన్ సిఫారసులు లేకుండా ఎట్టిపరిస్థితుల్లోనూ బీసీలకు రిజర్వేషన్లను కల్పించవద్దని తేల్చిచెప్పింది.

ట్రిపుల్‌టీ పేరిట మార్గదర్శకాలు జారీ చేసింది. కానీ ప్రభుత్వం తొలుత డెడికేటెడ్ కమిషన్‌ను ఏర్పాటు చేయకుండానే సర్వేకు సన్నాహాలు చేసింది. దీంతో పలువురు హైకోర్టును ఆశ్రయించారు. కోర్టు అక్షింతలు వేసిన అనంతరమే రాష్ట్ర ప్రభుత్వం బూసాని వెంకటేశ్వరరావు చైర్మన్‌గా డెడికేటెడ్ కమిషన్‌ను ఏర్పాటుచేసింది. ప్రభుత్వం కులగణన వివరాలను ఫిబ్రవరి 4న అసెంబ్లీ వేదికగా ప్రకటించింది. ఆ నివేదికను డెడికేటెడ్ కమిషన్‌కు ప్రభుత్వం అందజేయడం, రోజుల వ్యవధిలోనే కమిషన్ సైతం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లను స్థిరీకరించడం జరిగిపోయింది. ఆ నివేదికను డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ వెంకటేశ్వర్లు ప్రభుత్వానికి సమర్పించారు. డెడికేటెడ్ కమిషన్ బీసీలకు ఏ మేరకు రిజర్వేషన్లను ఖరారు చేసిందో బహిర్గతం చేయలేదు. కమిషన్ నివేదిక సమర్పణ తరువాత ఫిబ్రవరి 16 నుంచి 28 వరకు ప్రభుత్వం రీసర్వే చేపట్టింది. అనంతరం క్రోడీకరణ గణాంకాలను కమిషన్‌కు అందించిందా? లేదా? అనే దానిపై స్పష్టత లేదు.

- బీసీ కమిషన్ నివేదిక లేకుండానే చట్టం!

బీసీలకు విద్య, ఉపాధి, ఉద్యోగ రంగాల్లో 42% రిజర్వేషన్లను కల్పిస్తూ ప్రభుత్వం తాజాగా చేసిన చట్టం సైతం లోపభూయిష్టంగానే ఉన్నదని బీసీ మేధావులు, న్యాయకోవిదులు అభిప్రాయపడుతున్నారు. జాతీయస్థాయిలో 1993లో బీసీ కమిషన్‌ను ఏర్పాటు చేస్తూ చట్టం చేశారు. ఆ చట్టాన్ని దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు యథాతథంగా అమలు చేసేందుకు చట్టాలను రూపొందించుకున్నాయి. రాష్ట్రస్థాయిలో రాష్ట్ర బీసీ కమిషన్లను ఏర్పాటు చేసుకున్నాయి. బీసీ కమిషన్లు చేయాల్సిన విధుల్లో ముఖ్యమైనవి.. ఓబీసీ వర్గాల రాజకీయ, ఆర్థిక స్థితిగతులపై అధ్యయనం చేయడం. మండల్ కమిషన్ సిఫారసుల మేరకు బీసీలకు విద్య, ఉద్యోగ రంగాల్లో అమలు చేస్తున్న 27% రిజర్వేషన్లను పర్యవేక్షించడం, సమీక్షించడం.

బీసీ కులాల జాబితాల్లో, గ్రూపుల్లో ఒక కులాన్ని చేర్చడం, లేదంటే తొలగించడానికి సంబంధించి ఎప్పటికప్పుడు ప్రభుత్వాలకు సిఫారసులు చేయడం. కానీ, బీసీ కమిషన్ నివేదిక లేకుండానే బీసీలకు విద్య, ఉపాధి, ఉద్యోగ రంగాల్లో 42% రిజర్వేషన్లను కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం చట్టం చేయడం కొసమెరుపు. విద్య, ఉపాధి, ఉద్యోగ రిజర్వేషన్ల కల్పనకు డెడికేటెడ్ కమిషన్ అధ్యయనం చేసి సిఫారసులు చేసేందుకు అధికారాలు లేవు. ప్రభుత్వం ఆ మేరకు డెడికేటెడ్ కమిషన్‌కు మార్గదర్శకాలు జారీ చేయకపోవడం గమనార్హం. అయినప్పటికీ, డెడికేటెడ్ కమిషన్ నివేదికనే ప్రామాణికంగా తీసుకుని చట్టాన్ని రూపొందించడం ప్రభుత్వ చిత్తశుద్ధిలేమికి దర్పణం పడుతున్నది. ప్రభుత్వ విధానాలతో మొత్తం గందగోళంగా మారింది.

- సర్కారు తీరుతో న్యాయచిక్కులు తప్పవా?

రాష్ట్ర ప్రభుత్వం అనుసరించిన విధానాలు, జారీచేసిన మార్గదర్శకాలు, ఉత్తర్వులతో బీసీ రిజర్వేషన్ల చట్టాలకు న్యాయచిక్కులు తప్పవని బీసీ మేధావివర్గాలు, న్యాయకోవిదులు హెచ్చరిస్తున్నారు. సుప్రీంకోర్టు గతంలో విధించిన 50% కోటా పరిమితి సంగతేమో కానీ, సర్వే గణాంకాలే ప్రామాణికత లేకుండా పోయాయని వివరిస్తున్నారు. మహారాష్ట్ర ప్రభుత్వం ట్రిపుల్‌టెస్ట్ మార్గదర్శకాలకు విరుద్ధంగా డెడికేటెడ్ కమిషన్‌ను కాదని, డాటా సేకరణ బాధ్యతలను పంచాయతీరాజ్ డిపార్ట్‌మెంట్‌కు అప్పగించింది. సుప్రీంకోర్టు అడ్డుచెప్పడంతో మళ్లీ కమిషన్ ద్వారానే చేయించింది. కమిషన్లు కాకుండా ప్రభుత్వం సేకరించే డాటాకు సాధికారత ఉండబోదని, ప్రస్తుత సర్వే గణాంకాలు కూడా అటకెక్కే పరిస్థితి ఉన్నదని న్యాయనిపుణులు, బీసీ మేధావులు చెప్తున్నారు. న్యాయసమీక్ష ఎదుట నిలబడే అవకాశమే లేదని అంటున్నారు. మొత్తంగా రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల అమలు మళ్లీ మొదటికి వచ్చే పరిస్థితి నెలకొన్నదని స్పష్టంచేస్తున్నారు. ఇవన్నీ తెలిసినా ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే లోపభూయిష్టంగా, అశాస్త్రీయ పద్ధతిలో బీసీ రిజర్వేషన్ల చట్టం చేసిందని బీసీ మేధావులు విమర్శిస్తున్నారు. చట్టం చేసి చేతులు దులుపుకోవాలనే ఆసక్తే తప్ప మరేమీ కాదని మండిపడుతున్నారు.

# పుంటి కూర.. గోంగూర.. ఎలా పిలిచినా.. ఈ కూరను తింటే లాభాలు బోలెడు..!

సత్యమేవ జయతే - ఆరోగ్య చిట్కాలు

పుంటి కూర.. దీన్నే గోంగూర అని కూడా అంటారు. మనకు ఏ సీజన్‌లో అయినా సరే గోంగూర ఎక్కువగానే లభిస్తుంది. ముఖ్యంగా వేసవిలో పుల్ల పుల్లగా ఉండే పుంటి కూరను తింటే వచ్చే మజాయే వేరు. దీంతో పప్పు, పచ్చడి, పులుసు వంటివి చేసి తింటారు. అన్నంలో ఈ కూరలను వేసి కలిపి నెయ్యితో తింటే రుచి అదిరిపోతుంది. పుంటి కూర పప్పు లేదా పచ్చడి సూపర్‌గా ఉంటాయి. అయితే ఆరోగ్య పరంగా చూస్తే ఈ కూర మనకు అనేక లాభాలను అందిస్తుంది. పుంటి కూరను తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. దీంట్లో అనేక పోషకాలు ఉంటాయి. పుంటి కూరలో ఐరన్ అధికంగా ఉంటుంది. కనుక రక్తహీనత ఉన్నవారు పుంటి కూరను తింటే రక్తం బాగా తయారవుతుంది. రక్తహీనత నుంచి బయట పడవచ్చు. హిమోగ్లోబిన్ శాతం కూడా పెరుగుతుంది.

ఎముకలు బలంగా..

పుంటి కూరలో క్యాల్షియం, ఐరన్, విటమిన్ ఎ, సి, రైబోఫ్లేవిన్, ఫోలిక్ యాసిడ్ అధికంగా ఉంటాయి. పుంటి కూరలో ఉండే క్యాల్షియం ఎముకలను బలంగా మారుస్తుంది. ఈ కూరలో ఉండే విటమిన్ ఎ కంటి చూపును మెరుగు పరుస్తుంది. దీంతో కంటి సమస్యలు తగ్గుతాయి. పుంటి కూరలో ఉండే ఫోలిక్ యాసిడ్ గర్భిణీలకు ఎంతో మేలు చేస్తుంది. ఈ కూరలో పీచు కూడా అధికంగానే ఉంటుంది. ఇది జీర్ణ సమస్యలను తగ్గిస్తుంది. గ్యాస్, అసిడిటీ, కడుపు ఉబ్బరం, మలబద్ధకం నుంచి బయట పడవచ్చు. పుంటి కూరలో రెండు రకాలు ఉంటాయి. ఒకటి తెల్లది కాగా మరొకటి ఎర్రది. ఎర్రని పుంటి కూరను మనం తరచూ వంటల్లో వాడుతాం. తెల్లని పుంటి కూరతో నిల్వ పచ్చడి పెడుతుంటారు. ఇది టేస్ట్‌లో అదిరిపోతుంది.



- గాయాలు, పుండ్లకు..

గాయాలు, పుండ్లను తగ్గించడంలోనూ పుంటి కూర పనిచేస్తుంది. వాటిపైన ఈ ఆకులను ఆముదంతో వేడి చేసి కట్టులా కడుతుంటే అవి త్వరగా మానుతాయి. గడ్డలు ఉంటే కరిగిపోతాయి. దీంతోపాటు నొప్పులు, వాపుల నుంచి కూడా ఉపశమనం లభిస్తుంది. పుంటి కూరలో విటమిన్ ఎ అధికంగా ఉంటుంది. అందువల్ల ఈ కూరను తరచూ తింటే రేచీకటి తగ్గుతుంది. కళ్లు స్పష్టంగా కనిపిస్తాయి. దృష్టి దోషంతో బాధపడేవారు తరచూ పుంటి కూరను తింటే మేలు జరుగుతుంది. అలాగే పుంటి కూర మొక్క పూలను దంచి రసం తీసి దాన్ని వడ కట్టి అందులో అర కప్పు పాలు కలిపి ఉదయం, సాయంత్రం రెండు పూటలా సేవించాలి. దీంతో కూడా రేచీకటి సమస్య తగ్గుతుంది. కంటి చూపు పెరుగుతుంది.

- విరేచనాలు తగ్గేందుకు..

బోదకాలు తగ్గడానికి శరీరంలో వాపులు తీయడానికి గోంగూర, వేపాకు కలిపి నూరి ఆ పదార్థాన్ని పట్టించాలి. విరేచనాలు అధికంగా అవుతుంటే తెల్ల పుంటి కూర నుంచి తీసిన జిగురును నీటిలో కలిపి తాగితే కట్టుకుంటాయి. మిరపకాయలు వేయకుండా ఉప్పులో ఊరవేసిన పుంటి కూరను అన్నంతో తిన్నా విరేచనాలు తగ్గిపోతాయి. దగ్గు, ఆయాసం తుమ్ములతో ఇబ్బంది పడేవారు ఈ కూరను ఏదో విధంగా తింటే స్వస్థత కలుగుఉంది. దగ్గు ఆయాసం తుమ్ములతో బాధపడే వారికి చాలామేలు చేస్తుంది. శరీరంలో నీరు చేరినప్పుడు ఈ ఆకు కూర పథ్యం చాలా మంచిది. పుంటి కూర మలబద్ధకాన్ని, రేచీకటిని తొలగిస్తుంది. శరీరంలో వేడి ఎక్కువగా ఉన్నవారు, వాతం చేసిన వారు పుంటి కూరను తినకూడదు.

(నోట్ : ఇంటర్నెట్‌లో మరియు పుస్తకాల ఆధారంగా సేకరించిన సమాచారం ఆధారంగా ఈ వివరాలు మీకు అందించటం జరిగింది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. తదుపరి జరిగే ఎలాంటి పరిణామాలకు 'సత్యమేవ జయతే' బాధ్యత వహించదు.)

## మోమిన్ పేట్ మండలం కేసారం గ్రామాల్లో ప్రభుత్వ ఫారెస్ట్ భూములలో సాగులో ఉన్నా పేదలకు ప్రభుత్వం పట్టాలు ఇవ్వాలి.......

సత్యమేవ జయతే. వికారాబాద్ జిల్లా.. మంచినీళ్ళ సమస్యలు పరిష్కరించాలి ఉపాధి కూలీలకు పెండింగ్ డబ్బులు వెంటనే విడుదల చేయాలి యూత్ బిల్డింగ్, కమ్యూనిటీ హాల్, లైబ్రరీలకు ప్రభుత్వం భవనాలు మంజూరు చెయ్యాలిపల్లే దవాఖాన మరమత్తులు చెయ్యాలి రైతులకు దారి ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నా హిలాక్ వెంచార్ 9బ్రాంచి యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలి. ప్రజల సమస్యలు పట్టించుకోని మండలదీకరులు జిల్లా కలెక్టర్ సోమవారం నాడు కేసరం గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రజా సమస్యలతో కూడిన మెమొరాండం గ్రామ యువజన సంఘం నాయకులు సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్ బృందం తో కలిసి మండల తహసీల్దార్ గారికి మెమొరాండం ఇవ్వడం జరిగింది. సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారం చేస్తామని తహసీల్దార్ అన్నారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్ మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న రైతుల భూ సమస్యను వెంటనే ప్రభుత్వం పరిష్కారం చెయ్యాలనీ,రైతులు పంటపొలాలకు చెరువు వగులకు పోకుండా దారులు మూసేసి ఇబ్బందులు పెడుతున్నా హెలక్ వెంచర్ పై ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని, పెండింగ్ లో ఉన్న ఉపాధి కూలీలకు డబ్బులు ఇవ్వాలి. పల్లే దవాఖాన మరమత్తులు చెయ్యాలి రెగ్యులర్ డాక్టర్ ను నియమించాలి యూత్, కమ్యూనిటీ హాల్ లైబ్రరీలు నిర్మించాలి. విద్యార్థులకు యువకులకు అటవస్తులు సమకూర్చాలి. కరెంటు, వాటర్ సౌకర్యం, విధి లైట్స్ ఏర్పాట్లు చెయ్యాలి గ్రామాల్లో అదనపు ట్రాన్స్ ఫార్మర్స్ 3ఏర్పాట్లు చెయ్యాలి. గ్రామం చుట్టూ ఉన్న ప్రభుత్వ భూముల కబ్జాలకు పాల్పడుతున్న వెంచర్లపై చర్యలు తీసుకొని, ప్రభుత్వం భూములు పేదలకు పంచాలి. ప్రతి వార్డులో, ప్రతి గల్లీలో సీసీ రోడ్స్.అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మించాలి. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 6గ్యారేంటిలను అన్నివర్గాల ప్రజలకు పక్కాగా అమలు చెయ్యాలి. అందుకు రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ సవరించి పెంచాలని, భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఎం పార్టీగా,యువజన సంఘంలుగా ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాము. పై సమస్యలు పరిష్కరించానిచో మండల, జిల్లా ఆఫీసుల ముందు నిరాహార దీక్షలు చేపడుతమన్నారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం ముఖ్య నాయకులు ఆనందం, స్టాలిన్, మహేందర్, రమేష్, శ్రీకాంత్, అరుణ్ కుమార్, కృష్ణ, భాగ్యరాజ్,తదితరులు పాల్గొన్నారు.

## మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల్లో స్వామి వారి కళ్యాణం...



సత్యమేవ జయతే - గుమ్మడిదలగుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో సోమవారం స్వామివారి కల్యాణోత్సవాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై స్వామి వారి కల్యాణాన్ని తిలకించి కృపకు పాత్రులు అయ్యారు సిజిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్న ప్రసాదాలను వచ్చిన భక్తులందరు స్వీకరించారు అనంతరం గుమ్మడిదల దేవాలయ యాదవ సంఘం సభ్యులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ని శాల్వాలతో సత్కరించారు స్వామివారి కల్యాణోత్సవాన్ని తిలకించడానికి భారీ సంఖ్యలో భక్తులు హాజరై తీర్థప్రసాదాలు తీసుకొని కృపకు పాత్రులు అయ్యారు.

## అంగన్ వాడి భవనమ్ శిలాఫలకం కూలి మృతి..



సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా... కులకచ్చర్ల మండలం అల్లాపూర్ తండాకు చెందిన లక్ష్మణ్ కుమారుడు మూడున్నర సంవత్సరాల వయసు గల సాయి అంగన్ వాడి భవనం కు ఉన్న శిలాఫలకం కూలి మరణించడం జరిగింది

పరిగి ప్రభుత్వాసుపత్రిలో వారి కుటుంబాన్ని పరామర్శించిన పరిగి మాజీ శాసనసభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారులు నిర్లక్ష్యం వలన నిండు ప్రాణం పోయిందని ఈ సంఘటనపై ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని పసిపిల్లల ప్రాణాలతో చెలగాటమాడవద్దని తెలియజేశారు మృతుడి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు పరామర్శించిన వారిలో పరిగి మండల అధ్యక్షులు ఆర్ ఆంజనేయులు సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి ఉన్నారు

## శ్రీశ్రీశ్రీ పలుకుమీది పోచమ్మ బ్రహ్మోత్సవాలు పాల్గొన్న కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్.



సత్యమేవ జయతే/హత్నూర :

హత్నూర మండలం షేర్ ఖాన్ పల్లి గ్రామ వారులోని శ్రీశ్రీశ్రీ పలుగు మీది నల్ల పోచమ్మ దేవస్థానంలో బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ బ్రహ్మోత్సవాలకు ముఖ్యులుగా కాటా సుధా శ్రీనివాస్ గౌడ్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేశారు. ఈ సందర్భంగా ప్రజలు అష్ట ఐశ్వర్యాలతో జీవించాలని మొక్కుకున్నారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆమెను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. వారి వెంట ఆలయ కమిటి సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వ్యభిచారం నిర్వహిస్తున్న కానిస్టేబుల్ అరెస్టు



సత్యమేవ జయతే-ఆంధ్రప్రదేశ్ శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురం పట్టణం లో ఓ కానిస్టేబుల్ సులువుగా డబ్బులు సంపాదించేందుకు వ్యభిచారగృహాన్ని నిర్వహిస్తూ పోలీసులకు పట్టుబడ్డాడు. వివరాలు...హిందూపురం రెండవ పట్టణ పోలీసు స్టేషన్ పరిధి మోడల్ కాలని లో వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు పోలీసులకు సమాచారం ఇచ్చారు.

దీంతో రెండవ పట్టణ సీఐ కరీం తన సిబ్బందితో దాడి చేసి కానిస్టేబుల్ పురుషోత్తం, ఓ మహిళ ను అరెస్టు చేశారు.

గతంలో కూడా ఇదే కానిస్టేబుల్ వ్యభిచారం నిర్వహిస్తు సస్పెండ్ కూడా అయ్యాడు.

తిరిగి విధులోకి చేరి రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ విధులు నిర్వహిస్తు ఇటీవలే మడకశిర కు బదిలీ అయ్యాడు..

## ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలి...



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా.. ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలి అని అదనపు కలెక్టర్ సుదీర్ కుమార్ అన్నారు సోమవారం 16 మందికి ఉద్యోగ నియామక పత్రాలను ఇచ్చారు. పంచాయతీ రాజ్ శాఖ లో ఖాళీలు లేక దీర్ఘకాళ్లగా ఉద్యోగ నియామక పత్రాలు చెప్పటలేదని అన్నారు సీఎం రేవంత్ రెడ్డి మంత్రి సీత్తక్క చొరవ తీసుకొని పోస్ట్ లను మంజూరు చేసి దాని ఆయన పేర్కొన్నారు.

## 26న 148 వాహనల వేలం...



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా. వికారాబాద్ జిల్లా లో ఈనేల 26 న జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రం లో గుర్తు తెలియని 148 వాహనలకు వేల%శీ% వేయనున్నట్లు జిల్లా ఎస్. పి. కే. నారాయణ రెడ్డి తెలిపారు. ఈ వాహనాల లో ఏదైనా వాహనం పై ఎవరికీ అభ్యతరం ఉంటే ఆసక్తి గల వారు జిల్లా ఎస్ పి కార్యాలయం లో దరకాస్తూ చేసుకో వాలని సూచించారు...

## ప్రజా వాణి కి 116 పిర్యాదులు...కలెక్టర్ ప్రతీక్ జైన్...



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా.. వికారాబాద్ లో జరిగిన ప్రజావాణి కి 116 పిర్యాదు లు వచ్చాయని కలెక్టర్ తెలిపారు జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కి వచ్చే పిర్యాదు లను వెంటనే పరిష్కార%శీ% చేయాలనీ ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో అని శాఖ ల అధికారులకు ఆదేశాలు ఇచ్చారు..

# ఎకరానికి 50 వేల పంట నష్టం చెల్లించాలి.

**సిఎం,వ్యవసాయశాఖ మంత్రి అసెంబ్లీలో ప్రకటించాలి.**

**బిజెపి ఎమ్మెల్యే దమ్ముంటే ప్రధానితో మాట్లాడాలి**

**విపత్తుగా ప్రకటించాలని డిమాండ్**

**- డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు**



సత్యమేవ జయతే - సిర్పూర్ కాగజ్నగర్ సిర్పూర్ కాగజ్నగర్ : ఇటీవల సంభవించిన అకాల వర్షం మరియు గాలి తుఫాన్ వల్ల రాష్ట్ర వ్యాప్తంగా వేల ఎకరాల పంట నష్టం జరిగిందని ,రైతులంతా తీవ్రమైన దుఃఖంలో ఉన్నారని, పంట కోల్పోయిన రైతులందరికి ఎకరానికి 50 వేల చొప్పున పంట నష్టం చెల్లించాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు.
ఈస్గాం ప్రాంతంలోని క్యాంప్ 7,8 లో ప్రవీణ్ కుమార్ పర్యటించి పంటలు,శిథిలమైపోయిన ఇళ్లను బాధిత కుటుంబాలను కలిశారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,
వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పంట నష్టపోయిన రైతులకు ఇప్పటివరకు ఎలాంటి ఎక్సగ్రెషియ ప్రకటన చేయకపోవడం రైతుల మీద వారికున్న చిన్నచూపుకు నిదర్శనమన్నారు. రైతులంటే రేవంత్ సర్కార్ కు ఎందెకింత చులకన భావం అని ప్రశ్నించారు.
స్థానిక బిజెపి ఎమ్మెల్యే వచ్చి ఫోటోలు దిగి వెళ్లారని ఎద్దేవా చేశారు. నిజంగా ఆయనకు రైతులపై ప్రేమ ఉంటే ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన కింద రైతులందరిని రిజిస్ట్రేషన్ చేయించి ఎందుకు సాయం చేయడం లేదన్నారు. అవసరమైతే తమ సొంత పార్టీ ప్రధాని మోడీనితో మాట్లాడి రైతులను ఆదుకోవాలని సూచించారు.
నాలుగు రోజుల నుండి ఇక్కడి ప్రజలు బాధపడుతుంటే ఎందుకు అసెంబ్లీలో మాట్లాడలేదని, ప్రభుత్వాన్ని ఎందుకు నిలదీయలేదని ఆయన అడిగారు.
బెంగాలీ ప్రజల ఓట్లతో గెలిచిన హరీష్ బాబు, ఇపుడు వారిని పట్టించుకోవడం లేదన్నారు. స్థానిక అధికారులతో మాట్లాడి ఎందుకు సర్వే చేయించడంలేదని నిలదీశారు.
తుఫాన్ సంభవించి నాలుగు రోజులు గడిచినా ఇప్పటికీ చాలా గ్రామాలకు విద్యుత్ సరఫరా పునరుద్ధరణ జరగలేదని పేర్కొన్నారు. సరిపడ విద్యుత్ సిబ్బంది లేక విద్యుత్ సరఫరా ఆలస్యం అవుతుందని అనుమానం వ్యక్తం చేశారు. స్థానిక ఇంజనీర్ తో మాట్లాడి పనులు వేగవంతం చేయాలని కోరారు.
ధ్వంసమైన ఇళ్లను సందర్శించి బాధితులతో మాట్లాడి అక్కడి పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. స్థానిక అధికారులు వెంటనే సర్వే నిర్వహించి బాధితులకు న్యాయం చేసేలా చర్యలు చేపట్టాలన్నారు.
ఇళ్లు కోల్పోయిన వారికి ఇళ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు.
ఇందిరమ్మ ఇండ్ల పథకానికి అర్హులుగా ప్రకటించాలన్నారు.
నష్టాన్ని లెక్కించి అవసరమైతే దీన్ని విపత్తుగా ప్రకటించి,ప్రత్యేక నిధులతో ఈ ప్రాంతాల అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు లెండుగురె శ్యాం రావు,రాజ్ కుమార్ యాదవ్,కాశపాక రాజు,అనూప్,నిత్యానంద్,గోకుల్,బీనా,రింకు తదితరులు పాల్గొన్నారు.

## టెన్త్ పేపర్ లీకేజీ ఘటనలో ట్విస్ట్.. ప్రశ్నాపత్రం బయటకు ఎలా వచ్చిందంటే?

సత్యమేవ జయతే - నల్గొండ నల్గొండ : పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభమైన తొలిరోజు 10 నిమిషాలకే తెలుగు ప్రశ్నాపత్రం సోషల్ మీడియాలో ప్రత్యక్షమైన సంగతి తెలిసిందే. ఈ కేసులో నల్గొండ జిల్లా పోలీసులు, విద్యాశాఖ అధికారులు విచారణ చేపట్టగా షాకింగ్ విషయాలు వెల్లడైనాయి. అసలు ఈ రోజు ఏం జరిగింది అనే విషయం..తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతి పబ్లిక్ పరీక్షలు మార్చి 21 నుంచి ప్రారంభమైన సంగతి తెలిసిందే. అయితే తొలి పరీక్ష రోజే.. ఎగ్జాం ప్రారంభమైన 10 నిమిషాలకే తెలుగు ప్రశ్నపత్రం సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టడం రాష్ట్రంలో హాట్ టాపిక్‌గా మారింది. ఈ లీకేజ్ వ్యవహారంపై పోలీసులు ముమ్మర దర్యాప్తు చేపట్టారు. నకిరేకల్ గురుకుల పాఠశాలలో తెలుగు ప్రశ్నపత్రం లీకైనట్లు అధికారులు ఇప్పటికే గుర్తించారు కూడా. అధికారుల నిర్లక్ష్యమే ఇందుకు కారణమని తొలుత తేల్చినా.. పోలీసులు విద్యాశాఖ అధికారులు పకడ్బందీగా చర్యలు తీసుకున్నప్పటికీ పరీక్ష సెంటర్లోకి ఫోన్ ఎలా వచ్చిందనే దానిపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు.
ఈ ఘటనలో ఇద్దరు అధికారులను విధుల నుంచి తొలగించారు. పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ గోపాల్‌ను, డిపార్ట్‌మెంటల్ అధికారి రామ్మోహన్‌రెడ్డిని సస్పెండ్ చేశారు. పరీక్ష కేంద్రం ఇన్విజిలేటర్‌గా ఉన్న టీజీటీ సుధారాణిని కూడా సస్పెండ్ చేశారు. అంతేకాకుండా ప్రశ్నాపత్రం ఇచ్చిన విద్యార్థిని కూడా డీబార్ చేశారు. ఇప్పటికే ప్రశ్నపత్రం లీక్ కేసులో ఆరుగురు నిందితులను అరెస్టు చేశారు. నిందితుల్లో ఓ బాలుడు, జిరాక్స్ కేంద్రం నిర్వాహకుడు ఉన్నారు.
**అసలారోజు ఏం జరిగిందంటే..**




పరీక్ష జరుగుతున్న గది వద్దకు బాలుడు గోడ దూకి వచ్చినట్లు తెలుస్తుంది. అనంతరం విద్యార్థి పరీక్ష రాస్తుండగా కిటికీలో నుంచి ప్రశ్నపత్రం ఫొటో తీసి, అనంతరం ఈ ప్రశ్నపత్రం కాపీని ఆ బాలుడు జిరాక్స్ కేంద్రంలో ఇచ్చినట్లు సమాచారం. ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితుల నుంచి 5 సెల్‌ఫోన్లు, జిరాక్స్ యంత్రం, కంప్యూటర్ స్వాధీనం చేసుకున్నారు. మరోవైపు తన ప్రమేయం లేకపోయినా డిబార్ చేశారని బాధిత విద్యార్థి ఆవేదన వ్యక్తం చేశాడు. తనకు పరీక్షలు రాసే అవకాశం ఇవ్వాలని, తానేం తప్పుచేశానని లబోదిబోమని విలపిస్తున్నాడు.

## ఆర్డర్ పెట్టిన రోజే డెలివరీ.. హైదరాబాద్ లో ఈ కామర్స్ సరికొత్త సేవలు

ఆన్ లైన్ ఆర్డర్ పెట్టి రోజులకొద్దీ వెయిట్ చేయాల్సిన అవసరం లేదు. నగరంలో ఈ కామర్స్ రంగం కొత్త రకం సేవలకు ముందుకొచ్చింది. ఆర్డర్ పెట్టిన రోజే వస్తువులను డెలివరీ చేసేందుకు కొత్తగా షిప్ రాకెట్ సంస్థ తమ సేవలను విస్తరించనుంది. దీని లాంచింగ్ తో ఇక ఈ కామర్స్ రంగంలో కొత్త ఊపు మొదలైంది.
%ణవశ్రీఅజవతీఎ ూవతీజఅఎవం%: ఆర్డర్ పెట్టిన రోజే డెలివరీ.. హైదరాబాద్ లో ఈ కామర్స్ సరికొత్త సేవలు
%ూఎవ ఖఎ ణవశ్రీఅజవతీఎ ూష్ట్రఅజూ =శీఎఎవ్
ూవతీజఅఎవం
ఖీశీశ్రీశ్రీశీష బం
స్రశీస్త్రశ్రీవ-అవఎం-అశీఅ
దీష్టుఋఋఅఅ
దీష్టుఋఋఅఅ ఎ ఖజూాఝ్వస శీఅ: మీుతీ 24, 2025 ఎ
10:24ూవీ
%భారతదేశంలో అతిపెద్ద ఈ-కామర్స్ ఎనేబుల్‌మెంట్ ప్లాట్‌ఫామ్‌లలో ఒకటైన షిప్‌రాకెట్, హైదరాబాద్‌లో సేమ్ డే డెలివరీ (ఎస్‌డీడీ) సేవలను ప్రారంభించింది. ఈ సేవల ద్వారా వేగవంతమైన డెలివరీలను అందరికీ అందుబాటులోకి తీసుకొచ్చేందుకు షిప్‌రాకెట్ కృషి చేస్తోంది.
సాంప్రదాయకంగా వేగవంతమైన డెలివరీ సేవలు పెద్ద ఈ-కామర్స్ బ్రాండ్‌లకు మాత్రమే అందుబాటులో ఉండగా, ఈ సేవలను చిన్న, మధ్య తరగతి వ్యాపారాలు (ఎంఎస్‌ఎంఈలు) కూడా అందిపుచ్చుకునేలా చేయడం ద్వారా షిప్‌రాకెట్ ఈ-కామర్స్ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తోంది.
ఇప్పటికే ఢిల్లీ ఎన్‌సీఆర్, ముంబై, బెంగళూరు, కోల్‌కతా నగరాల్లో ఈ సేవలు అందుబాటులో ఉన్నాయి.

సేమ్ డే డెలివరీ సేవల వివరాలు
సేమ్ డే డెలివరీ: విక్రేత స్థానం నుంచి మధ్యాహ్నం 12 నుంచి 1 గంటల మధ్య పికప్ చేయబడిన ఆర్డర్‌లు అదే రోజు కస్టమర్‌కు చేరతాయి.

మధ్యాహ్నం 3 గంటల పికప్: విక్రేత గిడ్డంగి లేదా స్థానం నుంచి మధ్యాహ్నం 3 గంటలకు పికప్ చేసిన ఆర్డర్‌లు పికో కొరియర్ సేవ ద్వారా అదే రోజు డెలివరీ అవుతాయి.



షిప్‌రాకెట్ సాంకేతిక శక్తి
షిప్‌రాకెట్ అనేది సాంకేతికత ఆధారిత వేదిక, ఇది వేగవంతమైన డెలివరీ, ఆధునిక చెక్‌అవుట్ ఎంపికలు, అత్యాధునిక మార్కెటింగ్ సాధనాలతో విక్రేతలకు సామర్థ్యం కల్పిస్తోంది. %ూ×% ఆధారిత రూట్ ప్లానింగ్ మరియు సమర్థవంతమైన డెలివరీ నెట్‌వర్క్‌ల ద్వారా వ్యాపార అవసరాలను అంచనా వేసి, సరైన పరిష్కారాలను అందజేస్తోంది. ప్రముఖ కొరియర్ సేవలతో భాగస్వామ్యం ద్వారా, వేగం మరియు సామర్థ్యంతో ఆర్డర్‌లను డెలివరీ చేయడంలో విక్రేతలకు సహాయపడుతోంది.

ఎంఎస్‌ఎంఈల అభివృద్ధికి షిప్‌రాకెట్ తోడ్పాటు
"భారతదేశంలో వ్యాపారాల వృద్ధికి నమ్మకమైన భాగస్వామిగా ఉండేందుకు షిప్‌రాకెట్ కృషి చేస్తోంది. సేమ్ డే డెలివరీ సేవల ద్వారా కస్టమర్ సంతృప్తిని పెంచడం, పునరావృత వ్యాపారాన్ని ప్రోత్సహించడం కోసం ఎంఎస్‌ఎంఈలకు అవసరమైన సాధనాలను అందిస్తున్నాము. ఇది చిన్న వ్యాపారాలకు పెద్ద బ్రాండ్‌లతో సమానంగా పోటీపడే అవకాశాన్ని కల్పిస్తుంది. వేగవంతమైన డెలివరీ ఇకపై ఐచ్ఛికం కాదు, అవసరంగా మారింది. అన్ని రకాల వ్యాపారాలకు ఉత్తమ పరిష్కారాలు అందుబాటులో ఉండేలా చూస్తాము," అని షిప్‌రాకెట్ ఎండీ %ద% సీఈఓ సాహిల్ గోయెల్ పేర్కొన్నారు. "డిజిటల్ ఆర్థిక వ్యవస్థలో భాగంగా, ప్రతి విక్రేతకు ఈ-కామర్స్ సాంకేతికతను సులభంగా అందుబాటులోకి తీసుకొచ్చే దిశగా ఇది ఒక ముఖ్యమైన చర్య," అని ఆయన చెప్పారు.

హైదరాబాద్‌లోని అపోలో హాస్పిటల్స్ దేశంలో స్ట్రోక్ చికిత్సకు సంబంధించి నూతన ప్రమాణాన్ని నెలకొల్పింది. ప్రత్యేక స్ట్రోక్ బృందాలు, అధునాతన ఇమేజింగ్‌తో స్ట్రోక్ దయాగ్నసిస్, క్రిటికల్ కేర్‌లో అత్యవసర ప్రతిస్పందనలతో అత్యంత కఠినమైన ప్రమాణాలను అందుకోగలదని ఏహెచ్ఎ సర్టిఫికేషన్‌తో హైదరాబాద్‌లోని అపోలో హాస్పిటల్స్ విజయవంతంగా నిరూపించుకుంది. అత్యున్నత స్ట్రోక్-కేర్ సర్టిఫికేషన్‌ను పొందిన భారతదేశంలో మొట్టమొదటి సంస్థగా ఏహెచ్ఎ దీనిని గుర్తించింది. జూబ్లీ హిల్స్‌లోని అపోలో హాస్పిటల్స్, హైదరాబాద్ 24 గంటలూ పూర్తిగా అంకితం చేయబడిన, ప్రత్యేకమైన, మల్టీడిసిప్లినరీ స్ట్రోక్ బృందాన్ని కలిగి ఉంది.

%ూ×ఎజు
ుఎ
%వాట్సప్‌లో ఫాలో అవ్వండి

సత్యమేవ జయతే



# జంక్‌ఫుడ్ మానలేకపోతున్నారా.. మీ బాడీ నుంచి ఈ వ్యర్థాలు తొలగించే ఏకైక ఫుడ్ ఇది..



ఎన్నడూ లేనంతగా యువతలో జంక్ ఫుడ్ హ్యాబిట్ పెరిగిపోతుంది. వీటికి ఎంత దూరంగా ఉండాలన్నా ఉండలేని పరిస్థితి. ఆఫీస్ మీట్లు, బర్త్ డే పార్టీలు, సినిమాలు షాపింగ్ లు ఇలా ఎక్కడ చూసినా ఈ టైప్ ఫుడ్ లేకుండా రోజు గడవటం లేదు. కానీ, వీటి వల్ల ఆడవారిలో థైరాయిడ్, పీసీవోడీ సమస్యలు పుట్టుకొస్తున్నాయి. పురుషులతో సహా అధిక బరువుతో బాధపడుతున్నారు. మరి ఈ విష వ్యర్థాల బారిన పడకుండా ఉండాలంటే ఏదైనా సొల్యూషన్ ఉందా?.. నిపుణులు ఏమంటున్నారో తెలుసుకుందాం..
%జంక్ ఫుడ్ తో బాడీలో పేరుకు పోయిన వ్యర్థాలు అంత సులువుగా వదలవు. లివర్ దగ్గరి నుంచి గుండె వరకు ఇవి చేసే డ్యామేజ్ అంతా ఇంతా కాదు. అలాంటి వారు కచ్చితంగా వెల్లుల్లిని తీసుకోవాలి. దీని వల్ల మీ బాడీలోని వ్యర్థాలన్నీ కడిగినట్టుగా మాయమవుతాయి. వెల్లుల్లి అనేది సహజసిద్ధమైన ఔషధ గుణాలతో నిండిన ఒక అద్భుతమైన పదార్థం. దీనిని రోజువారీ జీవనంలో సరైన విధంగా ఉపయోగించడం ద్వారా అనేక ఆరోగ్య సమస్యలకు సులభమైన పరిష్కారం పొందవచ్చు. వెల్లుల్లిని ఎలా ఉపయోగించాలో అది మీ ఆరోగ్యానికి ఎలా ఉపయోగపడుతుందో వివరంగా తెలుసుకుందాం.
ముందుగా, 2 నుండి 3 వెల్లుల్లి రెబ్బలను తీసుకుని వాటి తొక్కను తీసేయండి. ఆ తర్వాత, ఆ రెబ్బలను చేతితో లేక రాయిని ఉపయోగించి లేతగా నలపండి. ఈ విధంగా నలపడం వల్ల వెల్లుల్లిలోని సహజ రసాలు బయటకు వస్తాయి. ఇవి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఇప్పుడు, నలిగిన వెల్లుల్లిని ఒక టీస్పూన్ తేనెతో లేదా కొద్దిగా గోరువెచ్చని నీటితో కలపండి. ఈ మిశ్రమాన్ని ప్రతి రోజు ఉదయం ఖాళీ కడుపుతో తీసుకోండి. ఈ సాధారణ పద్ధతి మీ ఆరోగ్యంలో అద్భుతమైన మార్పులను తీసుకురాగలదు.

ఈ విధానం జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. చాలా మంది జీర్ణ సమస్యలతో బాధపడుతుంటారు, వెల్లుల్లి దీనికి సహజసిద్ధమైన పరిష్కారంగా పనిచేస్తుంది. అంతేకాకుండా, ఇది రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తుంది, దీని వల్ల జలుబు, దగ్గు వంటి సాధారణ అనారోగ్యాల నుండి రక్షణ లభిస్తుంది. వెల్లుల్లిలో యాంటీబాక్టీరియల్ యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉండటం వల్ల ఇది శరీరంలోని వాపు సూక్ష్మక్రిములను తగ్గించడంలో సహాయపడుతుంది.

రక్తహీనతను దూరం చేస్తూ..ప్రస్తుత జీవనశైలిలో చాలామంది జంక్‌ఫుడ్స్‌కి అలవాటుపడి పోయారు. దీంతో తగినన్ని పోషకాలు అందవు. ఫలితంగా రక్తహీనతతో బాధపడేవారి సంఖ్య రోజురోజుకీ పెరిగిపోతోంది. ఈ సమస్యను అధిగమించేందుకు సరైన ఔషధం వెల్లుల్లి. వెల్లుల్లిని రోజూ ఆహారంలో భాగం చేసుకునే వారు రక్తహీనత నుంచి త్వరగా బయటపడచ్చని పలు అధ్యయనాలు చెబుతున్నాయి. వెల్లుల్లిలోని రసాయనాలు ఐరన్ విడుదలను ఎక్కువగా ప్రేరేపిస్తాయి. దీంతో అనీమియా సమస్యకు చెక్ పెట్టవచ్చు అంటున్నారు నిపుణులు.

కొవ్వును కరిగిస్తుంది
బరువు ఎక్కువగా ఉన్నవారు వెల్లుల్లి తినడం వల్ల త్వరగా బరువు తగ్గే అవకాశాలున్నాయి. కారణం వెల్లుల్లిలో ఉండే అలిసిన్ అనే పదార్థమే. అందుకే శరీరంలో పేరుకున్న అధిక కొవ్వును కరిగించడంలో వెల్లుల్లికి సాటి లేదు. ఇందులోని ఔషధ గుణాలు రక్తంలోని ట్రైగ్లిజరైడ్స్‌ని తగ్గించి, శరీర బరువును తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తాయి.

వారు వెల్లుల్లికి దూరంగా ఉండాలి..
నిపుణుల అభిప్రాయం ప్రకారం, వెల్లుల్లిని ఈ విధంగా వాడటం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలను కూడా నియంత్రించవచ్చు. దీనిని ఒక వారం పాటు ప్రయత్నించి చూడండి, మీ శరీరంలో సానుకూల మార్పులను మీరే గమనించవచ్చు. ముఖ్యంగా గుండె జబ్బుతో బాధపడే వారు వెల్లుల్లిని రోజూ తినడం వల్ల గుండెకు రక్తప్రసరణ మెరుగుపడి.. గుండెపోటు రాకుండా జాగ్రత్తపడచ్చు. కానీ వివిధ రకాల శస్త్రచికిత్సలు చేయించుకోబోయే వారు మాత్రం వెల్లుల్లి వినియోగం విషయంలో ఓసారి వైద్యుడిని సంప్రదించాలి. ఈ చిట్కా అనేది సులభమైనది ఖర్చు లేనిది కాబట్టి, ఎవరైనా దీనిని సులభంగా అనుసరించవచ్చు. కాబట్టి, ఈ రోజు నుండే వెల్లుల్లిని మీ రోజువారీ జీవనంలో భాగం చేసుకోండి. ఆరోగ్యవంతమైన జీవనాన్ని అనుభవించండి.

# మండే ఎండల్లో ఖర్జూరం తింటే ఏమవుతుంది..



అటు తీపితో పాటు పోషకాలు నిండిన పండ్లు ఖర్జూరాలు. శరీరానికి తక్షణ శక్తిని అందించే పదార్థాల్లో దీనికి మొదటి స్థానం ఇచ్చారు. అందుకే ఉపవాస దీక్షలను సైతం దీనితోనే విడుస్తుంటారు. అసలే రంజాన్ మాసం.. మరోవైపు ఎండాకాలం ఇప్పుడు ఈ పండ్లు ఎక్కడ చూసినా గుట్టలు గుట్టలుగా పోసి అమ్ముతుంటారు. ఖర్జూరానికి వేడి చేసే గుణం ఉందంటారు. మరి ఈ ఎర్రటి ఎండల్లో ఈ పండును తినడం ఎంతవరకు సేఫ్?. దీని వల్ల ఏమైనా సైడ్ ఎఫెక్ట్స్ ఉన్నాయా తెలుసుకోండి.
ం ఫైబర్, పొటాషియం వంటి అనేక పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. ఖర్జూరాల గురించి తరచుగా గుర్తుకు వచ్చే ప్రశ్న ఏమిటంటే, వేసవిలో వాటిని తినవచ్చా లేదా అని.. శీతాకాలంలో ఖర్జూరం తినడంలో ఎటువంటి సమస్య లేనప్పటికీ, వేసవిలో ఖర్జూరం తినడం మీ ఆరోగ్యానికి హానికరం అని కొందరు అంటుంటారు మరి ఇందులో ఎంత నిజముంది దీనిపై వైద్య నిపుణుల ఏమంటున్నారో తెలుసుకుందాం..

వేసవిలో ఖర్జూరం తింటే ఏమవుతుంది?
నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఖర్జూరాలు వేడిగా ఉంటాయి, కాబట్టి వేసవిలో ఖర్జూరాలు తినడం వల్ల శరీర అంతర్గత ఉష్ణోగ్రత పెరుగుతుంది, కాబట్టి వేసవిలో ఖర్జూరాలను తక్కువ పరిమాణంలో తీసుకోవాలి. కానీ ఆర్థరైటిస్ సమస్యలు ఉన్నవారు ఖర్జూరాలు తినవచ్చు. ఖర్జూరాలు ఆర్థరైటిస్‌కు చాలా ప్రయోజనకరంగా ఉంటాయి.

ఖర్జూరాలను వేసవిలో తినవచ్చు.. కానీ..
నిపుణుల అభిప్రాయం ప్రకారం, వేసవిలో కూడా తినవచ్చు, కానీ ఖర్జూరాలు తినేటప్పుడు కొన్ని విషయాలను గుర్తుంచుకోవాలి. ఖర్జూరాలు సహజమైన తీపి ఆహారం. అటువంటి సందర్భంలో, ఖర్జూరాలు రక్తంలో చక్కెర స్థాయిని పెంచుతాయి, కాబట్టి, మధుమేహం ఉన్నవారు ఖర్జూరాలు తినకుండా ఉండటం మంచిది.

వేసవిలో ఖర్జూరాన్ని ఎలా తినాలి:
వేసవిలో ఖర్జూరాన్ని తినాలనుకుంటే, వాటిని నానబెట్టిన తర్వాత తినాలని నిపుణులు అంటున్నారు. ఖర్జూరాల ఘాటును తగ్గించడానికి, వాటిని నానబెట్టిన తర్వాత తినడం ప్రయోజనకరంగా ఉంటుంది. వేసవిలో మీ శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచడానికి, ఖర్జూరాలు తిన్న 40 నిమిషాల తర్వాత పుష్కలంగా నీరు త్రాగాలి.

పాలలో కలిపి తింటే ఏమవుతుంది?
ఖర్జూరాలను పాలలో కలిపి తినవచ్చు. వేసవిలో, పాలలో నానబెట్టిన ఖర్జూరాలు తినడం ద్వారా జలుబు దగ్గు ప్రభావాలను సాధారణీకరించవచ్చు. వేడి పాలు ఖర్జూరం రెండింటిలోనూ లభించే అన్ని పోషకాలు మీ ఆరోగ్యానికి ఒక వరం అని నిరూపించబడ్డాయి.

ఖర్జూరం పాలలో కాల్షియం ప్రోటీన్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి ఎముకలను బలపరుస్తాయి. మీరు కీళ్ల నొప్పుల నుండి బయటపడాలనుకుంటే ఖచ్చితంగా ఈ మిశ్రమాన్ని ప్రయత్నించండి. గోరువెచ్చని పాలు ఖర్జూరం కూడా మెదడు ఆరోగ్యానికి మేలు చేస్తాయి.

ఖర్జూరాలు తినడానికి సరైన మార్గం ఏమిటి?
సాధారణంగా ప్రజలు దీన్ని నేరుగా తింటారు కానీ మీరు పాలతో కలిపి తింటే అది మీ ఆరోగ్యానికి కూడా చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఇది శరీరానికి బలాన్ని శక్తిని ఇస్తుంది, ముఖ్యంగా మీరు బలహీనంగా ఉన్నప్పుడు. పాలు ఖర్జూరాల మిశ్రమం కండరాలను బలోపేతం చేయడంలో, ఎముకలను ఆరోగ్యంగా ఉంచడంలో రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడంలో సహాయపడుతుంది. ఈ మిశ్రమం పిల్లలకు వృద్ధులకు ప్రత్యేకంగా ఉపయోగపడుతుంది, ఎందుకంటే ఇది వారి శరీరానికి అవసరమైన పోషకాలను అందిస్తుంది. ఉదయం 2-3 ఖర్జూరాలు తినడం కూడా చాలా ప్రయోజనకరంగా ఉంటుంది ఎందుకంటే ఇది రోజంతా శక్తిని అందిస్తుంది కడుపును శుభ్రంగా ఉంచుతుంది. దీన్ని ఇతర పదార్థాలతో కలిపి అల్పాహారంగా కూడా తినవచ్చు.

## గుమ్మడికాయ గింజలతో ప్రయోజనాలు ఎన్నో..! వీటిని తినడం అస్సలు మిస్సవ్వకండి..!

గుమ్మడికాయ గింజలు చిన్నవిగా కనిపించినా.. అందులోని పోషకాలు శరీరానికి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. మెగ్నీషియం, జింక్, ఫైబర్, ప్రోటీన్ లాంటి ముఖ్యమైన పోషకాలు ఇందులో పుష్కలంగా ఉంటాయి. ఇవి రక్తపోటును నియంత్రించడం, చక్కెర స్థాయిలను తగ్గించడం, జీర్ణక్రియ మెరుగుపరచడం, గుండె ఆరోగ్యాన్ని కాపాడడం వంటి ప్రయోజనాలను అందిస్తాయి.
%గుమ్మడికాయ గింజలు చిన్నవిగా కనిపించినా.. వాటిలో అనేక ఆరోగ్యకరమైన పోషకాలు ఉంటాయి. వీటిని తింటే శరీరానికి అవసరమైన కొవ్వులు, మెగ్నీషియం, జింక్ వంటి కీలక పోషకాలు లభిస్తాయి. నేషనల్ లైబ్రరీ ఆఫ్ మెడిసిన్ ప్రకారం.. గుమ్మడికాయ గింజలు తినడం వల్ల ఆరోగ్యానికి ఏడు ప్రధాన ప్రయోజనాలు ఉన్నాయి. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం.

గుమ్మడికాయ గింజలు రక్తంలో చక్కెరను తగ్గించడంలో సహాయపడతాయి. వీటిలో అధికంగా ఉండే మెగ్నీషియం చక్కెర స్థాయిని నియంత్రించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారు ఈ గింజలు తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించుకోవచ్చు. గుమ్మడికాయ గింజలు క్రమం తప్పకుండా తీసుకోవడం ద్వారా డయాబెటిస్ నియంత్రణ సాధ్యమవుతుంది.
గుమ్మడికాయ గింజలు చిన్నవిగా ఉండవచ్చు. కానీ వాటిలో ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు, ఫైబర్, మెగ్నీషియం, జింక్, ఐరన్ వంటి ముఖ్యమైన పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఈ పోషకాలు శరీరానికి అవసరమైన రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. వీటిని తినడం వల్ల శక్తి స్థాయిలు మెరుగుపడుతాయి. శరీరం ఆరోగ్యంగా ఉంటుంది.

గుమ్మడికాయ గింజలు యాంటీఆక్సిడెంట్లు, ఫ్లేవనాయిడ్లు, ఫినోలిక్ ఆమ్లాలు, విటమిన్ %జు% వంటి సమృద్ధిగా ఉండే పదార్థాలతో నిండి ఉంటాయి. ఇవి శరీరంలోని వాపు తగ్గించడంలో సహాయపడతాయి. యాంటీఆక్సిడెంట్లు కణాలను రక్షించి శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. ఇవి వృద్ధాప్య సమస్యలను ఆలస్యం చేస్తాయి. హానికరమైన రోగాల నుంచి కాపాడుతాయి.
గుమ్మడికాయ గింజలు మెగ్నీషియంలో పుష్కలంగా ఉంటాయి. మెగ్నీషియం అనేది శరీరంలో చాలా ముఖ్యమైన పోషకం. ఇది రక్తపోటును నియంత్రించడం, ఎముకల బలాన్ని పెంచడం, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడం వంటి అనేక శరీర విధులకు అవసరం. రోజూ ఈ గింజలు తీసుకోవడం ద్వారా మెగ్నీషియం అవసరాలను నెరవేర్చుకోవచ్చు.
గుమ్మడికాయ గింజలు ఫైబర్ సమృద్ధిగా కలిగి ఉంటాయి. ఇవి జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడతాయి. ఫైబర్ జీర్ణాశయంలో బాగా పనిచేసి మలబద్ధకం వంటి సమస్యలను నివారిస్తుంది. అలాగే గుండె జబ్బులు, టైప్ 2 డయాబెటిస్, ఊబకాయం వంటి ఆరోగ్య సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది.

గుమ్మడికాయ గింజలు నిద్ర సమస్యలను తగ్గిరడంలో కూడా సహాయపడుతాయి. వీటిలో ఉండే ట్రిప్టోఫాన్ అనే పదార్థం శరీరంలో సెరోటొనిన్, మెళటోనిన్ వంటి నిద్ర హార్మోన్ల ఉత్పత్తిని ప్రోత్సహిస్తుంది. దీంతో నిద్ర నాణ్యత మెరుగుపడుతుంది.
గుమ్మడికాయ గింజలు పచ్చిగా లేదా కాల్చి తినవచ్చు. వీటిని సలాడ్‌లు, స్మూతీలకు జోడించి తింటే ఆరోగ్యకరమైన చిరుతిండి అవుతాయి. వీటిని నానబెట్టి లేదా మొలకెత్తించి తీసుకుంటే పోషకాలు మరింతగా అందుతాయి. దీని వల్ల శరీరం ఆహారంలోని పోషకాలను సులభంగా గ్రహించుకోగలదు. గుమ్మడికాయ గింజలు తినడం వల్ల శరీరానికి ఇలా పలు రకాల ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి.

## పేపర్ కప్పులో టీ, కాఫీ తాగుతున్నారా?..

## తస్మాత్ జాగ్రత్త!

నిద్ర లేచిన దగ్గర నుంచి పడుకునే వరకు ప్లాస్టిక్ లేకుండా మానవులకు ఏ పనికావడం లేదు. టీ,



కాఫీ, టిఫిన్, భోజనం ఇలా అన్నింటిని నిషేధిత ప్లాస్టిక్ కవర్లలో తెచ్చుకొని ఆరగిస్తున్నాం. సిటీలో ప్రతి గల్లీకో కర్రీ పాయింట్ ఉంటుంది. అడుగడుగున ఓ టీ స్టాట్ ఉంటుంది. వాటిలో ప్లాస్టిక్ విచ్చలవిడిగా వినియోగిస్తున్నారు. వేడి వేడి కూరలు, సాంబార్, వేడి వేడి టీ ప్లాస్టిక్ కవర్లలో ప్యాక్ చేసి ఇస్తుంటారు. ఇలా వేడి వేడి పదార్థాల ప్లాస్టిక్‌లో ప్యాక్ చేయడం వల్ల ఆరోగ్యానికి ప్రమాకరంగా మారుతోంది.
పేపర్ కప్పుల్లో టీ, కాఫీ తాగడం డేంజర్ అని హెచ్చరిస్తున్నారు వైద్యులు. పేపర్ కప్పుల్లో తాగితే స్లో పాయిజన్ తాగినట్లేనని చెబుతున్నారు. ఎందుకంటే పేపర్ కప్పులో ద్రవం ఉండదు. వాటర్ప్రూఫింగ్ కోసం కాగితం కప్పులలో చాలా సన్నని ప్లాస్టిక్ పొర ఉంటుంది. దీన్నే మైక్రోప్లాస్టిక్స్ అంటారు. ఈ మైక్రోప్లాస్టిక్స్ ఆరోగ్యానికి చాలా ప్రమాదకరం. అయితే మనం టీ తాగడానికి వెళ్లినప్పుడు పేపర్ కప్పే మందిదనుకొని దాంట్లోనే టీ తాగుతాం.

కర్రీ పాయింట్‌లో ప్రతి దాన్ని కవర్లలో కట్టి ఇస్తుంటారు. ఈ వేడి పదార్థాలను ప్లాస్టిక్ కవర్లలో తీసుకెళ్లి తినడం వల్ల శరీరానికి హాని చేసే కారకాలు మన శరీరంలో చేరుతున్నాయి. ఇవి రక్తంలోని హార్మోన్ల వ్యవస్థను దెబ్బతీసి రక్తప్రసరణకు ఆటంకంగా మారుతాయి. గతంలో ఇంటి నుంచి బయటకు వెళ్లేటప్పుడు ఓ సంచి తమ వెంట తీసుకెళ్లేవారు ప్రజలు. నిత్యావసరాలు, కూరగాయలు ఆ సంచిలో తెచ్చేవారు. ఇప్పుడు మా పరిస్థితి లేదు. ప్లాస్టిక్ వినియోగం తగ్గించకపోతే చాలా ప్రమాదమని వైద్యలు, పర్యావరణ వేత్తలు హెచ్చరిస్తున్నారు.

ఎన్నో నివేదికలు హెచ్చరిస్తున్నాయి. ఎంతోమంది నిపుణులు సలహాలు, సూచనలు ఇస్తున్నారు. అయినా%ొా% ఇదే తీరు. ఏమవుతుందిలే అన్న నిర్లక్ష్యం. వెరసి ప్రజారోగ్యం ప్రమాదంలో పడుతోంది. ప్లాస్టిక్ కాలుష్యం కారణంగా ఏటా 10 లక్షలమంది ప్రాణాలు కోల్పోతున్నట్లు అధ్యయనాలు చెబుతున్నాయి.

## బంగాళాదుంపలు తెగ తింటున్నారా..?

## ఆలూ అతిగా తింటే యమ డేంజర్ రా నాయన..



కూరగాయల్లో రారాజు బంగాళదుంప అని పిలుస్తారు.. అన్ని సీజన్లలో అందరికీ అందుబాటులో ఉండే బంగాళాదుంపలను చాలా మంది ఇష్టంగా తింటారు. బంగాళాదుంపలలో పోషకాలు పుష్కలంగా ఉంటాయని, దీంతో ఆరోగ్యంగా ఉంటామని భావిస్తారు. అయితే, బంగాళదుంప అతిగా తినడం వల్ల అనేక చెడు ప్రభావాలు కూడా తప్పవని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. బంగాళదుంపల్లో ఉండే పోషకాలు అధికంగా తీసుకుంటే మన ఆరోగ్యంపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తాయని అంటున్నారు. అలాంటి చెడు ప్రభావాలేంటో ఇక్కడ తెలుసుకుందాం..
%బంగాళదుంపలో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఫైబర్, మెగ్నీషియం, పొటాషియం, విటమిన్ %ఎ%6 వంటి ఇతర ముఖ్యమైన పోషకాలు కూడా ఉంటాయి. కానీ, వీటిని అధికంగా తీసుకోవడం ఆరోగ్యానికి హానికరం అంటున్నారు. ఆలూ ఎక్కువగా తింటే ఒళ్ళు నొప్పులు, కాళ్ళ నొప్పులు వేధిస్తాయని చెబుతున్నారు.
బంగాళదుంపలో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఫైబర్, మెగ్నీషియం, పొటాషియం, విటమిన్ %ఎ%6 వంటి ఇతర ముఖ్యమైన పోషకాలు కూడా ఉంటాయి. కానీ, వీటిని అధికంగా తీసుకోవడం ఆరోగ్యానికి హానికరం అంటున్నారు. ఆలూ ఎక్కువగా తింటే ఒళ్ళు నొప్పులు, కాళ్ళ నొప్పులు వేధిస్తాయని చెబుతున్నారు.
దయాబెటిస్ ఉన్నవారు బంగాళాదుంపలు తినకుండా ఉంటేనే మంచిదని నిపుణులు చెబుతున్నారు. బంగాళదుంపల్లో ఉండే అధిక కార్బోహైడ్రేట్ల కారణంగా చక్కెర స్థాయిలు వేగంగా పెరిగే అవకాశం ఉంటుంది. అందుకే డయాబెటిస్ ఉన్నవారు బంగాళదుంపలను తినకుండా ఉంటేనే మంచిది.
దయాబెటిస్ ఉన్నవారు బంగాళాదుంపలు తినకుండా ఉంటేనే మంచిదని నిపుణులు చెబుతున్నారు. బంగాళదుంపల్లో ఉండే అధిక కార్బోహైడ్రేట్ల కారణంగా చక్కెర స్థాయిలు వేగంగా పెరిగే అవకాశం ఉంటుంది. అందుకే డయాబెటిస్ ఉన్నవారు బంగాళదుంపలను తినకుండా ఉంటేనే మంచిది.
ఆలూని అతిగా తినడం వల్ల బరువు పెరిగే ప్రమాదం కూడా ఉందని నిపుణులు చెబుతున్నారు. బంగాళదుంపలలో క్యాలరీలు ఎక్కువగా ఉంటాయి. వీటిని తరచుగా తినడం వల్ల బరువు పెరుగుతారు. ముఖ్యంగా వేయించిన, చీజ్ ఇతర పదార్థాలతో కలిపి తినటం వల్ల బరువు పెరిగే ప్రమాదం ఉంటుంది.
ఆలూని అతిగా తినడం వల్ల బరువు పెరిగే ప్రమాదం కూడా ఉందని నిపుణులు చెబుతున్నారు. బంగాళదుంపలలో క్యాలరీలు ఎక్కువగా ఉంటాయి. వీటిని తరచుగా తినడం వల్ల బరువు పెరుగుతారు. ముఖ్యంగా వేయించిన, చీజ్ ఇతర పదార్థాలతో కలిపి తినటం వల్ల బరువు పెరిగే ప్రమాదం ఉంటుంది.
బంగాళదుంపలను ఎక్కువగా తినడం వల్ల జీర్ణ సమస్యలు వస్తాయి. కడుపు ఉబ్బరం, గ్యాస్ ఏర్పడి తీవ్రంగా ఇబ్బంది పడతారు. బంగాళదుంపలను అధికంగా తీసుకోవడం వల్ల పోషకాల అసమతుల్యత ఏర్పడుతుంది. బంగాళదుంపలను వేయించి తినడం, చిప్స్ తినడం ఏ మాత్రం మంచిది కాదు. ఇవి అధిక రక్తపోటుకు కారణం అవుతాయి.
బంగాళదుంపలను ఎక్కువగా తినడం వల్ల జీర్ణ సమస్యలు వస్తాయి. కడుపు ఉబ్బరం, గ్యాస్ ఏర్పడి తీవ్రంగా ఇబ్బంది పడతారు. బంగాళదుంపలను అధికంగా తీసుకోవడం వల్ల పోషకాల అసమతుల్యత ఏర్పడుతుంది. బంగాళదుంపలను వేయించి తినడం, చిప్స్ తినడం ఏ మాత్రం మంచిది కాదు. ఇవి అధిక రక్తపోటుకు కారణం అవుతాయి.
అలాగే, పొట్ట చుట్టూ కొవ్వు పేరుకుపోయిన వారు కూడా ఆలుగడ్డలకు దూరంగా ఉండడం ఉత్తమం అంటున్నారు ఆరోగ్య నిపుణులు. డయాబెటిస్, బిపి వంటి అనారోగ్య సమస్యలు ఉన్నవారు బంగాళదుంపలు పూర్తిగా తినకుండా ఉంటేనే మంచిది. కీళ్ళ నొప్పులు వంటి సమస్యలు ఉన్నవారు కూడా బంగాళాదుంపలకు దూరంగా ఉండాలని నిపుణులు చెబుతున్నారు.
అలాగే, పొట్ట చుట్టూ కొవ్వు పేరుకుపోయిన వారు కూడా ఆలుగడ్డలకు దూరంగా ఉండడం ఉత్తమం అంటున్నారు ఆరోగ్య నిపుణులు. డయాబెటిస్, బిపి వంటి అనారోగ్య సమస్యలు ఉన్నవారు బంగాళదుంపలు పూర్తిగా తినకుండా ఉంటేనే మంచిది. కీళ్ళ నొప్పులు వంటి సమస్యలు ఉన్నవారు కూడా బంగాళాదుంపలకు దూరంగా ఉండాలని నిపుణులు చెబుతున్నారు.

## ఎడిటోరియల్

### అధిక బరువు అనర్థదాయకమే



%మధుమేహం, గుండె జబ్బులు, క్యాన్సర్.. ఈ మూడు వ్యాధులూ భారతీయులకు పెనుముప్పుగా పరిణమిస్తున్నాయని వైద్యులు ఎంతోకాలంగా చెవిన ఇల్లు కట్టుకుని మరీ ఘోషిస్తున్న కారణంగా వాటిపై అంతోఇంతో అవగాహన కలిగిన మాట నిజం. కానీ, చాపకింద నీరులా విస్తరిస్తూ ప్రాణాలను కబళిస్తున్న మరో మహమ్మారి వ్యాధి ఉందనీ, దాని పేరు ఒబేసిటీ అనీ చాలా మందికి తెలియదు. తెలిసినా, దానిని ఒక వ్యాధిగానో, జబ్బుగానో భావించకపోవడం, అది చేసే హానిగురించి అంతగా అవగాహన లేకపోవడంవల్ల ఈ జబ్బు అంతకంతకూ తీవ్రమవుతోంది. పైగా స్థూలకాయులకు పైమూడు జబ్బులూ త్వరితగతిన సంక్రమించే ప్రమాదం ఎక్కువగా ఉందనే విషయం గమనార్హం. ఈ నేపథ్యంలో ఒబేసిటీపై ప్రధానమంత్రి పోరాటాన్ని ప్రారంభించడం ఆహ్వానించదగిన విషయం. ఇటీవల 'మన్ కీ బాత్' లో ప్రసంగిస్తూ ప్రపంచవ్యాప్తంగా 250 కోట్ల మంది ఊబకాయంతో బాధపడుతున్నారనీ, భారతదేశంలోనూ స్థూలకాయుల సంఖ్య ఎక్కువేనని ఆయన ఆందోళన వ్యక్తం చేస్తూ, దీనిపై ప్రజలలో అవగాహన కల్పించేందుకు పదిమంది ప్రముఖులను ప్రచారకర్తలుగా నియమించారు. ఈ పదిమందీ తలా ఒక పదిమందినీ నియమించాలని, అలా ఊబకాయంపై దేశప్రజలను జాగృతం చేయాలని పిలుపునిచ్చారాయన.

ఆ మాటకొస్తే, ఊబకాయంపై కేంద్రంలోని పెద్దలు ఆందోళన వెలిబుచ్చడం ఇది మొదటిసారి కాదు. గత ఏడాది పార్లమెంటులో ఆర్థిక సర్వే ప్రవేశపెడుతూ సంబంధిత శాఖామంత్రి కూడా ఇదే విషయాన్ని ప్రస్తావించారు. దేశంలో ఊబకాయుల సంఖ్య రానురాను పెరుగుతోందన్న ఆర్థిక మంత్రి.. రోగాలబారిన పడుతున్న 54 శాతం మందిలో ఆహారపుటలవాట్లే అందుకు కారణమన్నారు. సాంక్రామిక వ్యాధులతో పోలిస్తే, భారతదేశంలో టైప్ 2 మధుమేహం, గర్భాశయ, కాలేయ, వక్షోజ క్యాన్సర్లు, గుండెజబ్బుల పీడితులే అధికం. దీనికి ఊబకాయం కూడా తోడైందని పలు ఆరోగ్య సంస్థలు ఎప్పటినుంచో ఘోషిస్తున్నాయి. ప్రముఖ వైద్య విజ్ఞాన పత్రిక 'లాన్సెట్' గత ఏడాది ప్రచురించిన ఒక సర్వేలో 2022లో ఐదు నుంచి 19 ఏళ్ల లోపువారు 12 మిలియన్లమంది ఊబకాయంతో బాధపడుతున్నట్లు స్పష్టం చేసింది. 1990లో వీరి సంఖ్య 0.4 మిలియన్లుగా మాత్రమే ఉన్నదంటే ఒబేసిటీ ఎంత వేగంగా విస్తరిస్తోందో అర్థం చేసుకోవచ్చు. ఒకప్పుడు 30 ఏళ్లు పైబడినవారిలోనే ఒబేసిటీ సమస్య ఎక్కువగా ఉండేది కాగా, ఇప్పుడు చిన్నా పెద్దా అనే వయోభేదం లేకుండా అన్ని వయసులవారిపైనా ఈ మహమ్మారి తన ప్రతాపాన్ని చూపిస్తోంది. మారిన ఆహారపుటలవాట్లే ఇందుకు ప్రధాన కారణం. ఆహార ధాన్యాలను తగ్గించి జంక్‌ఫుడ్, ప్రాసెస్డ్ ఫుడ్, శీతల పానీయాలు, తీపిపదార్థాలను ఎక్కువగా తీసుకుంటున్న కారణంగా కొనితెచ్చుకుంటున్న ముప్పు ఒబేసిటీ అంటే ఆశ్చర్యపోనక్కరలేదు. 2011- 2021 మధ్య కాలంలో మన దేశంలో అల్ట్రా ప్రాసెస్డ్ ఆహార పరిశ్రమ ఇంతై, వటుడింతై అన్న రీతిలో ఎదుగుతూ వస్తోందని ఒక సర్వేలో తేలడమే ఇందుకు నిదర్శనంగా చెప్పుకోవచ్చు.

# ధరాభారం.. మద్దతు దూరం

దేశానికి రైతే వెన్నెముక అంటూనే, ఆ వెన్నెముకను విరిచే విధానాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్నాయి. అధికార మార్పిడి జరిగిన నాటి నుండి నేటి వరకు రైతాంగ ప్రయోజనాలు కాపాడే వ్యవసాయ విధానాలను పాలక పార్టీలు, ప్రభుత్వాలు అమలు జరపకపోగా హరిస్తున్నాయి. పండించే పంటలకు న్యాయమైన ధర లభించకపోతే రైతుకు నష్టదాయకంగా మారి సేద్యమే సంక్షోభంలో పడుతున్నది. నేడు భారత రైతాంగం ఈ సమస్యనే ఎదుర్కొంటున్నారు. నెహ్రూ పాలనలో వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసే విధానాలు అమలు చేయని ఫలితంగా దేశంలో తీవ్ర ఆహార సంక్షోభం ఏర్పడింది. అవమానకరమైన పిఎల్ 480 ఒప్పందం ద్వారా అమెరికా నుండి పెద్దఎత్తున గోధుమలు దిగుమతి చేసుకున్నాం. ఆహార ధాన్యాల ఉత్పత్తిని పెంచే విధంగా రైతాంగానికి మేలు రకమైన విత్తనాలు, పంటకు కావాల్సిన పెట్టుబడి, నాణ్యమైన ఎరువులు, మంచి ధర లభించే మార్కెట్ సౌకర్యం కల్పించి ఉంటే ఆహార సంక్షోభం వచ్చేది కాదు. మద్దతు ధరల నేపథ్యం భారత వ్యవసాయరంగాన్ని తనకు అనుకూలంగా మార్చుకోవటానికి అనుగుణమైన విధానాలను అమెరికా అమలు జరిపింది. మొదట ముక్కిపోయిన గోధుమలను భారత దేశానికి ఎగుమతి చేసి సొమ్ము చేసుకుంది. తమ దేశ ఎరువుల రంగానికి భారత దేశాన్ని పెద్ద మార్కెట్‌గా మార్చే వ్యూహాత్మక విధానాలకు సిద్ధమైంది. అందుకు ఫోర్డు ఫౌండేషన్‌ను ఉపయోగించింది. 1959లో భారత దేశానికి వచ్చిన ఈ ఫౌండేషన్ నాట్లు వేయటానికి ముందే పంటలకు కనీస మద్దతు ధర ప్రకటించాలని భారత ప్రభుత్వానికి సూచించింది. దానికి అనుగుణంగానే వ్యవసాయ ధరల కమిషన్ ఏర్పాటు కోసం 1964లో ఎల్‌కె ఝా అధ్యక్షతన కమిషన్ ఏర్పాటు చేసింది. దాని సిఫార్సుల ఆధారంగా 1965లో వ్యవసాయ ధరల కమిషన్ (ఎపిసి) ఏర్పడింది. ఇది ప్రతి సంవత్సరం మద్దతు ధర, సేకరణ గురించి ప్రకటిస్తుంది. ఎసిపిని 1985లో వ్యవసాయ వ్యయ, ధరల కమిషన్‌గా కేంద్ర ప్రభుత్వం మార్చింది. ముందుగానే మద్దతు ధర ప్రకటించమని ఫోర్డు ఫౌండేషన్ చెబితే, పంటల దిగుబడి పెంచటానికి సస్యవిప్లవం ప్రకటించమని ప్రపంచబ్యాంకు భారత ప్రభుత్వానికి చెప్పింది. సస్యవిప్లవం పేరుతో అమెరికా కంపెనీల ఎరువుల, పురుగు మందుల వ్యాపారానికి భారత దేశాన్ని ముఖ్య కేంద్రం గా మార్చటమే ప్రపంచ బ్యాంకు ఎత్తుగడ. ప్రపంచ బ్యాంకు సూచనలకు అనుగుణంగా 1966లో దేశంలో సస్యవిప్లవాన్ని ప్రభుత్వం ప్రకటించింది. అమెరికా నుంచి హైబ్రీడ్ విత్తనాలు, రసాయన ఎరువులు, పురుగు మందులు దేశంలోకి దిగుమతి అయ్యాయి. సస్యవిప్లవ ఫలితంగా రైతాంగానికి పంట ఖర్చులు పెరిగాయి. అందుకు తగ్గ ఆదాయం మాత్రం రైతాంగానికి లభించలేదు.

ఇలాంటి పరిస్థితుల్లో పంటలకు మద్దతు ధర అంశం ముందుకు వచ్చింది. ఈ సందర్భంగా జరుగుతున్న చర్చ లో విధాన నిర్ణేతలు, పరిశోధకులు, ఆలోచనాపరులు ప్రభుత్వ పెట్టుబడులు లేదా ఇన్‌పుట్ సబ్సిడీల ద్వారా ఉత్పత్తి వ్యయానికి మద్దతు మార్గాలను సూచించారు. 1964లో ఎల్‌కె ఝా కమిషన్ సిఫార్సుల మేరకు రైతాంగానికి మద్దతు ఇచ్చే విధానాన్ని ప్రభుత్వం స్వీకరించింది. ప్రభుత్వం ప్రకటించే మద్దతు ధర విధానం ఒక నిర్దిష్ట పంట ఉత్పత్తి వ్యయాన్ని అంచనా వేయటానికి అనుసరించే విధానాలను వ్యవసాయ ఖర్చుల ధరల కమిషన్ (సిఎసిపి) ప్రచురించిన వార్షిక ధరల విధాన నివేదిక లో పేర్కొన్నారు.

ఈ నివేదిక ప్రకారం సిఎసిపి భారత దేశంలో ప్రధాన పంటల సాగు ఖర్చును అధ్యయనం చేయటానికి 'సమగ్ర పథకాన్ని' 1971 నుండి అమలు చేసింది. ఈ పథకం ద్వారా మూడు సంవత్సరాల ఖర్చులను కలిపి పంటల ఉత్పత్తి ఖర్చును వ్యవసాయ ధరల కమిషన్ నిర్ణయిస్తుంది. ఈ విధానం రైతాంగ



ప్రయోజనాలను దెబ్బ తీస్తుంది. రెండు సంవత్సరాల పంట ఖర్చులు తక్కువా ఉంటే, ఆ ఖర్చును మూడవ సంవత్సరం పంట ఖర్చులతో కలిపి నిర్ణయించటం వలన పంట ఖర్చు తక్కువగా నమోదు అవుతుంది. దాన్ని ఆధారం చేసుకుని కేంద్ర ప్రభుత్వం ప్రకటించే మద్దతు ధర తక్కువ ప్రకటిస్తుంది. అంతేకాకుండా పంటల ఉత్పత్తి ఖర్చును రాష్ట్రాల వారీగా సేకరించి దానిని దేశ సగటుగా నిర్ణయించటం జరుగుతున్నది. ఒక పంటకు సాగు ఖర్చులో రాష్ట్రాల మధ్య వ్యత్యాసం ఉంది. దీనివల్ల ఎక్కువ ఖర్చు ఉన్న రాష్ట్రాలకు నష్టం జరుగుతున్నది. ప్రతి సంవత్సరం రాష్ట్రాల వారీగా పంట ఖర్చును లెక్కించి ఆయా రాష్ట్రాలకు విడిగా మద్దతు ధరను ప్రకటిస్తే రైతాంగానికి ప్రయోజనంగా ఉంటుంది. కేంద్ర ప్రభుత్వం అలా చేయకపోవటం రైతాంగ వ్యతిరేక విధానాలకు నిదర్శనం. ఒక పంటకు ఉత్పత్తి వ్యయం అనేది పంట కోసం పెట్టిన ఖర్చు, భూమి అద్దె, కుటుంబ శ్రమ, అప్పులకు వడ్డీ, మూలధనంపై వడ్డీ తదితరాలు లెక్కించి నిర్ణయించాలి.

అది సమగ్రంగా ఖర్చుగా ఉంటుంది. కేంద్ర ప్రభుత్వాలు, వ్యవసాయ వ్యయ ధరల కమిషన్ ఆ విధంగా పంట వ్యయాన్ని లెక్కించటం లేదు. బ్యాంకులు ఇచ్చే పంట రుణం ప్రామాణికంగా తీసుకుని పంటకు మద్దతు ధరను ప్రకటిస్తున్నాయి. ఫలితంగా రైతాంగానికి సేద్యం గిట్టుబాటుకాక అప్పుల్లో కూరుకు పోతున్నారు. వివిధ కమిషన్ల సూచనలు: ఎంఎస్ స్వామినాథన్ నేతృత్వంలోని జాతీయ రైతు కమిషన్ (ఎన్‌సిఎఫ్) కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి) సగటు ఉత్పత్తి వ్యయంకంటే (పంట ఖర్చు, కౌలు ఖర్చు, కుటుంబ శ్రమ, అప్పులకు వడ్డీ మొదలైన ఖర్చులు) కనీసం 50% ఎక్కువగా ఉండాలని సిఫార్సు చేసింది. 1979 -80లో ఉత్పత్తి వ్యయం అంచనాలపై ప్రత్యేక నిపుణుల (యస్‌ఆర్ సేన్) కమిటీ, 1990లో ఏర్పాటు చేయబడిన పంటల ఉత్పత్తి వ్యయ పద్ధతి సమీక్ష కోసం నిపుణుల (సిహెచ్ హనుమంతరావు అధ్యక్షతన) కమిటీ, పంటల వ్యయం గురించి సిఎసిపి ఉపయోగించిన పద్ధతికి సంబంధించిన అనేక సమస్యలు లేవనెత్తాయి. సేన్, భాటియా (2004) కమిటీలు కూడా యాజమాన్యంలోని భూమి అద్దె విలువను కూడా ఉత్పత్తి వ్యయంలో లెక్కించబడుతుందని ఎత్తిచూపారు. భూయజమాని మూలధనంపై వడ్డీ ఖర్చు 10%గా అంచనా వేసింది. ఈ సిఫార్సులను ప్రభుత్వాలు, సిఎసిపి పరిగణనలోకి తీసుకోలేదు.

2014లో మోడీ నాయకత్వాన మొదటిసారి ఎన్‌డిఎ ప్రభుత్వం ఏర్పడినప్పుడు 2022 నాటికి రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని చెప్పింది. ఇంతవరకు ఆచరణలో అమలు జరగకపోగా నేడు దాని ఊసే ఎత్తటం లేదు. రైతుల ఆదాయం పెరగకపోవటం పైన, మద్దతు ధరల పైన మోడీ ప్రభుత్వంపై వివిధ రూపాల్లో వ్యతిరేకత పెరుగుతూ ఉండటంతో, స్వామినాథన్ కమిషన్ సిఫార్సులకు అనుగుణంగా పంట ఉత్పత్తి వ్యయంపై అదనంగా 50% పెంచి మద్దతు ధరను ప్రకటిస్తామని మోడీ ప్రభుత్వం ప్రకటించింది. ఇక్కడే మోడీ ప్రభుత్వ వంచన బయటపడింది.

స్వామినాథన్ కమిషన్ చెప్పినట్లు అన్ని రకాల ఖర్చులను లెక్కించకుండా, ఒక్క పంట ఖర్చునే తీసుకుని దానిపై 50% పెంచి మద్దతు ధరను ప్రకటిస్తున్నది. 2024 -25 సంవత్సరానికి ఎకరా సేద్యపు పంట ఖర్చు 28 వేలుగా నిర్ధారించి, సగటు దిగుబడి 20 క్వింటాళ్లు నిర్ణయించి, క్వింటాల్ ఉత్పత్తి ఖర్చు రూ. 14 వందలు పేర్కొని దానిపై 50% పెంచి 2100 రూపాయలుగా ప్రకటించి దాన్ని 2300 రూపాయలకు పెచింది. పంట ఖర్చు, కౌలు ఖర్చు, కుటుంబ శ్రమ, అప్పుల వడ్డీలతో వాస్తవ వ్యయం రూ. 64 వేలు. క్వింటాల్ ఉత్పత్తి ఖర్చు రూ. 3200. దానిపై 50% కలిపితే 4,800 రూపాయలుగా మద్దతు ధర ప్రకటించాలి.

దీన్ని గమనించినప్పుడు స్వామినాథన్ సిఫార్సులను మోడీ ప్రభుత్వం వక్రీకరించి విధానం తెలుస్తుంది. మద్దతు ధరలకు చట్టబద్ధత కల్పించటానికి నిరాకరిస్తున్నది. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తానని, మద్దతు ధర 50% పెంచుతానని మోసపుచ్చుతూ వచ్చిన మోడీ ప్రభుత్వం మూడు వ్యవసాయ చట్టాల ద్వారా మద్దతు ధరలకే మంగళం పాడి పంటల సేకరణ నుంచి తప్పుకుంటే, ఆ చట్టాలకు వ్యతిరేకంగా రైతాంగ ఉద్యమం ఉవ్వెత్తున సాగటంతో, చట్టాలను ఉపసంహరించుకోక తప్పలేదు. స్వతంత్ర పాలన ప్రారంభం నుండి నేటి వరకు పాలక ప్రభుత్వాలన్నీ రైతాంగ వ్యతిరేక విధానాలనే అనుసరించాయి.

రైతాంగ ప్రయోజనాలను హరించి, బడా వ్యాపారుల ప్రయోజనాలకు అనుకూలంగా పంటల మద్దతు ప్రకటిస్తున్నాయి. గిట్టుబాటు గాని ధరల వల్ల అప్పుల ఊబిలో కూరుకుపోయారు. నాలుగు లక్షల మంది రైతులు అప్పులు తీర్చే మార్గం కనపడక బలవన్మరణాల పాలయ్యారు. రైతాంగం, రైతు, రైతు కూలీ సంఘాలు పంటలకు న్యాయబద్ధమైన మద్దతు ధరలు ప్రకటించి, వాటికి చట్టబద్ధత కల్పించి, ప్రభుత్వమే కొనుగోళ్లు చేయాలనే డిమాండ్‌తో ఉద్యమాలు చేస్తున్నాయి. ఆ ఉద్యమాలను ఉధృతం చేసి మోడీ ప్రభుత్వం దిగి వచ్చేలా చేయాలి. అప్పుడే న్యాయమైన మద్దతు ధర లభిస్తుంది.

# కులమనే వ్యర్థవాదన దేనికి?

%నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్, హార్వర్డ్ మెడికల్ స్కూల్, మన హైదరాబాద్‌లోని సిసిఎంబి సంస్థలు, జన్యుపరమైన పరీక్షల ద్వారా కులం చరిత్రను వివిధ ప్రజల్లో ఉన్న జన్యువులను పరీక్షించారు. అండమాన్, నికోబార్‌లోని ఆదివాసులలో మినహా మిగతా వారందరి లో పెద్దగా తేడాలు లేవని తేల్చారు. ఉత్తర, దక్షిణ భారత దేశ ప్రజల మధ్య కొన్ని తేడాలున్నట్లు గమనించారు. కాని కులాల మధ్య పెద్దగా చెప్పుకోదగ్గ మార్పులు లేవని గమనించారు. అంతేకాకుండా భారత దేశంలోని కులాలు అన్ని ఒక దానినొకటి కలిసిపోయాయని తమ అధ్యయనంలో పేర్కొన్నారు. ఉత్తర భారతదేశం మీద యురేసియా ప్రభావం ఉంటే, దక్షిణ భారత దేశం మీద దక్షిణాసియా, ఆగ్నేయాసియా ప్రజల జన్యువులతో కలుస్తున్నాయని తమ పరిశోధనల ద్వారా వెల్లడించారు. రాహుల్ గాంధీ వంశం గురించి మాట్లాడితే లేదా ఆయన తల్లిదండ్రులు, తాత నాయనమ్మలు గురించి చెబితే ఒకప్పుడు గొప్పగా చెప్పుకునేవాళ్లు. ఎందుకంటే కులం, మతం పట్టింపులు లేకుండా వాళ్లు తమ జీవితాలను పంచుకున్నారని కొనియాడేవాళ్లు. రాజీవ్ గాంధీ క్రిస్టియన్ అయిన సోనియా గాంధీని, రాహుల్ గాంధీ సోదరి ప్రియాంక గాంధీ కూడా క్రిస్టియన్‌ను వివాహం చేసుకున్నారు. ఇది భారత దేశంలో ఒక మార్గదర్శకమై న జీవన విధానం అభినందించాల్సిందే. అయితే ఇటీవల రాజకీయ ప్రయోజనా ల రీత్యా కులం, మతం స్వచ్ఛత, పవి త్రతల గురించి చర్చ ఎక్కువైంది. ప్రగ తిశీల జీవన విధానాన్ని తప్పుబట్టి ఒక మతాన్ని, కులాన్ని కించపరిచే చర్యలు ఎక్కువవుతున్నాయి.

ఆచార్యదేవా ఏమంటివే మంటివి ?
జాతి నెపమున సూత సుతునకిందు
నిలువ అర్హత లేదందువా
ఎంత మాట, ఎంత మాట
ఇది క్షాత్ర పరీక్ష కానీ
క్షత్రియ పరీక్ష కాదే%ొ%ఈ డైలాగులు తెలుగు ప్రజలకు ప్రత్యేకించి సాహిత్యాభిలాషులకు సుపరిచితమే. ఈ డైలాగుల సారం, సారాంశం కూడా అందరికీ తెలిసినదే. ఇది పురాణం. కాని ఒక సంఘటన, సందర్భం మనకు ఇది వివరించగలదు. కౌరవులు, పాండవులు తమ అస్త్ర, శస్త్ర విద్య విన్యాసములను ప్రదర్శిసుండగా అక్కడే ఉన్న ఒక యువకుడు కర్ణుడు. కులాన సూతుడు. ఆ అస్త్ర, శస్త్ర పోటీలో పాల్గొనడానికి అనుమతిని అడగగా, కౌరవ, పాండవుల గురువు ద్రోణాచార్యుడు అభ్యంతరం తెలిపిన సందర్భంగా యువరాజు సుయోధనుడు తన ప్రతిఘటనను తెలియజేసిన సందర్భమిది. ఆ రోజుల్లోనే కులంపైన తన ధిక్కార స్వరం వినిపించిన గొప్ప ధీరోధాత్తుడు. అదే భారత దేశంలో కులం స్వచ్ఛతను, పవిత్రతను ప్రశ్నించి, ఈ కులాలన్ని ఏనాడో కలగలిసిపోయాయని, కులం తనకు తాను దడి గట్టుకొని లేదని, అవసరాల రీత్యా అందరూ ఒకరితో ఒకరు కలిసి పోయారని, అందువల్ల కులం, కులం అని కేకలు వేయడం వృథా ప్రయాస అని తన నిరసనను సుయోధనుడు వ్యక్తపరిచాడు. ఆ తర్వాత అనేక మంది ఇదే విషయాన్ని తమ అధ్యయనాలు, పరిశోధనల ద్వారా రుజువు చేశారు. ప్రస్తుతం ఈ పురాణం ఎందుకు చెప్పాల్సి వచ్చిందంటే, ఇటీవల తెలంగాణ రాజకీయాల్లో ఇటువంటి చర్చే మళ్లీ మొదలైంది. బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్న వాళ్లు దీనిని లేవనెత్తారు. పేర్లు ప్రస్తావించడం అనవసరం. ఎందుకంటే, వ్యక్తులు ముఖ్యం కాదు. వాళ్ళు ప్రస్తావించిన అంశం మనం చూడాలి. ఒక నాయకుడు పేరు ప్రస్తావించి ఆయనదే కులం, ఏ మతం అని ప్రశ్నించారు.

కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీని ఉద్దేశించి బహిరంగంగానే ఈ ప్రశ్నను వేశారు. ఆయన హిందువు కాదని, ఆయన తండ్రి పార్సి ముస్లిం అయినందు వల్ల ఆయన ముస్లిం అవుతారని కూడా స్పష్టంగా పేర్కొన్నారు. అయితే దానికి జవాబుగా, కాంగ్రెస్ నాయకులు మరొక చివరికి వెళ్లి రాహుల్ గాంధీ బ్రాహ్మణుడు అని వాదించారు. రాహుల్ గాంధీ వంశం గురించి మాట్లాడితే లేదా ఆయన తల్లిదండ్రులు, తాతనాయనమ్మలు గురించి చెబితే ఒకప్పుడు గొప్పగా చెప్పుకునేవాళ్లు. ఎందుకంటే కులం, మతం పట్టింపులు లేకుండా వాళ్లు తమ జీవితాలను పంచుకున్నారని కొనియాడేవాళ్లు. రాజీవ్ గాంధీ క్రిస్టియన్ అయిన సోనియా గాంధీని, రాహుల్ గాంధీ సోదరి ప్రియాంక గాంధీ కూడా క్రిస్టియన్‌ను వివాహం చేసుకున్నారు. ఇది భారత దేశంలో ఒక మార్గదర్శకమైన జీవన విధానం అభినందించాల్సిందే. అయితే ఇటీవల రాజకీయ ప్రయోజనాల రీత్యా కులం, మతం స్వచ్ఛత, పవిత్రతల గురించి చర్చ ఎక్కువైంది. ప్రగతిశీల జీవన విధానాన్ని తప్పుబట్టి ఒక మతాన్ని, కులాన్ని కించపరిచే చర్యలు ఎక్కువవుతున్నాయి. గతంలో చాలా మంది జాతీయ స్థాయి నాయకులు, మేధావులు, రచయితలు, కళాకారులు తమ తమ మతాలతో సంబంధం లేకుండా భారతీయులంతా ఒక్కటేనని, అంతేకాకుండా మనమంతా విశ్వ నరులమని ప్రకటించుకున్నారు. కాని ఇటీవల రాహుల్ గాంధీ మీద చేసిన వ్యాఖ్యలు ఏ మాత్రం ఒక హోదాను, స్థాయిని సూచించడం లేదు. రాహుల్ గాంధీ కులం భారతీయత, మతం సోదరత్వం అంటే తప్పేమీ కాదు. అయితే నాయకులు వాళ్ల వాళ్ల పుట్టుకల మీద, వంశ చరిత్రల మీద కంటే వారి విధానాలను, రాజకీయాలను విమర్శిస్తే బాగుంటుంది. అంతేకాని పుట్టుకల మీద చర్చ చేస్తే అది చవకబారు తనమే అవుతుంది. మనం భారతీయులం. భరతుడు పరిపాలించాడు కాబట్టే మనది భారత దేశం అయిందని ఇప్పటికీ మనం చెప్పుకుంటున్నాం. ఇది నిజం కాదు. అది వేరే సందర్భంగా మనం చర్చించుకోవచ్చు. ఇప్పటి వరకు మనం భరతుని వారసులమని ప్రకటించుకుంటున్నాం. అంటే మన మూల పురుషుడు భరతుడు. ఆయన పుట్టుక ఏమిటి? ఇది కూడా మనందరకు తెలిసిందే. రాజర్షి విశ్వామిత్రుడు పుట్టుకతో క్షత్రియుడు, కర్మేణ బ్రాహ్మణుడు, దేవ వేశ్య మేనకకు పుట్టిన ఆడబిడ్డ శకుంతల. క్షత్రియుడైన దుశ్యంతుడు, శకుంతలకు జన్మించిన వాడు భరతుడు. ఇప్పుడు భరతుడిది ఏ కులం. ఆ పరంపరలో వచ్చిన మనందరిది ఏ కులం? దీనికి కొనసాగింపుగానే ఇటీవల జన్యుపరమైన పరిశోధనల్లో ఇవే విషయాలు వెల్లడయ్యాయి. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్, హార్వర్డ్ మెడికల్ స్కూల్, మన హైదరాబాద్‌లోని సిసిఎంబి సంస్థలు, జన్యుపరమైన పరీక్షల ద్వారా కులం చరిత్రను వివిధ ప్రజల్లో ఉన్న జన్యువులను పరీక్షించారు. అండమాన్, నికోబార్‌లోని ఆదివాసులలో మినహా మిగతా వారందరిలో పెద్దగా తేడాలు లేవని తేల్చారు. ఉత్తర, దక్షిణ భారత దేశ ప్రజల మధ్య కొన్ని తేడాలున్నట్లు గమనించారు. కాని కులాల మధ్య పెద్దగా చెప్పుకోదగ్గ మార్పులు లేవని గమనించారు. అంతేకాకుండా భారతదేశంలోని కులాలు అన్ని ఒక దానినొకటి కలిసిపోయాయని తమ అధ్యయనంలో పేర్కొన్నారు. ఉత్తర భారతదేశం మీద యురేసియా ప్రభావం ఉంటే, దక్షిణ భారత దేశం మీద దక్షిణాసియా, ఆగ్నేయాసియా ప్రజల జన్యువులతో కలుస్తున్నాయని తమ పరిశోధనల ద్వారా వెల్లడించారు.

# రిటైర్ అయ్యి ఇంటి దగ్గర ఉంటున్న వాళ్ల కోసమే ఈ స్పెషల్ సర్వీస్!





మధ్యతరగతి జీవితం.. బాధ్యతల బందిఖానా. చదువు, పెళ్లి, కుటుంబం, పిల్లలు, చదువులు, వాళ్ల వివాహాలు, అంతలోనే రిటైర్మెంట్. ఆ పరుగులో పడిపోయి నాలుగు గోడలే ప్రపంచంగా బతికేస్తారు. అసలుసిసలు ప్రపంచాన్ని దర్శించే అవకాశమే ఉండదు. అరవై తర్వాతబోలెడంత తీరిక ఉన్నా.. ఎక్కడికీ వెళ్లాలనిపించదు. 'ఓపిక లేకపోవడం అనేది ఓ మానసిక జాడ్యం. మీరు ప్లాన్ చేసుకోండి. మేం తీసుకెళ్తాం' అంటున్నారు కొందరు టూర్ ఆపరేటర్లు. మధ్యతరగతి జీవితం.. బాధ్యతల బందిఖానా. చదువు, పెళ్లి, కుటుంబం, పిల్లలు, చదువులు, వాళ్ల వివాహాలు, అంతలోనే రిటైర్మెంట్. ఆ పరుగులో పడిపోయి నాలుగు గోడలే ప్రపంచంగా బతికేస్తారు. అసలుసిసలు ప్రపంచాన్ని దర్శించే అవకాశమే ఉండదు. అరవై తర్వాతబోలెడంత తీరిక ఉన్నా.. ఎక్కడికీ వెళ్లాలనిపించదు. 'ఓపిక లేకపోవడం అనేది ఓ మానసిక జాడ్యం. మీరు ప్లాన్ చేసుకోండి. మేం తీసుకెళ్తాం' అంటున్నారు కొందరు టూర్ ఆపరేటర్లు.సీనియర్ సిటిజన్లకు పెన్షన్లు వస్తుంటాయి. ఎంతోకొంత పొదుపు సొమ్మూ ఉంటుంది. లేనిదల్లా.. ఉత్సాహమే. ఆ ఒక్కటి అందించగలిగితే.. అరవైలలో ఇరవై వచ్చేస్తుంది. బాక్సర్ వేసుకుని, బ్యాక్‌ప్యాక్ తగిలించుకుని టూర్లకు సిద్ధం అవుతారు. ఢిల్లీకి చెందిన 'సీనియర్ వరల్డ్' అనే సంస్థ ఆ వయోధిక యాత్రికులకు టూర్ ఆపరేటర్‌గా వ్యవహరిస్తుంది. రంగురంగుల చేపలు, పగడాల దిబ్బలతో కనువిందు చేసే సముద్ర గర్భంలో ఈదులాడటం అంటే కలల ప్రపంచంలో అడుగుపెట్టడమే. కాకపోతే.. సాహస విన్యాసాలు చేయడం, పర్వతాలను అధిరోహించడం పెద్దలకు తలకుమించిన పనిలా అనిపిస్తుంది. అంతరిస్క్ ఎందుకని.. ఏ కాశీయాత్రకో పరిమితం అవుతారు. ఇప్పుడు అదంతా గతం. వృద్ధులను సుదూర పర్యటనలకు తీసుకెళ్లడానికి, వారికి సాహసకృత్యాలను పరిచయం చేయడానికి కొన్ని సంస్థలు తమవంతు ప్రయత్నాలు ప్రారంభించాయి. వాటిలో ఢిల్లీ సమీపంలోని గురుగ్రామ్‌కు చెందిన'సీనియర్ వరల్డ్' ప్రముఖమైంది.

దీన్ని రాహుల్ గుప్తా, ఎంపీ దీపు అనే జంట ఆంత్రప్రెన్యూర్స్ ప్రారంభించారు.మొదట్లో సంస్థ సేవలు ఆన్‌లైన్‌లో వృద్ధులకు జీవనశైలి చిట్కాలు అందించడానికి, అవసరమైన వస్తువులు సరఫరా చేయడానికే పరిమితం. క్రమంగా యాత్రలకూ విస్తరించారు. తొలి ప్రయాణికులు ఢిల్లీ వాస్తవ్యులైన.. కెకె రిఖీ, ఆయన భార్య సుధ. ఇద్దరూ 70లలో ఉన్నవాళ్లే. రిఖీ ఆర్మీ ఉద్యోగి కావడంతో క్షణం కూడా తీరిక ఉండేది కాదు. దీంతో ఆ దంపతులు తరచూ తమ పర్యటనలను వాయిదా వేసుకునేవారు. ఆ వెలితిని తీర్చుకునేందుకు రిఖీ రిటైర్మెంట్ తర్వాత.. సీనియర్ వరల్డ్‌ను ఆశ్రయించారు. గడచిన రెండేండ్లలో మూడుసార్లు ప్రపంచాన్ని చుట్టొచ్చారు ఇద్దరూ. సీనియర్ వరల్డ్ ఇప్పటివరకు 200కు పైగా ట్రిప్పులు వేసింది. వీటిలో భూటాన్, ఇండోనేసియా, సింగపూర్, కెన్యా సహా పాతిక విదేశాలు ఉన్నాయి.సుదూర ప్రయాణాలు పెద్దలకు సవాలే.

ఓ వయసుకు వచ్చాక ఏదో ఒక ఆరోగ్య సమస్య వారిని ఇబ్బందిపెడుతూ ఉంటుంది. అందుకే, పర్యాటక బృందం బాగోగులు చూసుకోవడానికి ఓ నిపుణుడైన కేర్ మేనేజర్ ఉంటాడు. 'ఎన్నో ఏండ్ల నుంచీ కలలుగా మిగిలిపోయిన యాత్రా స్వప్నాలను నిజం చేయడమే మా లక్ష్యం. ప్రయాణికుల భద్రత మా తొలి ప్రాధాన్యం' అంటారు సీనియర్ వరల్డ్ సహ-వ్యవస్థాపకురాలు దీపు. ఇటీవలి పర్యటనలో ఒక యాత్రికుడికి కౌలాలంపూర్‌లో గుండెపోటు వచ్చింది. టూర్ మేనేజర్ అతని సంరక్షణ బాధ్యతలు తీసుకున్నాడు. ప్రాణాలనూ కాపాడాడు. ఇప్పటివరకు 5,000 మంది పెద్దలు 'సీనియర్ వరల్డ్' సేవలను వినియోగించుకున్నారు. చార్జీలు.. ఐదు రాత్రులకు ఒక్కరికి 50,000 రూపాయల నుంచి చార్జీలు మొదలవుతాయి.గురుగ్రామ్‌లో 2006లో ఓ టెలికాం కంపెనీలో పనిచేస్తున్నప్పుడు.. దీపు, గుప్తా తొలిసారి కలుసుకున్నారు. ఇద్దరివీ ఒకే రకం ఆలోచనలు. పెద్దలు తమ జీవితాన్ని తమకు నచ్చినట్టు, ఎవ్వరి మీదా ఆధారపడకుండా గడిపేట్టు ఓ ప్రాజెక్ట్ డిజైన్ చేయాలని భావించారు. తమ కార్పొరేట్ బాధ్యతలను సమన్వయం చేసుకుంటూనే పెద్దల కోసం పనిచేసే దిశగా అడుగులు వేశారు. సాధారణంగా వయసు మీద పడుతున్న కొద్దీ శారీరక, మానసిక సమస్యలు చుట్టుముడతాయి. ఇట్టే కుంగుబాటుకు లోనవుతారు. కాబట్టి, పెద్దలు వృద్ధాప్యాన్ని భారంగా భావించకుండా, దాన్నో సానుకూలమైన మార్పుగా భావించేలా.. తమ సేవలను అందుబాటులోకి తెచ్చారు. వారికి నమ్మకమైన సేవలను అందిస్తూ మన్ననలను చూరగొన్నారు. అలా సీనియర్ వరల్డ్‌ను ఫేస్‌బుక్‌లో అనుసరించే వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతూ వచ్చింది. ఇప్పుడు దాదాపు మూడు లక్షలకు చేరుకుంది.దీపు, గుప్తా తమ సంస్థను ఎక్స్‌ప్రెస్, ఎంగేజ్, ఎక్స్‌ప్లోర్, ఎంజాయ్ అనే నాలుగు 'ఈ'ల చుట్టూ నిర్మించుకున్నారు. అన్నట్టు వీరికి 'సిల్వర్ వింగ్స్' అనే యాప్ కూడా ఉంది. దీని ద్వారా వివిధ ఆన్‌లైన్ సేవలు అందిస్తున్నారు. ఇందులో పజిల్స్, క్విజ్‌లు, ఫిట్‌నెస్ చిట్కాలు, ధ్యానం, ఆరోగ్యానికి సంబంధించిన వీడియోలు ఉంటాయి. అలా వృద్ధులుమానసికంగా, శారీరకంగా ఆరోగ్యంగా ఉండేలా తమవంతు ప్రయత్నిస్తున్నారు. సామాజికంగా చురుగ్గా ఉండేందుకు సాయపడుతున్నారు. మలిసంధ్యలో ఉన్నవారికి.. ప్రపంచం ఎంతో అందమైందని చెప్పే ప్రయత్నం చేస్తున్నారు. 'ఇలాంటి సంస్థలు అందుబాటులో ఉంటే మన సంశయాలన్నీ పక్కన పెట్టేసి ప్రతి క్షణాన్నీ పరిపూర్ణంగా ఆస్వాదించవచ్చు' అంటారు గురుగ్రామ్‌కు చెందిన 70 ఏండ్ల పరమ్‌జీత్ ఖరల్. ప్రయాణాలు మనిషికి కొత్త గాలిని పరిచయం చేస్తాయి. కొత్త జ్ఞాపకాలను మూటగట్టి ఇస్తాయి. ఈ దశలో వయోధికులకు కావలసింది కూడా ఆ కొద్దిపాటి మార్పే.

# ఈ రహదారి ప్రపంచపు ఎనిమిదో వింత'



తెల్లటి కొండల నడుమ మలుపులు తిరుగుతూ పోతున్న 1300 కిలోమీటర్ల పొడవున్న కారకోరం రహదారి... కేవలం రవాణాకు మాత్రమే కాదు. సాహసాలు చేయాలనుకునే వారికి, ప్రకృతిలోకి పరుగులు తీయాలనుకునే వాళ్లకు స్వాగతం పలుకుతోంది.పర్వతాల మీదుగా వచ్చే చల్లటి గాలి కారు విండోలో నుంచి దూసుకొచ్చి మొహాన్ని తాకుతోంది.పర్వతాల సమూహం మధ్య నుంచి కారు వెళుతోంది. నడి వేసవిలోనూ భూమికి 7వేల మీటర్ల ఎత్తులో ఉన్న కొండ అంచుల మీద మంచు దట్టంగా అల్లుకుంది.హిమానీనదాల నుంచి వస్తున్న నీరు నదిలోని జలచరాలకు కొత్త శక్తిని అందిస్తోంది. పాకిస్తాన్‌లో అత్యంత ఎత్తైన హుంజా లోయకు షాంగ్రిలా అని బ్రిటిష్ నవలా రచయిత జేమ్స్ హిల్టన్ మంచి పేరే పెట్టారు. నేను కారకోరం హైవే మీదుగా ప్రయాణిస్తున్నాను. ప్రపంచంలోని అద్భుతమైన రాతి ఫలకాల మధ్య నుంచి వెళుతుందీ రహదారి. దీన్ని ప్రపంచ ఎనిమిదో వింతగా భావిస్తుంటారు. ఈ రోడ్‌మీద ప్రయాణించాలనేది చాలా మంది కల.ఇది ఒకప్పుడు సిల్క్‌రోడ్డులో బాగం. ఈ మార్గానికి శతాబ్దాల క్రితమే పూర్వీకులు పునాదులు వేశారు.అయితే 1978 వరకూ అంతగా అస్థిత్వంలో లేదు. 1978లో 24వేల మంది పాకిస్తానీ, చైనా కార్మికులు 20 ఏళ్ల పాటు ఈ మార్గాన్ని నిర్మించారు. అప్పటి నుంచి వాహనాల రాకపోకల కోసం అధికారికంగా ప్రారంభించారు. దీంతో ఈ మారుమూల ప్రాంతంలో వాణిజ్యం, పర్యటకం, ప్రయాణాలు పెరిగాయి.1300 కిలోమీటర్ల పొడవున్న ఈ రహదారి పాకిస్తాన్ రాజధాని ఇస్లామబాద్ సమీపంలో ఉన్న చిన్న పట్టణం హసన్ అబ్దల్ నుంచి కుంజేరబ్ మీదుగా చైనాలోని షిన్జియాంగ్ ప్రాంతంలో ఉన్న కష్గర్ వరకూ వెళుతుంది. ఒక దేశం నుంచి మరో దేశంలోకి అది కూడా సముద్ర మట్టానికి 4700 మీటర్ల ఎత్తులో నిర్మించిన అతి పెద్ద రహదారి ఇది. ఈ మార్గంలో 194వ కిలోమీటర్ వద్ద హంజా లోయలోకి వెళ్లేందుకు ఈ హైవే దిగి పక్కనున్న మరో రోడ్డులోకి వెళ్లాలి. లోయ చుట్టూ ఉన్న కొండలనే కారకోరం పర్వత శ్రేణిగా పిలుస్తారు. వీటి వల్లనే ఈ రహదారికి ఆ పేరు వచ్చింది. హిమానీ నదాల నుంచి వచ్చే స్వచ్ఛమైనజలాలు, ఆ నీటిని నింపుకున్న సరస్సులు, చుట్టూ మంచు అల్లుకున్న శిఖరాల మధ్య ఉన్న ఈ ప్రాంతం అసాధారణ ప్రకృతి రమణీయతతో మన ప్రయాణాన్ని మరింత ఆహ్లాదకరంగా మారుస్తుంది. ప్రయాణం ముందుకు సాగే కొద్దీ లోయలోని ప్రజల జీవన విధానం, వారి సంప్రదాయాలు ఈ ప్రాంతాన్ని మరింత ప్రత్యేకంగా మారుస్తున్నాయి.



షిన్జియాంగ్- అఫ్గానిస్తాన్‌లోని వఖాన్ కారిడార్ మధ్య గిల్గిత్ బాల్టిస్తాన్ ప్రాంతంలో పొదలా అల్లుకుపోయినట్లు కనిపించే హంజావ్యాలీ భౌగోళిక కారణాల వల్ల 20వ శతాబ్ధం వరకూ ప్రపంచానికి దూరంగా ఉంది. మొదట్లో బురుషో, వాఖి తెగలకు ఆవాసంగా ఉన్న ఈ ప్రాంతానికే ప్రత్యేకమైన భాష, సంగీతం, సంస్కృతి, సంప్రదాయం ఉన్నాయి. అవి ఇక్కడే తప్ప పాకిస్తాన్ కానీ, ప్రపంచంలో మరే ప్రాంతంలోనూ కనిపించవు.కారకోరం హైవే ప్రారంభించిన తర్వాత ఈ ప్రాంతం మీద ప్రతికూల ప్రభావం మొదలై, ఇక్కడి పర్యావరణాన్ని ధ్వంసం చేసింది. అంతే కాకుండా ఇక్కడున్న తెగల్లో నుంచి అనేకమంది తమ సంప్రదాయ జీవితాన్ని వదిలేసి కొత్తరకమైన వాటిని అలవాటు చేసుకున్నారు. వసంత కాలానికి స్వాగతం పలుకుతూ స్థానికులు కొన్ని రోజుల పాటు చేసుకునే గియానీ పండగలో బాగంగా సంప్రదాయబద్ధమైన దుస్తులు ధరించడం తగ్గిపోయింది. అయినప్పటికీ కొంతమంది మాత్రం హంజావ్యాలీ సంప్రదాయాన్ని కాపాడేందుకు గట్టిగా కృషి చేస్తున్నారు.విజయనగర సామ్రాజ్యం: దక్షిణ భారతంలో చిట్టచివరి హిందూ సామ్రాజ్యం ఎలా పతనమైంది? తళ్లికోట యుద్ధంలో నలుగురు సుల్తానులు ఏకమై ఎలా ఓడించారు

నా ప్రయాణంలో మొదటి మజిలీ అల్టిట్ గ్రామం. ఈ ఊరిలో 11 వందల ఏళ్ల పైబడిన చరిత్ర ఉన్న కోట నాటి సంస్కృతిని చాటి చెబుతూ సగర్వంగా నిలబడి ఉంది. ఇక్కడున్న ఓ కెఫేలో సంగీత కళాకారుడు ముజిబ్ రుజిక్‌ను కలిశాను. కారకోరం పర్వత శ్రేణిలో 7788 మీటర్ల ఎత్తున్న రకపోషి, 7266 మీటర్ల ఎత్తున్న డిరన్.. మంచు కప్పుకున్న ఈ శిఖరాల మధ్య కెఫే ఉంది. కెఫేకు కొంచెం దూరంలో లెయిఫ్ లార్సన్ మ్యూజిక్ సెంటర్ ఉంది. హంజా వ్యాలీలో తరతరాలుగా వస్తున్న సంప్రదాయ సంగీతాన్ని తర్వాతి తరానికి నేర్పిస్తోంది.మేము సంగీతం మీద ఆధారపడ్డాం, ఎందుకంటే జీవితంలోని ప్రతీ అంశంలోనూ సంగీతం ముడిపడి ఉంది. మీరు వ్యవసాయం చేస్తున్నా లేక గోధుమ పంట కోస్తున్నా మేము సంప్రదాయ పాటలు పాడుతూ ఆ పని చేస్తామని రుజిక్ చెప్పారు. అయితే ఈ తరం వాళ్లకు వాటి గురించి తెలియడం లేదని సంగీతం నేర్పించడంమొదలు పెట్టిన తర్వాత వాళ్లిప్పుడు తమ సంస్కృతి ఎంత ముఖ్యమో తెలుసుకుంటున్నారని ఆయన నాతో అన్నారు.

ఈ మ్యూజిక్ సెంటర్‌ను 2016లో ప్రారంభించారు. అయితే జియా అల్ కరీమ్ పిల్లలకు సంగీతం నేర్పడం మొదలు పెట్టాకనే ఇది పని చేయడం మొదలైందని రుజిక్ వివరించారు. జానపద సంగీతాన్ని హాబీగా ఎంజాయ్ చేస్తున్న అల్టిట్ గ్రామంలో ఇక్కడే పుట్టి పెరిగిన ఉల్ కరీమ్ సంగీతంలో డిగ్రీ సాధించడంతో పాటు అనేక రకాల సంగీత వాద్య పరికరాలను వాయించడంలో నైపుణ్యం సంపాదించారు.

ఇక్కడ ఈ ఘనత సాధించింది ఆయనొక్కరే. 2022లో ఓ మోటార్ సైకిల్ ప్రమాదంలో మరణించే వరకు వందమందికిపైగా విద్యార్థులకు ఆయన సంగీతం నేర్పించారు.విద్యార్థులు సంగీతం నేర్చుకునే గదిలోకి రుజిక్ నన్ను తీసుకెళ్లారు. అదొక ఇల్లులాగే ఉంది. ఆ గదిలో నాలుగు గోడలకు దుషెక్ అని పిలిచే దిండు గలీబులు, దిరోస్ అని పిలిచే దిండ్లు వారగా వేసి ఉన్నాయి. అక్కడ దాదాపు 12 మంది విద్యార్థులు ఉన్నారు. పాకిస్తాన్ జాతీయ అతివాద దేశమైనా హంజా లోయలో ఉదారవాదం, స్వేచ్ఛ ఎక్కువ. ఇస్లాం ఆధిపత్యం ఎక్కువగా ఉన్నా.. ఇస్లాంలోని ఆధునిక తరం సహనం, మహిళల హక్కుల్ని ప్రోత్సహిస్తోంది. ఆడపిల్లలు స్వేచ్ఛగా ఆడుకోవచ్చు, చదువుకోవచ్చు, మహిళలు చాలా మంది యూనివర్సిటీలకు వెళ్లి చదువుకుంటున్నారు. లింగ వివక్ష లేకుండా అన్ని రంగాల్లో అందరికీ అవకాశాలు కల్పించడం అభినందించాల్సిన అంశం. సంగీతం నేర్చుకునేందుకు గదిలో కూర్చున్న వారిలో రుబాబ్ అని పిలిచే వీణ లాంటి వాయిద్యాన్ని పట్టుకున్న బాలికలు కూడా ఉన్నారు.



ముగ్గురు విద్యార్థులు "హరీప్" మ్యూజిక్ గురించి వివరించే క్రమంలో( హంజా ట్యూన్స్‌ని పిలిచే స్థానిక సంప్రదాయ పదం). పొడవాటి, సన్నటి వీణ లాంటి పరికరాన్ని వాయిస్తున్నారు. దానికి సపోర్టివ్‌గా ఎరుపు, ఆకుపచ్చ రంగుల్లో గీతలతో ఉండి డడాంగ్ అని పిలిచే పెద్ద డ్రమ్ము కూడా ఉంది. హంజా లోయలో ఏళ్ల తరబడి వారసత్వంగా వస్తున్న ఆ జానపద ధ్వనులు గాలినంతా ఆవరించి నన్ను మైమరిపించాయి. మరో లోకానికి తీసుకెళ్లాయి. మాటల్లో వివరించలేని అనుభూతిని మిగిల్చాయి.పాత అల్టిట్‌లో రాళ్లు పరిచి ఉన్న బాట మీదుగా మళ్లీ కారకోరం హైవే మీదకు వచ్చాను. అక్కడ నుంచి స్థానికంగా గౌజాల్ అని పిలిచే అప్పర్ హంజాలోకి అడుగు పెట్టాను.సెంట్రల్ హంజాలో ఉన్న సంస్కృతి సంప్రదాయాలే పాటిస్తున్నప్పటికీ గౌజాలీలు వాఖి భాష ఎక్కువగా మాట్లాడుతున్నారు. వీరు వందల ఏళ్ల క్రితం పక్కనే ఉన్న వఖాన్ కారిడార్ నుంచి ఇక్కడకు వలస వచ్చి ఉండవచ్చు. రహదారి ప్రారంభించకముందు హంజాలోని ఈ రెండు ప్రాంతాల్లో ఒక దాని నుంచి మరొక దానికి చేరుకోవడానికి రోజులు పట్టేది. అయితే ఇప్పుడు గంటలోపే చేరుకోవచ్చు. ఈ ప్రాంతంలోకి అడుగు పెట్టగానే దట్టమైన నీలి రంగులో ఉన్న అట్టాబాద్ సరస్సు నాకు స్వాగతం పలికింది.అట్టాబాద్ సరస్సు సహజంగా ఏర్పడింది కాదు. దాని వెనుక ఓ విషాదం ఉంది. ఈ సరస్సు ప్రకతి శోభతో కళకళలాడుతోంది. 2010 జనవరి 4న పెద్ద కొండ చరియ విరిగిపడటంతో కొన్ని రాళ్లు హంజా నది ప్రవాహానికి అడ్డుగా పడిపోయాయి. అది అట్టాబాద్ సరస్సుని సృష్టించింది. ఇప్పుడా సరస్సు చుట్టూ ఖరీదైన హోటళ్లు ఏర్పడ్డాయి. కొండచరియలతో ధ్వంసమైన గ్రామం పేరే సరస్సుకు పెట్టారు. ఇప్పుడా గ్రామం హంజా లోయ ఆధునికతకు, మార్పుకు పోస్టర్ బాయ్‌లా కనిపిస్తోంది. కారకోరం హైవే చైనా- పాకిస్తాన్ ఫ్రెండ్‌షిప్ టన్నెల్స్ పేరుతో ఐదు సొరంగ మార్గాలను 2015లో నిర్మించారు. అవి ఈ మారుమూల ప్రాంతంలో కాకుండా... ఏదో ఒక అత్యాధునిక నగరంలో నిర్మించిన వాటిలా ఉన్నాయి. రోడ్డు విడిచి కొన్ని కిలోమీటర్లు వెళ్లిన తర్వాత నాకు బాజ్‌లాంజ్ కెఫే కనిపించింది. స్థానిక మహిళలే ప్రారంభించి, నిర్వహిస్తూ, స్థానిక వంటకాలు వడ్డిస్తున్న ఇలాంటి రెస్టారెంట్ కోసమే నేను వెదుకుతున్నాను. పాకిస్తానీ వంటకాల్లో మసాలా ఘాటు ఎక్కువగా ఉంటుంది. అయితే హంజా వంటకాల్లో మాత్రం అది పుదీనా వాసనను దాటి బయటకు రాదు. పైగా చాలా రుచికరంగా ఉంటుంది. కొన్ని వంటల్లో ఆలివ్ నూనె జడల బర్రె మాంసం ఉంటాయి. నేను మూల్ ( పాలతో చేసిన చీజ్, చక్కెర, యాపిల్ వెనిగర్‌తో చేసిన వంటకం), గిల్మండి( పల్చటి రొట్టె ముక్కల మధ్య వెన్న, కొన్ని గింజలు పెట్టి చేసే శాండ్ విచ్ లాంటిది) కోసం ఆర్డర్ చేశాను. "సంప్రదాయ వంటలు దాదాపు అంతరించే దశలో ఉన్నాయి. ఎందుకంటే మా పిల్లలు ఈ వంటలను ఇష్టపడటం లేదు. వాటినెవరూ చెయ్యడం లేదు. దాంతో మేము వాటిని వండటం మొదలు పెట్టాము. మాతో మరి కొంతమంది మహిళలు కలిశారు. సంప్రదాయ వంటకాలను రుచి చూడటానికి స్థానికులు బాగానే వస్తున్నారు" అని సుల్తానా నాతో చెప్పారు. ఈ ప్రాంతంలో ప్రాచీనమైన అడవి పువ్వు బాజ్‌లంజ్ పేరు మీద స్థాపించిన ఈ రస్టారెంట్‌లో ఇదే పేరుతో తయారు చేసిన టీ కూడా తాగాను.గౌజల్‌లో ప్రత్యేకించి గుల్మిట్‌లో ఔత్సాహిక మహిళా పారిశ్రామికవేత్తల సంఖ్య ఎక్కువని నాకు అప్పుడే తెలిసింది. పాకిస్తాన్‌లో కార్మికశక్తిలో మహిళల వాటా 20 శాతం మాత్రమే. ఇది ప్రపంచంలనే అతి తక్కువ. అయితే హంజావ్యాలీలో మాత్రం మహిళలు రెస్టారెంట్లు, షాపులు నిర్వహించడమే కాకుండా కార్పెంటర్లుగా కూడా పని చేస్తున్నారు. సుల్తానా, బేగం రెస్టారెంట్‌కు కొంచెం దూరంలో చర్చ్ ముందు వైపున పైబాగంలో కనిపించే కోన్ లాంటి లాంటి నిర్మాణం మహిళా సాధికారతకు మరో ఉదాహరణ. 400 ఏళ్ల నాటి ఇంట్లో కోర్గాహ్ అనే కార్పెట్ ఫ్యాక్టరీని మహిళలే నడుపుతున్నారు. నేను ఆ ఇంట్లోకి అడుగు పెట్టగానే ఐదుగురు మహిళలు విశాలమైన గదిలో కూర్చుని పని చేస్తున్నారు. వారి చుట్టూ అల్లిన రగ్గులు గోడకు వేలాడ దీసి ఉన్నాయి. వాళ్లు అంతర్జాతీయ అవార్డులు గెలుచుకున్న సమయంలో తీసిన ఫోటోలు కూడా గోడకు వేలాడుతున్నాయి."మేము 1998లో మొదలు పెట్టాం, అప్పట్లో కారకోరం ప్రాంత అభివృద్ధి సంస్థ 30 మంది మహిళలకు శిక్షణ ఇచ్చిందని షమినా బానో నాతో చెప్పారు. ఈ గ్రామంలోనే పుట్టి పెరిగిన ఆమె కోర్గాహ్‌ను నడిపిస్తున్నారు. గుల్మిట్‌లో, మొత్తంగా చెప్పాలంటే ఈ ప్రాంతంలోనే రగ్గుల తయారీలో శిక్షణ తీసుకున్న తొలి మహిళ ఆమె. వందల మందితో కలిసి పని చేశారు. కారకోరం హైవే మీద ప్రస్తుతం ఈ రగ్గుల ఫ్యాక్టరీ సుప్రసిద్ధ పర్యటక ప్రాంతం. అంటే దీనర్థం అంతరించిపోతున్న రగ్గులు, కార్పెట్ల అల్లకాన్ని కాపాడటంతో పాటు ఈ మహిళలు తమ కుటుంబాల పోషణ బాధ్యతంతా తమ భుజాల మీద మోస్తున్నారు.సంప్రదాయ రగ్గులను వాఖి భాషలో షర్మా లేదా ప్లాస్ అని పిలుస్తారు. వీటిని జడల బర్రె లేదా మేక వెంట్రుకలతో తయారు చేస్తారు. ఇవి వందల ఏళ్లుగా మా సంస్కృతిలో భాగం. మేము శిక్షణ తీసుకోవడానికి ముందే ఉన్నాయని బానో చెప్పారు. పర్వత ప్రాంతాల్లో పెరిగే ఐబెక్స్ అనే మేకను పోలిన డిజైన్‌తో ఆమె ఓ రగ్గును తయారు చేస్తున్నారు.ఒక గంట తర్వాత సెంట్రల్ హంజాకు వెళ్లేందుకు బయల్దేరాను. పస్సు కోన్స్ ఇల్లు క్రమేపీ నా కంటి చూపు నుంచి దూరమైంది. వంపులు తిరిగిన రోడ్డు పొడవునా ఆవులు, మేకలు కనిపిస్తూనే ఉన్నాయి. కొంతమంది పెద్దవాళ్లు తమ వీపుపై ఉన్న చెక్క అరల్లో గడ్డి మోపుల్ని మోసుకెళుతున్నారు. ఆధునికత సృష్టిస్తున్న అలజడికి దూరంగా హంజా వ్యాలీ ప్రజల సంప్రదాయ జీవితంలో మరో కోణం ఇది.నిర్మాణపరంగా అద్భుతంగా ఉండే కారకోరం హైవే హంజా వ్యాలీ ప్రజలు లేకపోతే కళా విహీనంగా కనిపిస్తుంది. అత్యాధునికంగా నిర్మించిన ఆ సొరంగాలలో నుంచి తిరిగి వెళుతున్నప్పుడు రుజిక్ చెప్పిన ఓ మాట గుర్తుకొచ్చింది. మేము మా సంస్కృతిని 60 లేదా అంతకంటే ఎక్కువ సంవత్సరాల నుంచి రక్షించుకుంటూ వస్తున్నాం.... అదే ఆ మాట.అత్యాధునికంగా నిర్మించిన ఆ సొరంగాల గుండా తిరిగి వెళుతున్నప్పుడు అనేక మంది సంస్కృతి పరిరక్షకుల గురించి ఆలోచించాను. హంజా వ్యాలీలో వాళ్లను నేను కలుసుకున్నాను. సంగీత కళాకారుల నుంచి స్థానిక వంటవాళ్లు, కళాకారులు ఇలా ఎంతో మంది. భవిష్యత్‌లో ఇక్కడికొచ్చే పర్యటకులు కూడా ఈ కారకోరం హైవేను ప్రత్యేకంగా మారుస్తున్న వాళ్లను కలిసి, వారి అనుభవాలను పంచుకుంటారనే ఆశతో ఉన్నాను.ఈ విశాలమైన రహదారి ప్రపంచంలోని అనేక హైవేలలో ప్రముఖమైనది. వాహనాల్లో వెళ్లే వారికి సాహసాలు చేసే ప్రయాణికులకు మంచి జ్ఞాపకాల్ని అందిస్తుంది.

# బంగారం ధరలు

| | | |
|---|---|---|
| హైదరాబాద్ | 87,800.0 | 87,700.0 |
| ముంబయి | 87,490.00 | 87,390.00 |
| న్యూఢిల్లీ | 87,670.00 | 87570.00 |



# వ్యాపారం

## బంగారం -వెండి: రానున్న కాలంలో ఏది మంచి పెట్టుబడి.. రిస్క్ లేని ఆప్షన్ ఇదే..

### బంగారంతో సమానంగా వెండి ధర కూడా భారీగా



ంగారంతో సమానంగా వెండి ధర కూడా భారీగా పెరుగుతుంది. ముఖ్యంగా ఇన్వెస్టర్లకు వెండి భారీ లాభాలను అందించింది. వెండి ధర ఈ ఏడాది ప్రారంభం నుంచి భారీగా పెరిగింది. ముఖ్యంగా వెండిలో పెట్టుబడి పెట్టిన వారికి భారీగా రిటర్న్ లభించాయి. ప్రధానంగా వెండి ధర రిటైల్ మార్కెట్లో ఒక కేజీ లక్ష రూపాయలు దాటింది. ఈ నేపథ్యంలో అసలు బంగారం, వెండి ఎందులో పెట్టుబడి పెట్టాలి.. రానున్న పది పదహేను సంవత్సరాల్లో పెట్టుబడులకు ఏది మంచి ఆప్షన్ అనే విషయాలు ఇందులో తెలుసుకుందాం..

బంగారంతో సమానంగా వెండి ధర కూడా భారీగా పెరుగుతుంది. ముఖ్యంగా ఇన్వెస్టర్లకు వెండి భారీ లాభాలను అందించింది. వెండి ధర ఈ ఏడాది ప్రారంభం నుంచి భారీగా పెరిగింది. ముఖ్యంగా వెండిలో పెట్టుబడి పెట్టిన వారికి భారీగా రిటర్న్ లభించాయి. ప్రధానంగా వెండి ధర రిటైల్ మార్కెట్లో ఒక కేజీ లక్ష రూపాయలు దాటింది. ఈ నేపథ్యంలో అసలు బంగారం, వెండి ఎందులో పెట్టుబడి పెట్టాలి.. రానున్న పది పదహేను సంవత్సరాల్లో పెట్టుబడులకు ఏది మంచి ఆప్షన్ అనే విషయాలు ఇందులో తెలుసుకుందాం..

బంగారం, వెండి రెండూ దీర్ఘకాలిక పెట్టుబడి పోర్ట్‌ఫోలియోలో భాగం కావచ్చు. అయితే, 5, 10, 15 సంవత్సరాల వ్యవధిలో ఏది మంచి రాబడిని ఇస్తుందనేది అనేక అంశాలపై ఆధారపడి ఉంటుంది. గత డేటా, మార్కెట్ ట్రెండ్‌లు, గోల్డ్-సిల్వర్ రేషియో, రిస్క్ స్థాయిలను పరిశీలిస్తే ఈ నిర్ణయం స్పష్టమవుతుంది.

ప్రస్తుత ధరలు, గత ఏడాది రాబడి

మార్చి 24, 2025 నాటికి, బంగారం ధర ఔన్స్‌కు 3,030 (భారత్‌లో 10 గ్రాములకు రూ.88,500), వెండి ఔన్స్‌కు 33 (భారత్‌లో కిలోకు రూ.1 లక్ష). గత ఏడాది బంగారం 40% పెరిగితే, వెండి 34% పెరిగింది. రెండూ ఆకట్టుకునే రాబడిని ఇచ్చాయి, కానీ వెండి కొంత వెనుకబడింది.

5, 10, 15 సంవత్సరాల రాబడి పోలిక

5 సంవత్సరాలు (2020-2025): 2020 నుంచి 2025 వరకు బంగారం ధర 10 గ్రాములకు రూ.48,000 నుంచి రూ.88,500కి పెరిగింది, అంటే సుమారు 84% రాబడి (సంవత్సరానికి 13% సీఏజీఆర్). వెండి ధర కిలోకు రూ.50,000 నుంచి రూ.1 లక్షకు పెరిగింది, అంటే 100% రాబడి (సంవత్సరానికి 15% సీఏజీఆర్). ఈ వ్యవధిలో వెండి బంగారం కంటే మెరుగైన రాబడిని ఇచ్చింది.

10 సంవత్సరాలు (2015-2025): 2015లో బంగారం ధర రూ.26,400 (10 గ్రాములు), 2025లో రూ.88,500, అంటే 235% రాబడి (సంవత్సరానికి 12% సీఏజీఆర్). వెండి రూ.35,000 (కిలో) నుంచి రూ.1 లక్షకు పెరిగింది, అంటే 185% రాబడి (సంవత్సరానికి 11% సీఏజీఆర్). ఈ వ్యవధిలో బంగారం వెండి కంటే మెరుగ్గా రాబడి ఇచ్చింది.

15 సంవత్సరాలు (2010-2025): 2010లో బంగారం ధర రూ.18,500 (10 గ్రాములు), 2025లో రూ.88,500, అంటే 378% రాబడి (సంవత్సరానికి 11% సీఏజీఆర్). వెండి రూ.27,000 (కిలో) నుంచి రూ.1 లక్షకు పెరిగింది, అంటే 270% రాబడి (సంవత్సరానికి 9% సీఏజీఆర్).

## మీకు ఒకటి కంటే ఎక్కువ బ్యాంకు అకౌంట్లు ఉన్నాయా? జరిమానా తప్పదు.. ఆర్బీఐ కొత్త



రిజర్వ్ బ్యాంక్ బ్యాంకు ఖాతాలకు సంబంధించి కొత్త నియమాలను జారీ చేసినందున బ్యాంకు ఖాతాలకు సంబంధించి ఈ కొత్త మార్పు జరిగింది. రిజర్వ్ బ్యాంక్ జారీ చేసిన కొత్త నియమాలను, ఒకటి కంటే ఎక్కువ బ్యాంకు ఖాతాలను కలిగి ఉన్నందుకు విధించే జరిమానాను వివరంగా తెలుసుకుందాం..రుపుతున్నారు. అయితే చాలా మందికి ఒకటి కంటే ఎక్కువ బ్యాంకు అకౌంట్లు ఉండటం సర్వసాధారణం అయిపోయింది. కొందరికి ఒకటికంటే ఎక్కువ బ్యాంకు అకౌంట్లు ఉంటాయి. కానీ కొన్ని సందర్భాల్లో మిమ్మల్ని చిక్కుల్లో చిక్కునేలా చేస్తాయి. ఒకటి కంటే ఎక్కువ బ్యాంకు ఖాతాలు కలిగి ఉంటే అధిక జరిమానాలు విధించనున్నట్లు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రకటించింది . రిజర్వ్ బ్యాంక్ బ్యాంకు ఖాతాలకు సంబంధించి కొత్త నియమాలను జారీ చేసినందున బ్యాంకు ఖాతాలకు సంబంధించి ఈ కొత్త మార్పు జరిగింది. రిజర్వ్ బ్యాంక్ జారీ చేసిన కొత్త నియమాలను, ఒకటి కంటే ఎక్కువ బ్యాంకు ఖాతాలను కలిగి ఉన్నందుకు విధించే జరిమానాను వివరంగా తెలుసుకుందాం.

ఆర్‌బిఐ కొత్త కొత్త నియమాలు:రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కాలానుగుణంగా డబ్బు లావాదేవీలు, బ్యాంకు ఖాతాలకు సంబంధించి కొత్త నియమాలను అమలు చేస్తోంది. అందుకే ఇప్పుడు కొత్త బ్యాంకింగ్ నియమాలను ప్రవేశపెట్టింది. బ్యాంకు ఖాతాల ద్వారా నకిలీ డబ్బు లావాదేవీలు, మోసాలు జరుగుతున్న నేపథ్యంలో ఆర్‌బిఐ ఈ కొత్త నిబంధనలను తీసుకువచ్చింది.ఒక వ్యక్తికి ఒకటి కంటే ఎక్కువ బ్యాంకు ఖాతాలు ఉండి, ఆ ఖాతాలో ఏవైనా మోసపూరిత లావాదేవీలు జరిగినట్లు తేలితే, అధిక జరిమానా విధించనున్నట్లు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రకటించింది. బహుళ నకిలీ లావాదేవీలు జరిగితే, రూ. 10,000 వరకు జరిమానా విధించబడుతుందని, ఒకటి కంటే ఎక్కువ బ్యాంకు ఖాతాలను నిర్వహిస్తూ అక్రమ లావాదేవీలు జరిగినట్లయితే చర్యలు తప్పవని ఆర్బీఐ హెచ్చరించింది. జరిమానా విధించబడిన వ్యక్తి జరిమానా చెల్లించడంలో విఫలమైతే బ్యాంకులు చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు కూడా ఆర్‌బిఐ అనుమతి ఇచ్చింది. కొత్త నిబంధనల ప్రకారం.. ఒక వ్యక్తికి ఎక్కువ బ్యాంకుల్లో రెండు లేదా ఎక్కువ ఖాతాల్లో ఏదైనా అనుమానంగా లావాదేవీలు జరిగితే జరిమానా చెల్లించాల్సి ఉంటుందని గుర్తించుకోండి. ఇలాంటి సమస్యలు రాకుండా ఉండాలని ఖాతాను సరిగ్గా నిర్వహించడం తప్పనిసరి.

# క్రీడలు

## పీఎల్ హిస్టరీలో అత్యంత ఖరీదైన ప్లేయర్.. కట్‌చేస్తే.. లక్నోతో అరంగేట్రంలోనే చెత్త రికార్డ్..



ఐపీఎల్‌లో అత్యధికంగా రూ.27 కోట్లతో అత్యంత ఖరీదైన ఆటగాడిగా నిలిచిన రిషబ్ పంత్.. లక్నో సూపర్ జెయింట్స్ తరపున అంతగా అరంగేట్రం చేయలేదు. ఈ సీజన్‌లో తన మునుపటి జట్టు ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లో, పంత్ తన ఖాతా కూడా తెరవలేకపోయాడు. 6 బంతులు ఆడి ఖాతా తెరవకుండానే ఎఎ ఐవఎబ్ టశీతీ ాబఎనిఅశీఎ%: ఐపీఎల్ చరిత్రలో అత్యంత ఖరీదైన ఆటగాడిగా నిలిచిన స్టార్ వికెట్ కీపర్-బ్యాట్స్‌మన్ రిషబ్ పంత్ లక్నో సూపర్ జెయింట్స్ తరపున అరంగేట్రం అంతగా కలిసిరాలేదు. ఐపీఎల్ 2025 మెగా వేలంలో రూ.27 కోట్ల భారీ మొత్తాన్ని పొందిన రిషబ్ పంత్, కొత్త సీజన్ తొలి మ్యాచ్‌లోనే విఫలమయ్యాడు. తన మునుపటి జట్టు ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో పంత్ ప్రదర్శన చాలా దారుణంగా మారంది. అతని ఐపీఎల్ కెరీర్‌లో తొలిసారిగా అతను ఖాతా తెరవలేకపోయాడు. అయినప్పటికీ, గౌతమ్ గంభీర్ రికార్డును మాత్రం బద్దలు కొట్టలేకపోయాడు. ఐపీఎల్ చరిత్రలో అత్యంత ఖరీదైన ఆటగాడిగా నిలిచిన స్టార్ వికెట్ కీపర్-బ్యాట్స్‌మన్ రిషబ్ పంత్ లక్నో సూపర్ జెయింట్స్ తరపున అరంగేట్రం అంతగా కలిసిరాలేదు. ఐపీఎల్ 2025 మెగా వేలంలో రూ.27 కోట్ల భారీ మొత్తాన్ని పొందిన రిషబ్ పంత్, కొత్త సీజన్ తొలి మ్యాచ్‌లోనే విఫలమయ్యాడు. తన మునుపటి జట్టు ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో పంత్ ప్రదర్శన చాలా దారుణంగా మారంది. అతని ఐపీఎల్ కెరీర్‌లో తొలిసారిగా అతను ఖాతా తెరవలేకపోయాడు. అయినప్పటికీ, గౌతమ్ గంభీర్ రికార్డును మాత్రం బద్దలు కొట్టలేకపోయాడు.

ఐపీఎల్ 2025లో భాగంగా మార్చి 24 సోమవారం విశాఖపట్నంలో జరిగే నాల్గవ మ్యాచ్‌లో రిషబ్ పంత్ కెప్టెన్ లక్నో ఢిల్లీ క్యాపిటల్స్‌తో తలపడనుంది. గత సీజన్ వరకు పంత్ ఢిల్లీ క్యాపిటల్స్‌కు కెప్టెన్‌గా ఉన్నాడు. కానీ, మెగా వేలానికి ముందు, అతను ఈ ఫ్రాంచైజీతో తన 9 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణాన్ని ముగించాడు. ఆ తర్వాత మెగా వేలంలో, లక్నో అతని కోసం అత్యధికంగా రూ. 27 కోట్లు పలికింది. తద్వారా అతను ఐపీఎల్ చరిత్రలో అత్యంత ఖరీదైన ఆటగాడిగా కూడా నిలిచాడు.

ఐపీఎల్ 2025లో భాగంగా మార్చి 24 సోమవారం విశాఖపట్నంలో జరిగే నాల్గవ మ్యాచ్‌లో రిషబ్ పంత్ కెప్టెన్ లక్నో ఢిల్లీ క్యాపిటల్స్‌తో తలపడనుంది. గత సీజన్ వరకు పంత్ ఢిల్లీ క్యాపిటల్స్‌కు కెప్టెన్‌గా ఉన్నాడు. కానీ, మెగా వేలానికి ముందు, అతను ఈ ఫ్రాంచైజీతో తన 9 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణాన్ని ముగించాడు. ఆ తర్వాత మెగా వేలంలో, లక్నో అతని కోసం అత్యధికంగా రూ. 27 కోట్లు పలికింది.

## ఉత్కంఠ మ్యాచ్‌లో ఢిల్లీని ఒంటి చేత్తో గెలిపించాడు



ఐపీఎల్-18లో ఢిల్లీ క్యాపిటల్స్ లక్నో సూపర్ జెయింట్స్‌పై ఒక వికెట్ తేడాతో ఉత్కంఠభరిత విజయాన్ని నమోదు చేసింది. 20వ ఓవర్ మూడో బంతికి ఆ జట్టు 210 పరుగుల లక్ష్యాన్ని ఛేదించింది. అశుతోష్ శర్మ సిక్స్ కొట్టి జట్టుకు విజయాన్ని అందించాడు. అతను 66 పరుగులు చేసిన తర్వాత నాటౌట్‌గా తిరిగి వచ్చాడు.%ఙజ ఙం ాూ+%: ఇంపాక్ట్ ప్లేయర్‌గా వచ్చాడు.. ఐపీఎల్-18లో ఢిల్లీ క్యాపిటల్స్ లక్నో సూపర్ జెయింట్స్‌పై ఒక వికెట్ తేడాతో ఉత్కంఠభరిత విజయాన్ని నమోదు చేసింది. 20వ ఓవర్ మూడో బంతికి ఆ జట్టు 210 పరుగుల లక్ష్యాన్ని ఛేదించింది. అశుతోష్ శర్మ సిక్స్ కొట్టి జట్టుకు విజయాన్ని అందించాడు. ఇంపాక్ట్ ప్లేయర్‌గా వచ్చిన అశుతోష్ 66 పరుగులు చేసి నాటౌట్‌గా తిరిగి వచ్చాడు.

విశాఖపట్నంలో జరిగిన మ్యాచ్‌లో ఢిల్లీ టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. లక్నో 8 వికెట్లు కోల్పోయి 209 పరుగులు చేసింది. మిచెల్ మార్ష్ 72 పరుగులు, నికోలస్ పూరన్ 75 పరుగులు చేశారు. జవాబు ఇన్నింగ్స్‌లో ఢిల్లీకి చెడు ఆరంభం లభించింది. ఆ జట్టు 7 పరుగులకే 3 వికెట్లు కోల్పోయింది. జాక్ ఫ్రేజర్-మాగార్క్ 1 పరుగులకే అవుట్ కాగా, అభిషేక్ పోరెల్ సున్నా పరుగులకే అవుట్ కాగా, సమీర్ రిజ్వీ 4 పరుగులకే అవుట్ అయ్యారు.

ఇటువంటి పరిస్థితిలో, 7వ స్థానంలో వచ్చిన అశుతోష్ శర్మ 31 బంతుల్లో అజేయంగా 66 పరుగులు చేసి జట్టును విజయపథంలో నడిపించాడు. అతను 5 ఫోర్లు, 5 సిక్సర్లు కొట్టాడు. ట్రిస్టన్ స్టబ్స్‌తో అభిషేక్ 48 పరుగుల కీలకమైన భాగస్వామ్యాన్ని పంచుకున్నాడు. ఆ తర్వాత విప్రజ్ నిగమ్‌తో కలిసి 55 పరుగులు జోడించాడు. చివరి ఓవర్లో గెలవడానికి 6 పరుగులు అవసరం కాగా, ఒక వికెట్ మిగిలి ఉంది. అటువంటి పరిస్థితిలో, లక్నో కెప్టెన్ రిషబ్ పంత్ మొదటి బంతికే షాబాజ్ అహ్మద్‌ను స్టంప్ చేసే అవకాశాన్ని కోల్పోయాడు.

ఢిల్లీ క్యాపిటల్స్: అక్షర్ పటేల్ (కెప్టెన్), జాక్ ఫ్రేజర్-మగార్క్, ఫాఫ్ డు ప్లెసిస్, అభిషేక్ పోరెల్ (వికెట్ కీపర్), ట్రిస్టన్ స్టబ్స్, విపరాజ్ నిగమ్, మిచెల్ స్టార్క్, కుల్దీప్ యాదవ్, మోహిత్ శర్మ మరియు ముఖేష్ కుమార్.

ఇంపాక్ట్ ప్లేయర్స్: కరుణ్ నాయర్, అశుతోష్ శర్మ, డోనోవన్ ఫెరీరా, త్రిపురాన విజయ్, దర్శన్ నల్కండే.

లక్నో సూపర్ జెయింట్స్: రిషబ్ పంత్ (కెప్టెన్), ఐడెన్ మార్క్రామ్, మిచెల్ మార్ష్, నికోలస్ పూరన్, ఆయుష్ బడోని, డేవిడ్ మిల్లర్, ప్రిన్స్ యాదవ్, దిగ్వేజయ్ రాఠి, షాబాజ్ అహ్మద్, శార్దుల్ ఠాకూర్, మరియు రవి బిష్ణోయ్.

ఇంపాక్ట్ ప్లేయర్: ఎం సిద్ధార్థ్.

సత్యమేవ జయతే
మంగళవారం 25 మార్చి 2025

# “మాకు నిధులు ఇవ్వరు, మా మాట వినరు’..

“మాకు నిధులు ఇవ్వరు, మా మాట వినరు’.. డీలిమిటేషన్‌కు వ్యతిరేకంగా ఒక్కటైన సౌత్ స్టేట్స్!
డీలిమిటేషన్‌ను వ్యతిరేకిస్తూ దక్షిణాది రాష్ట్రాలు పోరుబాట పట్టాయి. ఈ అంశంపై మార్చి 22 శనివారం చెన్నైలో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నాలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఒక రాష్ట్ర డిప్యూటీ సీఎం పాల్గొన్నారు. డీలిమిటేషన్‌పై దక్షిణాది రాష్ట్రాల నేతలు కూలంకషంగా చర్చించి కీలక తీర్మానం చేశారు. 25 ఏళ్ల వరకు పునర్విభజన చేయకూడదని తీర్మానించారు.%దేశ రాజకీయాల్లో కీలక సమావేశానికి చెన్నై వేదిక అయింది. డీలిమిటేషన్‌ను వ్యతిరేకిస్తూ తమిళనాడు సీఎం స్టాలిన్ ఏర్పాటు చేసిన సమావేశానికి దక్షిణాది రాష్ట్రాల నుంచి పలువురు సీఎంలు, వివిధ పార్టీల ముఖ్య నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా.. డీలిమిటేషన్‌పై దక్షిణాది రాష్ట్రాల నేతలు కూలంకషంగా చర్చించి కీలక తీర్మానం చేశారు. 25 ఏళ్ల వరకు పునర్విభజన చేయకూడదని తీర్మానించారు. అదే సమయంలో డీలిమిటేషన్ వ్యతిరేకంగా నిర్వహించే రెండో సమావేశం తెలంగాణలో ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ ప్రతిపాదించారు. రేవంత్ రెడ్డి ప్రతిపాదనపై త్వరలో నిర్ణయం తీసుకుంటామన్నారు తమిళనాడు సీఎం స్టాలిన్.ఈ సమావేశం తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ నాయకత్వంలో జరిగింది. ఇందులో కేరళ ముఖ్యమంత్రి పి. విజయన్, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్, కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ పాల్గొన్నారు. బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఒడిశా ప్రతిపక్ష పార్టీ బిజు జనతాదళ్, ఆంధ్రప్రదేశ్ ప్రతిపక్ష పార్టీ వైఎస్‌ఆర్-కాంగ్రెస్ ప్రతినిధులు కూడా పాల్గొన్నారు. ప్రతి ఒక్కరూ తమ సొంత వాస్తవాలతో డీలిమిటేషన్‌ను వ్యతిరేకించారు.
దక్షిణాది రాష్ట్రాల జేఏసీ తీర్మానాలను డీఎంకే ఎంపీ కనిమొళి వెల్లడించారు. డీలిమిటేషన్‌తో నష్టపోయే రాష్ట్రాల నేతలంతా కలిసి కేంద్రంపై పోరాటం చేయనున్నట్లు తెలిపారు. వైసీపీ, టీఎంసీ హాజరుకాకపోవడంపైనా కనిమొళి రియాక్ట్ అయ్యారు. డీలిమిటేషన్ అంశంపై మోదీకి వైసీపీ అధినేత జగన్ లేఖ రాసిన నేపథ్యంలో ఆయన కూడా తమతోనే ఉన్నట్టు భావిస్తున్నామన్నారు. తదుపరి సమావేశంలో వైసీపీ పాల్గొంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఇక.. టీఎంసీ కూడా కొన్ని కారణాలతో దక్షిణాది నేతల సమావేశానికి హాజరు కాలేకపోయినట్లు ఎంపీ కనిమొళి తెలిపారు.జనాభా నియంత్రణ కోసం కుటుంబ ప్రణాళికలను ఖచ్చితంగా అమలు చేసి విజయం సాధించిన రాష్ట్రాలకు డీలిమిటేషన్ మంచిది కాదని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ అన్నారు. డీలిమిటేషన్‌కు వ్యతిరేకం కాదు.. న్యాయమైన డీలిమిటేషన్‌కు అనుకూలంగా ఉన్నామన్నారు. జనాభా ప్రకారం డీలిమిటేషన్ జరిగితే, పార్లమెంటులో మన ప్రాతినిధ్యం తక్కువగా ఉంటుంది. ఇది జరిగితే, కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు పొందడానికి కష్టపడాల్సి ఉంటుంది. రైతులు ప్రభావితమవుతారు. మన సంస్కృతి, అభివృద్ధి ప్రమాదంలో పడుతుంది. మన పౌరులు తమ సొంత దేశంలో అధికారాన్ని కోల్పోతారు. ప్రజాస్వామ్యంలో గళం విప్పలేమని స్టాలిన్ అభిప్రాయపడ్డారు.కేరళ ముఖ్యమంత్రి పి. విజయన్ ఈ అంశంపై బీజేపీ ప్రభుత్వ తీరును తప్పుబట్టారు. ఎటువంటి సంప్రదింపులు లేకుండా ముందుకు సాగుతోందన్నారు. ఇది సంకుచిత రాజకీయ ప్రయోజనాలతో ప్రేరేపించిన అడుగు అన్నారు. జనాభా ప్రకారం నియోజకవర్గాల పునర్విభజన జరిగితే, ఉత్తరాది రాష్ట్రాలకు పార్లమెంటులో సీట్లు అనూహ్యంగా పెరుగుతాయి. దక్షిణాది రాష్ట్రాల సీట్లు తగ్గుతాయి. ఉత్తరాది రాష్ట్రాల్లో బీజేపీకి మంచి ప్రభావం ఉన్నందున ఇది వారికి లాభదాయకమైన ఒప్పందం అవుతుందన్నారు విజయన్.తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. నేడు దేశం పెద్ద సవాలును ఎదుర్కొంటోందన్నారు. డీలిమిటేషన్ ద్వారా దక్షిణాది రాష్ట్రాలపై జరిమానా విధించాలని బీజేపీ కోరుకుంటోందని ధ్వజమెత్తారు. మనది ఒకే దేశం.. దీనిని గౌరవిస్తాము, కానీ జనాభా ఆధారంగా ఈ సరిహద్దు నిర్ణయాన్ని దక్షిణ భారతదేశం అంగీకరించదని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఇది మనల్ని రాజకీయంగా పరిమితం చేస్తుందని, ఇది మంచి పని కాదన్నారు. నాభా నియంత్రణ, ఆర్థిక పురోగతి చేసినందుకు మనల్ని శిక్షించినట్లే అవుతుందన్నారు. బీజేపీ డీలిమిటేషన్




అమలు చేయకుండా ఆపాలని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.దక్షిణ భారతదేశం ఎల్లప్పుడూ కుటుంబ నియంత్రణ విధానాలను కొనసాగిస్తూ జనాభాను నియంత్రించిందని కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ అన్నారు. అదే దానిని ప్రగతిశీల ప్రాంతంగా మార్చిందన్నారు. ఎల్లప్పుడూ జాతీయ ప్రయోజనాల కోసం పనిచేశామన్న శివకుమార్.. మన రాష్ట్రాలను డీలిమిటేషన్ ద్వారా వారి సీట్లను తగ్గించడం ద్వారా శిక్షించే ప్రయత్నం జరుగుతోందన్నారు. ఇది జరగనివ్వమని డీకే శివకుమార్ స్పష్టం చేశారు. బీజేపీ గెలిచిన చోట సీట్లను పెంచాలని కోరుకుంటుందని పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ ఆరోపించారు. ఓటమిని ఎదుర్కొన్న చోట సీట్లను తగ్గించాలని కోరుకుంటుందన్నారు. అలాంటి డీలిమిటేషన్‌ను వ్యతిరేకిస్తామని పంజాబ్ ముఖ్యమంత్రి వెల్లడించారు.ఒడిశాకు చెందిన బిజు జనతాదళ్ చీఫ్ నవీన్ పట్నాయక్ మాట్లాడుతూ.. దేశ ప్రయోజనాల కోసం కుటుంబ నియంత్రణ పథకాల ద్వారా జనాభాను నియంత్రించిన దక్షిణాది రాష్ట్రాలకు జనాభా ఆధారంగా డీలిమిటేషన్ అన్యాయం అవుతుందన్నారు. జనాభా ఆధారంగా డీలిమిటేషన్ అమలు చేయకూడదన్నారు. అన్ని పార్టీలతో చర్చించిన తర్వాత కేంద్ర ప్రభుత్వం ఈ విషయంపై తదుపరి చర్య తీసుకోవాలని నవీన్ పట్నాయక్ సూచించారు.
గత 5 దశాబ్దాలుగా దేశంలో ఎలాంటి నియోజకవర్గాల పునర్విభజన జరగలేదు. ఇది 2026 సంవత్సరం తర్వాత జరుగుతుందని భావిస్తున్నారు. నియోజకవర్గాల పునర్విభజనలో, జనాభా ప్రకారం లోక్‌సభ స్థానాలను పంపిణీ చేస్తారు. అంటే, ఎక్కువ జనాభా ఉన్న రాష్ట్రానికి ఎక్కువ సీట్లు లభిస్తాయి. తక్కువ జనాభా ఉన్న రాష్ట్రానికి తక్కువ సీట్లు లభిస్తాయి.

2011 జనాభా డేటాను పరిశీలిస్తే, ఉత్తర భారత రాష్ట్రాలలో జనాభాలో భారీ పెరుగుదల ఉంది. అయితే దక్షిణ భారత రాష్ట్రాలలో జనాభా నియంత్రణలో ఉంది. అటువంటి పరిస్థితిలో, ఉత్తర భారతదేశంలోని ఉత్తర ప్రదేశ్, బీహార్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాలలో లోక్‌సభ స్థానాలు భారీగా పెరుగుతాయి. అయితే దక్షిణ భారత రాష్ట్రాలైన తమిళనాడు, కేరళ, కర్ణాటక, తెలంగాణ వంటి రాష్ట్రాల ప్రాతినిధ్యం పార్లమెంటులో తగ్గుతుందని స్పష్టంగా తెలుస్తుంది. ఈ కారణంగానే దక్షిణ భారత రాష్ట్రాలు ఈ అంశంపై కేంద్రంతో ముఖాముఖి తలపడ్డాయి.ఇదిలావుంటే, డీలిమిటేషన్‌పై డీఎంకే ఏర్పాటు చేసిన సమావేశాన్ని బీజేపీ తప్పుబట్టింది. ఈ భేటీ పెట్టుకున్న వాళ్లంతా దొంగలముఠానే అని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఆరోపించారు. దేశాన్ని ముక్కలు చేసే విధంగా డీఎంకే వ్యవహరిస్తోందని ధర్మపురి అర్వింద్ ఫైర్ అయ్యారు. డీలిమిటేషన్‌పై కేంద్రం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని మరో ఎంపీ ఈటల రాజేందర్ కామెంట్ చేశారు.

# కల్తీతో శాల్తీలు లేస్తాయ్ జాగ్రత్త

%ఏది ఒరిజనల్లో ఏది డూప్లికేటో? ఏది నికార్సో, ఏది చచ్చుపుచ్చు సరుకో. కారం, ఉప్పు, పప్పు, పసుపూ ఏది వాడాలన్నా భయమే. ఇక నూనెలయితే ఏ కొవ్వు కలిసిందో, వాటిల్లో ఏమేం కలిపారో అస్సలు కనిపెట్టలేం. చివరికి టేస్ట్‌కోసం వేసే మసాలాలు, గార్లిక్ జింజర్ పేస్టు కూడా ప్రాణాంతకంగా మారుతున్నాయి. ముచ్చటపడి ముక్కలాగిద్దామనుకుంటే నాన్‌వెజ్ నాణ్యత కూడా దారుణాతి దారుణం. ఈ కల్తీ ప్రపంచంలో ఏం కొనగలం? ఏది తినగలం?%మూసీ ఒడ్డున మురికి పేస్ట్.. కల్తీ నూనెకు బ్రాండెడ్ సీల్స్.. మటన్ జోలికెళ్లారో మటాషే! ఇలాగైతే ఇంకేం తింటాం. ఏ ఆకులో అలములో తిని బతికేద్దామంటే.. కాంక్రీట్ జంగిల్‌లో అవి కూడా దొరికే పరిస్థితి లేదు. సొమ్ముపోయి దిమ్ము పట్టినట్లవుతోంది కల్తీ ప్రపంచంలో సామాన్యుడి పరిస్థితి. కల్తీ ఆహారపదార్థాలు, డూప్లికేట్ సరుకులకు అడ్డాగా మారుతోంది గ్రేటర్ హైదరాబాద్.
మూసీ ఒడ్డున నడుస్తున్న మురికి వ్యవహారం గురించి మీకు చెప్పాలి. అల్లం, వెల్లుల్లి చచ్చులు పుచ్చులు తీసుకొచ్చి, అపరిశుభ్ర వాతావరణంలో చేతులతోనే పిసికేస్తే ఆ పేస్ట్‌నే మనం టేస్ట్‌కోసం వాడుతున్నాం. ఏదో ఒక లేబుల్ అంటించేసి ఆ ఛండాలాన్నే ప్యాకింగ్ చేసి అంటగడుతున్నారు వ్యాపారులు. అధికారులు పట్టుకున్నారు కాబట్టి పారబోశారు. ఎవరూ పట్టించుకోకపోతే అంతేసంగతులు. ఇలాంటి సంగతులు సిటీలోనే కాదు, సిటీ పొలిమేరల్లోనూ బోలెడన్ని. అందుకలదు ఇందులేదనే సందేహము వలదన్నట్లు ఎందెందు చూసినా కల్తీనే. ప్రజల ప్రాణాలకు హానికరమని తెలుసు. కానీ ఎవడెలా పోతేం మనకేంటి. అమ్మామా.. సొమ్ము చేసుకున్నామా చేతులు కడిగేసుకున్నామా అన్నట్లుంది కల్తీరాయుళ్ల దందా.

ఓల్డ్‌సిటీలోని చాదర్‌ఘాట్ వినాయక్‌నగర్ కాలనీలో నకిలీ అల్లం వెల్లుల్లి పేస్ట్‌ని కుటీర పరిశ్రమలా తయారు చేస్తుండటం ఆందోళన కలిగిస్తుంది. ముందురోజే ఓల్డ్‌సిటీలో టన్నుల కొద్దీ కుళ్లిన మటన్‌ని సీజ్ చేశారు టాస్క్ ఫోర్స్ అధికారులు. నకిలీ అల్లం వెల్లుల్లి పేస్ట్ ఘాటుతో వాంతి వచ్చినంత పనవుతుంటే తట్టుకోలేక స్థానికులిచ్చిన సమాచారంతో ఫుడ్ సేఫ్టీ అధికారులు దాడులు నిర్వహించారు. నకిలీ అల్లం వెల్లుల్లి పేస్టును మూసీలో పారబోయించారు.



నార్త్ బ్యాచ్ దిగిపోయింది. జనం ఆరోగ్యాలను గుల్లచేయడమెలాగన్నదానిపై రీసెర్చ్ చేస్తోంది. చాదర్‌ఘాట్ అల్లం వెల్లుల్లి ఆ బ్యాచ్ పనే. మరోవైపు ఉత్తరాది రాష్ట్రాల నుంచి కుళ్లిన మాంసం కూడా వచ్చిపడుతోంది. మంగళహాట్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని మటన్‌షాప్‌లో అక్రమంగా నిల్వ ఉంచిన మాంసాన్ని పోలీసులు గుర్తించారు. ఏకంగా నాలుగు నెలలనుంచి నిల్వచేసిన 12 క్వింటాళ్ల మాంసాన్ని స్వాధీనం చేసుకున్నారు. హోటళ్లకు, పెళ్లిళ్లలాంటి శుభకార్యాలకు ఇలాంటి మాంసాన్ని హోల్‌సేల్‌లో అంటగట్టేస్తున్నారు. దుర్వాసన రాకుండా వెనిగర్ కలుపుతున్నారు.

హోల్ సేల్ మార్కెట్ నుంచి చెడిపోయిన గొర్రె, మేక మాంసంతో పాటు నాసిరకం సరుకులను తక్కువ ధరకు కొనుగోలు చేసి హోటళ్లకు, ఫంక్షన్లకు సరఫరా చేసే ఓ కేంద్రంపై అధికారులు దాడులు జరిపారు. చార్మినార్ జోన్ వెటర్నరీ అధికారులతో కలిసి.. సౌత్ ఈస్ట్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఈ దాడులు నిర్వహించారు. రెండు క్వింటాళ్ల చెడిపోయిన మాంసాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

హైదరాబాద్ కేంద్రంగా నకిలీ, కల్తీ నూనెల దందా ఈమధ్యే బయటపడింది. మలక్ పేట గంజ్ లో పేరున్న కంపెనీల డిస్ట్రిబ్యూటర్ల పేరుతో జరుగుతున్న అక్రమాల గుట్టురట్టయింది. డ్రమ్ముల్లోని నూనెని వేరే నూనెలతో కలిపి 20 లీటర్ల క్యాన్లలో నింపేస్తున్నారు. వాటినే పేరున్న కంపెనీల బ్రాండ్ల సీల్స్‌తో అమ్ముకుని సొమ్ముచేసుకుంటున్నారు. ఫుడ్ సేఫ్టీ అధికారులతో కలిసి దాడులు నిర్వహించిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు పేరున్న కంపెనీల కార్టన్లు, కంపెనీల లేబుళ్లను గుర్తించారు. భారీ మార్జిన్ మిగులుతోందని కొందరు వ్యాపారులు వీటిని ప్రోత్సహిస్తున్నారు.పరుగుల ప్రపంచంలో వండుకోలేని, ఇంటిదగ్గర టైంకి తినలేని వారి వీక్‌నెస్‌ని క్యాష్ చేసుకుంటున్నాయి కొన్ని హోటళ్లు, టిఫిన్‌సెంటర్లు. హోటల్స్, కేఫ్స్‌లో తనిఖీలు చేసిన ఫుడ్ సేఫ్టీ అధికారులు నాణ్యతా ప్రమాణాలు ఏమాత్రం పాటించడం లేదని గుర్తించారు. గచ్చిబౌలి వరలక్ష్మి టిఫిన్స్, మాదాపూర్ క్షత్రియ ఫుడ్స్, తుర్కయంజాల్ హోటల్ తులిప్ గ్రాండ్‌లో తనిఖీలు చేపట్టారు. కిచెన్ పరిసరాలు ఎలుకలు, బొద్దింకల సంచారంతో అపరిశుభ్రంగా ఉన్నట్లు గుర్తించారు. కుళ్లిన చికెన్, కాలంచెల్లిన సరుకులతో పాటు సింథటిక్ ఫుడ్ కలర్స్ వండి వారుస్తున్నాయి కొన్ని హోటళ్లు.

కడుపు చించుకుంటే కాళ్లమీద పడేలా ఉందే తప్ప కల్తీలు, నకిలీలు మాత్రం ఆగడంలేదు. ఆ వస్తువూ ఈ వస్తువనే తేడా ఏం లేదు. డబ్బుపోసి రోగాలు కొనితెచ్చుకున్నట్లవుతోంది కస్టమర్ల పరిస్థితి. కఠినశిక్షల భయం ఉంటేతప్ప కల్తీరాయుళ్ల ఆటగట్టించడం అసాధ్యం.

## డెత్ స్పాట్లుగా మారుతున్న సాగునీటి ప్రాజెక్టులు



%సాగునీటి కోసం నిర్మించిన ప్రాజెక్టులు డెత్ స్పాట్లుగా మారుతున్నాయి. వీకెండ్స్‌లో అక్కడికు వెళ్లి నీటిలో దిగి, ప్రమాదవశాత్తూ కొంతమంది చనిపోతున్నారు. సెల్ఫీ పిచ్చి మరికొందరి ప్రాణాలు తీస్తోంది, ఇంకొందరు సూసైడ్ చేసుకుంటున్నారు. ఇలాంటి బడా రిజర్వాయర్ల దగ్గర తగిన జాగ్రత్తలు తీసుకోకపోవడంతో.. ప్రమాదాల సంఖ్య రోజురోజుకు పెరిగిపోతోంది. సిద్దిపేట జిల్లాలో నాలుగేళ్ల కిందట ప్రారంభించిన రంగనాయక సాగర్, కొండపోచమ్మ సాగర్ రిజర్వాయర్లలో తరచూ ఎదో ఒక ప్రమాదం జరుగుతోంది. ఈ నాలుగేళ్లలో ఇప్పటివరకు 50 మందికి పైగా మృతి చెందారు. కొందరి విహార యాత్రలు, విషాద యాత్రలుగా ముగిస్తే, మరికొందరు పలు రకాల కారణాలతో ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. వీకెండ్‌లో ఇక్కడకు టూరిస్టులు ఎక్కువగా వస్తున్నప్పుడే ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయి.కాళేశ్వరం ప్రాజక్టులో భాగంగా సిద్దిపేట శివార్లలోని చంద్లాపూర్ దగ్గర 3 టీఎంసీల సామర్థ్యంతో రంగనాయక సాగర్, మర్కుక్ మండల కేంద్రానికి సమీపంలో 15 టీఎంసీల సామర్థ్యంతో కొండపోచమ్మ సాగర్ రిజర్వాయర్లను నిర్మించారు. ఇవి హైదరాబాద్‌కు దగ్గరగా ఉండడంతో పాటు, రాజీవ్ రహదారికి సమీపాన ఉండడంతో వీటిని జనం ఎక్కువగా సందర్శిస్తున్నారు. రెండు నెలల క్రితం కొండపోచమ్మ సాగర్ ప్రాజెక్టులో హైదరాబాద్ కి చెందిన ఐదుగురు యువకులు మృతి చెందారు. వాళ్లు హైదరాబాద్ నుంచి బైక్స్‌పై వచ్చి ఇక్కడ గేట్ వేసి ఉండడంతో, రిజర్వాయర్ కట్టను దాటి నీళు న్న ప్రాంతానికి వెళ్లి మృత్యువాత పడ్డారు. రిజర్వాయర్ ప్రధాన మార్గంలో గేట్లను పెట్టినా, టూరిస్టులు వేరే మార్గాల గుండా వెళ్లి నీట మునిగిపోతున్నప్పుడు, వాళ్లను కాపాడే పరిస్థితి లేకుండా పోతోంది.ఇక రంగనాయక సాగర్ దగ్గర పరిస్థితి మరోలా ఉంది. రంగనాయక గుట్ట వెనుక వైపు ప్రాంతంలో నుంచి కొందరు నీటిలోకి దిగుతున్నారు. సెల్ఫీల పిచ్చితో కొందరు నీళ్లలోకి దిగి ప్రమాదాల బారిన పడుతున్నారు. మరికొందరికి ఇది సూసైడ్ స్పాట్‌గా మారిపోయింది. ఈ రిజర్వాయర్లలో ఎప్పుడూ నీళ్లు ఉండడంతో పాటు, లోపల పెద్ద పెద్ద గుంతలు ఉన్నాయి. ఆ విషయం తెలియక నీళ్లలో దిగినవాళ్లు మునిగిపోతున్నారు. వాళ్లను కాపాడడానికి వెళ్లినవాళ్లు కూడా మృత్యువాత పడుతున్నారు.ప్రమాదాల నివారణ కోసం ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేయడంతో పాటు రిజర్వాయర్ల చుట్టూ సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలంటున్నారు స్థానికులు. అలాగే గజ ఈతగాళ్లను కూడా అందుబాటులో ఉంచితే, ప్రమాదాలు చాలావరకు తగ్గుతాయంటున్నారు స్థానికులు.

## నిరుద్యోగ యువతకు భలే ఛాన్స్.. రాజీవ్ యువ వికాసం రాయితీ వాటా భారీగా పెంపు

నిరుద్యోగ యువతకు రాజీవ్ యువ వికాసం పథకం కింద స్వయం ఉపాధి రుణాల మంజూరు నిబంధనలపై ప్రభుత్వం షాకింగ్ నిర్ణయం తీసుకుంది. యూనిట్లను నాలుగు క్యాటగిరీలుగా విభజించి, రాయితీ నిధుల వాటాను భారీగా పెంచింది. గతంలో అమలు చేసిన స్వయం ఉపాధి పథకాల కన్నా మెరుగ్గా నిబంధనలు..రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుద్యోగ యువతకు రాజీవ్ యువ వికాసం పథకం కింద స్వయం ఉపాధి రుణాల మంజూరు నిబంధనలపై ప్రభుత్వం మరో నిర్ణయం తీసుకుంది. యూనిట్లను నాలుగు క్యాటగిరీలుగా విభజించి, రాయితీ నిధుల వాటాను భారీగా పెంచింది. గతంలో అమలు చేసిన స్వయం ఉపాధి పథకాల కన్నా మెరుగ్గా నిబంధనలు రూపొందించడంతోపాటు పకడ్బందీగా అమలు చేసేందుకు నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు మార్చి 22న డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క సంక్షేమశాఖల ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో యూనిట్ల వ్యయం, రాయితీ వాటాను ఖరారు చేసి, ప్రకటన జారీ చేశారు. ఆసక్తి కలిగిన నిరుద్యోగ యువత ఎవరైనా ఏప్రిల్ 5, 2025వ తేదీ వరకు ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ ఏడాదికి రాష్ట్రంలోని దాదాపు 5 లక్షల మంది యువతకు రూ.6 వేల కోట్ల ఖర్చుతో ప్రభుత్వం రాయితీ రుణాలను ఈ పథకం కింద మంజూరు చేయనుంది. ఏప్రిల్ 6 నుంచి మే 31 వరకు అప్లికేషన్స్ వెరిఫికేషన్ కొనసాగుతుంది. లబ్ధిదారుల్లో అర్హులను ఎంపికచేసి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజున అంటే జూన్ 2న లబ్ధిదారులకు సంబంధిత పత్రాలను అందజేస్తారు.ఆంధ్రప్రదేశ్‌లోని ఫారెస్ట్ కన్జర్వేటర్ పోస్టులకు ప్రాథమికంగా ఎంపిక చేసిన అభ్యర్థుల జాబితాను ఏపీపీఎస్సీ తాజాగా ప్రకటించింది. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు పేర్కొంది.తెలంగాణ రాష్ట్రంలో రెండేళ్ల డీఈడీ కోర్సులో ప్రవేశానికి నిర్వహించే డీఈఈసెట్‌కు ఈ రోజు (మార్చి 24వ తేదీ) నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నారు. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ తాజాగా నోటిఫికేషన్ జారీ చేసింది. ఇంటర్ పాసైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. మే 15వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవచ్చు. మే 25వ తేదీన ప్రవేశ పరీక్ష ఆన్‌లైన్ విధానంలో నిర్వహిస్తారు. ఈసారి విద్యాశాఖ ఎస్‌సీఈఆర్‌టీ సంచాలకుడు రమేశ్‌ను డీఈఈసెట్ కన్వీనర్‌గా నియమించింది.